Sastri, Hari Prasad

భారతమహిళ

పిఠాపురము, 1926

Record no. 751

Sastri, Hari Prasad

Bhāratamahiḷa

Piṭhāpuramu, 1926

Record no. 751

Sastri, Hari Prasad, 1882-1956.
భారతమహిళ / హరప్రసాదశాస్త్రిచే వంగభాషయందు రచియింపబడి, బి. వేంకటాచారిచే కన్నడమునకు భాషాంతరీకరించబడినది. కన్నడ గ్రంథమునసుసరించి బాలాంత్రపు నీలాచలముచే నాంధ్రీకరించబడినది.- 2 ముద్రణము - పిఠాపురము : వేంకట పార్వతీశ్వరకవులు, 1926.
2, 132 p. ;18 cm.
Record no. 751

Sastri, Hari Prasad, 1882-1956.
Bhāratamahiḷa / Haraprasādaśāstricē Vaṅgabhāṣayandu raciyimpabaḍi, Bi. Vēṅkaṭācāricē Kannaḍamunaku Bhāṣāntarīkariñcabaḍinadi. Kannaḍagrandhamu nanusariñci Bālāntrapu Nīlācalamucē Nāndhrīkariñcabaḍinadi.- 2 mudraṇamu - Piṭhāpuramu : Vēṅkaṭa Pārvatīśvarakavulu, 1926.
2, 132 p. ;18 cm.
Record no. 751

757

భారత మహిళ

S/No. 243

Acc No - 6943

...ప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల నెం. ౨౬

భారతమహిళ.



బాలాంత్రపు నీలాచలముగారు.

Approved by the Director of Public Instruction, Madras

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము.

అనుబంధగ్రంథమాల. ౨౬

భారతమహిళ.

ఇది

బాలాంత్రపు నీలాచలముగారిచే

నాంధ్రీకరింపఁబడినది.



ద్వితీయపరిశోధితముద్రణము.

ప్రకాశకులు

వేంకటపార్వతీశ్వరకవులు

ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము

పిఠాపురము.

దీనివెల ౧౦ అణాలు. ౧౯౨౬ పోస్టేజిగాక.

శ్రీ విద్వజ్జన మనోరంజనీ ముద్రాక్షరశాల,

పిఠాపురము.

౧౯౧౩.

ఉపోద్ఘాతము.

(మొదటికూర్పు.)

ఇందూరుహోల్కారు మహారాజావారిచే బహూకరింపఁబడినయీగ్రంథము కలకత్తాపండితులగు శ్రీహరప్రసాదశాస్త్రి M. A. గారిచే వంగభాషయందు రచియింఁబడి శ్రీ. బి. వేంకటాచారిగారిచేఁ గన్నడమునకు భాషాంతరీకరింపఁబడినది. ఆకన్నడగ్రంథము ననుసరించియే మ. రా. రా. శ్రీ బాలాంత్రపు నీలాచలముగారు దీని నాంధ్రీకరించియున్నారు.

మనభారతమహిళలకు విజ్ఞానహేతుభూతంబును, సతీసమాజముల కుత్సాహసంధాయకంబును నగు నీగ్రంథము స్త్రీల కవశ్యపఠనీయమైయున్నది. ఇందు శ్రుతిస్మృతిపురాణములనుండియు, కావ్యనాటకాదులనుండియు నుపయుక్తాంశములు చర్చింపఁబడి దేశకాలానుసరణంబుగ సిద్ధాంతములు నెలకొల్పఁబడియుండెను. రమణీమణులు పవిత్రనీతిమార్గప్రవృత్తలై, కులధర్మపత్నులై, భ్రాతృప్రేమముగల సోదరీమణులై, పుత్రవాత్సల్యముగల మాతృదేవతలై, పతిభక్తిగల ప్రాణప్రియలై, సరళస్వభావలై, సచ్చరిత్రలై సర్వవిధముల సతీసముచితప్రవర్తనమునఁబేరువడసి సంపారమున సుఖస్వరూపలై సంచరించుట కనువగుమార్గముల నీగ్రంథము వేయివిధముల బోధించుచున్నది.

ఇందు వేదపురాణేతిహాసములయందలి సర్వోత్కృష్ట రమణీమణుల సచ్చరిత్రములు యథోచితముగ హృదయంగమముగఁ దెలుపఁబడియుండెను. ఆసేతుహిమాచలపర్యంతము గల యీహిందూదేశమునందు పతివ్రతాశిరోమణియగు సతింబడయఁజాలిన ప్రతిభర్తయు, వాత్సల్యవిశిష్టయగు సోదరీమణింగాంచిన ప్రతిసహోదరుఁడును, అపత్యస్నేహభరితయగు జననింబడయఁగల్గిన ప్రతితనయుఁడును, సతీమణులఁ బవిత్రచరిత్రలుగఁజేయఁజాలిన పూర్వేతిహాససామర్థ్యమునకు గృతజ్ఞుఁడై యుండవలయును. అట్టిపూర్వేతిహాసముల ప్రభావమును, సముచితముగ బోధింపఁజాలినయిట్టి గ్రంథములనురచియించి ప్రకటించిన కవిచంద్రులే యందఱకును మాననీయులై యున్నారు.

ఈగ్రంథము ప్రకృతరమణీమణులకు విజ్ఞానముంగూర్చి యాంధ్రమహిళామణులకు క్రమముగా వారిసర్వోత్కృష్టపూర్వస్థితికింగొనితెచ్చుటకుఁ గొంచెమైన నుపయోగపడినచోఁ గవిపరిశ్రమము సార్థకము కాఁగలదు.

ది 5-4-1926.
పిఠాపురం.

ఇట్లు,
వేంకట పార్వతీశ్వరకవులు,

శ్రీరామచంద్ర.

భారతమహిళ.

ప్రథమాధ్యాయము.

పూర్వకాలపు భారతవర్షీయులబుద్ధివృత్తి.

పూర్వకాలమందు భరతఖండమున వివిధవిద్యలు చాలవఱ కభివృద్ధిఁజెంది విశేషముగ వ్యాప్తములై యుండెను. మఱియు వానినిగూర్చి యనేకవిధములఁ దర్కవితర్కములుగూడ నడచియుండెను. ఆర్యపండితులు బహుశాస్త్రపారంగతులై యుండిరి. గణితశాస్త్ర మనాదిగ మనభరతవర్షముననే ప్రాచుర్యమునొంది యత్యున్నతస్థానము నలంకరించియుండెను. భారతీయులవేదాంతశాస్త్రము పాశ్చాత్యులవేదాంతశాస్త్రమునకావంతయుఁ దీసిపోవునది కాదు. పాశ్చాత్యులు వేయివత్సరములవఱకుఁ బర్యాలోచన చేసిచేసి దురూహములగు నేయేతత్త్వార్థములను గనిపెట్టి దాఁచియుంచికొనిరో వానినెల్ల మన ప్రాచీనఋషులును పండితులును వ్రాసిపెట్టినగ్రంథరాజములలోఁ జాలవఱకు మనము కనుఁగొనఁగలము. ఏయేశాస్త్రవిచారణమున కత్యంతచింతనాశక్తియు, సూక్ష్మబుద్ధియు, చిరతర

వ్యాపకత్వముగలజ్ఞానమును గావలసియుండునో యట్టి సకల శాస్త్రములు నీభారతవర్షమున బహుళముగ నభివృద్ధిఁ జెంది యుండినవి.

భారతీయులకల్పనాశక్తి.

ఆర్యపండితులు కేవలము బుద్ధివృత్తిని మాత్రమే కలిగి యుండినవారు కారు. వారు గ్రంథనిర్మాణశక్తియందుఁ గూడ మిగుల నభివృద్ధిని జెందియుండినవారే. వారిసాహిత్యమే యొక రత్నాకరవిశేషమై విలసిల్లుచుండెను. మన కేరత్నము వలయు నని నావిధమగురత్న మందు లభింపఁగలదు. స్వభావసిద్ధము లగు నదీనదపర్వతకందరాదికములును, శిల్పములగు ప్రాసాదతటాకోపవనక్రీడాశైలాదికములును, హృదయభేదక మగు శోకరసప్రవాహము హృదయోల్లాసకరం బగు నానందరస ప్రవాహము మున్నగు సమస్తవిషయములును వారివారి కల్పనాశక్తియందుఁ గనఁబడుటయే కాక యవి యెల్లఁ గృతకార్యములై వెలసియుండుట చూచినచో మిగుల నాశ్చర్యమునొందవలసియుండును.

వారికవిత్వశక్తియందలి యాశ్చర్యప్రభావము.

ప్రాచీనకవీశ్వరులు విస్మయజనకంబగు నొకయద్భుతశక్తిని గలిగియుండిరి. అది యేదందురేని—ఒకయల్పవస్తువు

నతిరమణీయపదార్థముగను భయంకరమగువస్తువును మనోహర పదార్థముగను వారు వర్ణించినవర్ణనలు చదివినంతమాత్రము చేతనే సంతోషదాయకములై సంపూర్ణసంతృప్తిని గలిగించు చున్నవి. ఎట్లందురేని—శ్మశాన మతిభయంకరపదార్థమైనను కవు లనేకు లాశ్మశానమును వర్ణించి పాఠకులకు దానియందుఁ బ్రీతి కలుగునటులఁ జేయఁగలరు. ఇట్టి సందర్భమున మనకుఁ బ్రేమాస్పద మగు నేయుత్కృష్టపదార్థము నైనను వారు వర్ణించినచో నట్టివర్ణనము మనము చదువుకొనినపుడు దాని యందు మన కత్యంత ప్రేమభావం బుదయించు ననుటలో నేమియాశ్చర్య ముండును? ప్రణయము మానవున కొకయ మూల్యరత్నము వంటిది. ఆప్రణయమునకు స్త్రీ ప్రధానా ధిష్ఠానదేవత. అందువలన నేదేశమందలి కవి యైనను, ఏకాలపుఁగవి యైనను నారీచరిత్రమును వర్ణించి మానవస మూహమున కానందము నొనఁగూర్చుటకే ప్రయత్నపడి యుండెను.

ఆర్యకవులచే రచియింపఁబడిన నారీచరిత్ర.

ఆర్యకవులు తమతమకల్పనాశక్తిచే స్త్రీల నడవడుల నే యేవిధముగ వర్ణించియుండిరో యారీతి సంపూర్ణచరిత్ర గల స్త్రీలు ప్రాయికముగ ప్రకృతమందుఁ గానఁబడుట దుర్లభము. మఱియు వారు స్త్రీనిగూర్చి రచియించినగ్రంథములలోఁ గొ

న్నిటిని జదివినచో హృదయము ప్రేమరసపూరిత మగునానందమును బొందును. కొన్నిటిని జదివినయెడల హృదయము శోకరసప్రవిష్టమై ద్రవీభూత మగును. మఱికొందఱు రమణీమణులధర్మపరాయణత వర్ణింపఁబడిన గ్రంథములనవలోకించినచో మనంబున ధర్మభావ ముదయించును. అందువలనఁ బ్రాచీనకవివిరచితములగు సకలగ్రంథములును కేవలమానందదాయకములే యగును. ప్రకృతమున నార్యకవికల్పనలం దుదాహృతములై యున్న రమణీమణులలో సర్వోత్కృష్టలగువారిని నిర్ణయింపనగును.

కల్పనాశక్తికిఁ గల ప్రతిబంధకములు.

కవులు గ్రంథరచన కుద్యుక్తులై లేఖినిని హస్తమునఁ బూనినపుడు మూఁడువిధములగు కారణములచే వారికల్పనాశక్తి సర్వతోముఖముగ విస్ఫూర్తిఁ జెందుట కవకాశము గలుగుటలేదు. అవి యేవనిన—మొదటిది—కవులు కాలానుగుణ్యమగు నవస్థకు విరోధముగ నేవిషయము నైనను వర్ణించుటకు సంకుచితులగుదురు. రెండవది—వారేదేశమును వర్ణించుటకుఁ బ్రవృత్తముగలవారగుదురో యాదేశీయుల ప్రీతిలాభములకై వారికనురాగముగలవర్ణనలఁ జేయుటయందే ప్రవృత్తులై యుండవలెనుగాని ధారాళముగఁ గవిత్వరచన నొనర్చుటకు మార్గములేదు. మూఁడవది— కవులనిజస్వభావమే

కొన్నికొన్ని సమయములవారికి శత్రుమధ్యమమైయుండును. ఒక్కొకవేళ జాతీయమైన లేకస్వభావజన్యమైన విఘ్నములు సంభవించినను ముఖ్యముగా సాంఘికావస్థయే విఘ్నకారణ మగును.

సర్వోత్కృష్టరమణీచరిత్రవర్ణనముకష్టమే.

కవులచేవర్ణింపఁబడినరమణీమణుల ప్రవర్తనాదికములు సామాన్యస్త్రీల నడవడులకంటె నవశ్యముగ నుత్కృష్టతరములై యుండును. కాని వారుపూర్వోక్తములైన కారణత్రయమునకువశులై గ్రంథరచనఁజేయవలసినవారగుటచే సర్వోత్కృష్టరమణీచరిత్రము నామూలాగ్రముగఁ జిత్రించుటకు వారికి సాధ్యపడదు.

సర్వోత్కృష్టరమణికుండవలసిన గుణములు.

అత్యంతగంభీరమగు నాలోచనాశక్తియుక్తుండగు నొక సత్కవిపూర్వోక్తత్రివిధప్రతిబంధకములను ద్రోసిపుచ్చి తన యసాధారణ కవిత్వపాటవముచే ననన్యసాధారణ గుణవిశిష్టయగు నేరమణీమణిచరిత్రమును వర్ణించునో యారమణియె నారీకులమునకు సర్వోత్కృష్టమగు రత్నస్వరూపయగును. ఆమె సచ్చరిత్రమే రమణీచరిత్రలలో నుత్కృష్టతమమై వెలయును. ఇట్టిస్త్రీరత్నచరిత్రముతోడ నితరకవులు వర్ణించిన చరిత్ర

ములను పోల్చిచూచినచో ననేకాంశములయందవి న్యూనతఁ
జెందియేయుండును. ఏకవియునింతవఱకు నట్టి సర్వోత్కృష్టయ
గు స్త్రీని వర్ణించుటకు శక్తిమంతుఁడై యుండలేదు. ఏకవియు
నింతపర్యంతము సామాజికసంబంధమగు నిర్బంధముచే సంపూ
ర్ణముగ విడువఁబడలేదు. కాని యింతటి సర్వోత్తమమగు నారీ
మణివర్ణన మత్యంతకష్టతరమైనను మఱియేకవినైన నిట్టిరమణీ
వర్ణనను వర్ణింపఁసమర్థుఁడైనను యోచనాశక్తిచేతనైన నట్టి
నారీమణి కుండవలసిన గుణగణములను జింతాశీలుఁడైన స
త్కవియనుభవముచేఁ దెలిసికొనును. అట్టి యాపెమనోవృత్తు
లలో నేదేదివ్యాపకత్వమునుపొంది ప్రకాశింపవలసియుండునో
యేదేదినిస్తేజమై యప్రకాశమై యుండవలయునో యదియెల్ల
నాలోచించినచో మానసమునకు గోచరముకావచ్చును.

మనుజునిమనోవృత్తివిభాగము.

ఐరోపాదేశపండితులు మనుజునిమనోవృత్తి మూఁడు
ముఖ్యభాగములుగ విభజించియుండిరి. మొదటిది— బుద్ధి
వృత్తి. రెండవది—స్నేహప్రవృత్తి. మూఁడవది—కర్మనిష్ఠ.
ఏశక్తిచేగణితశాస్త్రమును, పదార్థశాస్త్రము నభివృద్ధినొం
దింపనగునో, ఏశక్తిచేమనుజుఁడు తానుజేయవలసినకార్యములు
చక్కఁగఁదెలిసికొననగునో, దేనిచేమంత్రులు రాజకార్యములను
బర్యాలోచనచేసి చేయనగునో, సేనాపతితనసైన్యమును గ్రమ

ముగా నేర్పఱుపనగునో, శాస్త్రకారులు శాస్త్రముల గూ
ఢార్థముల నిర్ణయింపప్రవృత్తులగుదురో, అట్టిశక్తికి బుద్ధివృ
త్తియనిపేరు. ఏశక్తిచేమనము సాంఘికజనులయెడ సద్భా
వముతో నడచుకొనఁగలమో, దేనివలన మాతాపితృభక్తి
గలవారమగుదుమో, పుత్త్రులయందు స్నేహవాత్సల్యమును
గలవారమగుదుమో, శ్రమపడువారియెడ దయాంతఃకరణ
ము గలవార మగుదుమో, బంధుజనులయెడ విశ్వాసము
గలవారమగుదుమో, అట్టిశక్తికి స్నేహప్రవృత్తియనిపేరు.
ఈస్నేహప్రవృత్తియే సుఖదుఃఖములకుఁ గారణమగును. దీని
యందేమనుజుని కుండవలసిన కోమలమానసిక భావమంత
ర్గతమై యుండును. కర్మనిష్ఠయనునది మనయిచ్ఛాశక్తికి మఱి
యొకపేరు. కేవలమానసికేచ్ఛ యున్నంతమాత్రముననే కర్మ
నిష్ఠయున్నటులగా నేరదు. ఏయిచ్ఛకార్యముగను పరిణమించు
నో, ఏయిచ్ఛాశక్తిచే జనులుకష్టపడి సాహసకార్యముల నొన
ర్చి తమయిష్టార్థమును బడయుటకుఁ బ్రవృత్తులగుదురో యదే
కర్మనిష్ఠ యనిపించుకొనును.

ఈప్రవృత్తిత్రయమును నిరంతరముగా మనుజునిస్వ
భావమున లీనమైయుండును. ఎట్లనఁగా— కేవలము జ్ఞాన
శూన్యులై యతిమూర్ఖులైన కోయజాతిజనులకుఁగూడ బుద్ధివృ
త్తియుండును. మానవులను దినెడునండమానద్వీపనివాసులకుఁ
గూడ స్నేహప్రవృత్తియుండును. జడప్రాయులై యుండు ఆస్ట్రే

కాదేశపువారికిని కర్మనిష్ఠయుండును. కాని వీరికుండుకొన్న యీమనోవృత్తిత్రయమునకును సాంఘికులై నాగరికతఁజెందిన జనులమనోవృత్తిత్రయమునకును సమత్వముండకపోయిన నాపరస్పర పరిమాణగతప్రభేదముమాత్రముండును. మన మీశ్వరునియందుఁదక్క యీవృత్తిత్రయ సమ్మేళనసమున్నతియు, దీనియత్యుత్కృష్టతయు మఱియొకరియందు నారోపించుటకు వలనుపడదు. అయిననీవృత్తిత్రయ మొక్కమానవునియందు కొంతవఱకుఁ బ్రబలమైయుండును. వానియందేదయిన నొకవృత్తి సాధ్యమైనంతవఱకున్నతస్థితిని జెందియుండునని చెప్పవచ్చును.

కావ్యలిఖితపురుషచరిత్రోత్కర్షత.

ఎప్పుడు మనము పురుషచరిత్రకత్యుత్కృష్టత నాపాదింపఁదలఁతుమో యప్పుడే యాపురుషుని సాధ్యమైనంతవఱకుఁ గర్మనిష్ఠఁగలవానిఁగ వర్ణింతుము. లేనిచో నాతని బుద్ధివృత్తిని విలక్షణతేజస్వినిగ నొనర్చి యాతనిస్నేహప్రవృత్తిని సంపూర్ణప్రకాశమైనదిగ వర్ణింతుము. కాని పురుషుఁడు కర్తవ్యకార్యసంపాదనకొఱకు తనయందలి సంపూర్ణస్నేహప్రవృత్తిని బరిత్యజింపసమర్థుఁడైనచో నప్పుడాతని నత్యంతోత్తమపురుషుఁడని చెప్పుదుము. రాముఁడు సీతను బరిత్యజించెను. పరశురాముఁడు మాతృవధను జేసెను. కర్ణుఁడు పుత్రహంతకుఁ

డయ్యెను. ఈమువ్వురును కర్మనిష్ఠకొఱకు స్నేహప్రవృత్తిని బలియొసఁగి జగద్విఖ్యాతులై చిరస్మరణీయులైరి.

ఆదర్శనారీచరిత్రోత్కర్షత.

కాని మనమీరీతి నారీచరిత్రమును వ్రాయనుద్యమించినపుడు పురుషునిచారిత్రమునకు కేవలము విపరీతముగ వ్రాయుదుము. పురుషుల కేవిధముగ కర్మక్షమతయే సర్వస్వమైనదగునో యదేరీతిగ నారీమణులకు స్నేహప్రవృత్తి సర్వస్వమైనదగును. స్త్రీలప్రశంసయందు వారిస్నేహప్రవృత్తి సర్వవిధముల సమున్నతిని జెందియుండును. ప్రణయము స్త్రీలకు జీవనస్వరూపము. పితృభక్తి, మాతృభక్తి అపత్యస్నేహాము, సకలప్రాణులయెడదయ—ఈశ్వరపరాయణత మున్నగు సకలకోమల సుందరమనోవికాసాస్పదములగు వృత్తులు సంపూర్ణముగ సుప్రకాశతఁ జెందియుండును. బుద్ధివృత్తి కర్మనిష్ఠ తగినంతవఱకే యుండవలసినయావశ్యకము కలదు. కాని బుద్ధివృత్తి తేజస్వినియై కర్మనిష్ఠ దాని కొకింత కడమవడినను లోపముండదు. నారీమణులకుఁ గష్టసహిష్ణుతను బ్రధానముగ ననేకులు వర్ణింతురు. ఇప్పటి పాశ్చాత్యపండితులు స్త్రీపురుషులిరువురు సంపూర్ణసమానత్వాధికారులగుటవలన సైరణకంటె కర్మనిష్ఠయే వారి కధికప్రయోజనమని చెప్పుదురు. అయినను స్త్రీస్నేహప్రవృత్తికి వశంవదయై పతినిమిత్తము మఱియుఁ బరోపకారముకొఱ

కు నామె నానావిధమగు మానసిక శారీరకకష్టముల నోర్చుకొనుటయేగాక సహిష్ణుతాగుణమున్నచో బహుళప్రశంసనీయురాలగును.

నారీచరిత్రమందు స్నేహప్రవృత్తియే ముఖ్యమని చెప్పుటకుఁ గారణము.

కొందఱు స్నేహప్రవృత్తియే ప్రబలమైనచో నారీచరిత్ర ముత్కృష్టత నొందుననుటకు కారణమని చర్చించెదరు. ఇందులకుత్తరమేమందు రేని—ఇతరజంతువుల యందుఁ గూడ స్త్రీజాతికి స్నేహప్రవృత్తియే ప్రబలమై యుండును. మానవజాతి యందును బురుషులకంటె స్త్రీలకే స్నేహప్రవృత్తి హెచ్చుగ నుండును. మఱియు నారీచరిత్రమును వర్ణించుకవులందఱు నామె స్నేహప్రవృత్తిని ప్రబలము చేయుటకే ప్రయత్నింతురు. సంతానలాలనపాలనభారమంతయు సర్వత్ర స్త్రీలయందే విశేషముగా నుండును. అందువలన నీశ్వరుఁడు స్త్రీలయందు స్నేహప్రవృత్తి నధికముగ నుండునటుల నొసర్చును. స్త్రీలు స్వభావముచేతనే పురుషులకంటె దుర్బలులు. అందుచేతనే స్త్రీలు పురుషుల నాశ్రయించుకొని యుందురు. ఆకారణముననే యెట్టిసకల మనోవృత్తులున్నచో నంఘమునందు సద్భావములతో నడుచుకొననగునో యవియన్నియు సహజముగ స్త్రీలకుఁ బ్రయోజనకారులగును.

దేశగత కాలగత అవస్థాగత వైలక్షణ్యపరిహారపూర్వ

క నారీచరిత్రమునకు సంపూర్ణోత్కృష్టత నాపాదించినను వారి స్నేహప్రవృత్తిని సాధ్యమైనంతవఱకు వికాసయుతముగఁ జేయుటావశ్యకమని నిశ్చయింపవలయును. వారికి కర్మశక్తియు బుద్ధివృత్తియు సైతము విలక్షణస్ఫూర్తిఁ జెందియుండుట యుక్తమే యగును. అట్లున్నచో వారు చేయఁదగినపనులయందు వారికివిలక్షణదృష్టియుండును. అయినను స్నేహప్రవృత్తికొఱకు కర్తవ్యకార్యములను బరిత్యజించి శారీరకశ్రమలను ననుభవించిన నుచితమేయని యంగీకరింపవచ్చును.

ప్రస్తావనావతారణ.

ప్రపంచమునంగల సకలదేశముల కవులు నిట్టినారీచరిత్రమును రచియింపఁ బ్రయత్నపడియుందురు. అయినను సామాజికనియమము—జాతీయస్వభావము—మఱియు, కవిస్వభావము—వీనికొఱకు బహుశః యేకవియు నీరీతి సర్వాంగీకృతసుందరచరిత్రమును జిత్రించుటయందు సంపూర్ణకృతార్థతను బొందియుండలేదు. మనప్రాచీనకవిపుంగవులుసైతము, పూర్వోక్తకారణత్రయమును బరిహరింపసమర్థులు కాలేకపోయిరి. అయినను సీతమున్నగుసౌభాగ్యవతు లగుసతీమతల్లుల యితిహాసమును స్మరించినచో వారు నారీకులమధ్యమున సర్వోచ్చసింహాసనము నధిరోహించుటకుఁ దగినవారై యుందురు. హిందువుల సాహిత్యమున నెట్టిసర్వగుణసంపన్నతయు, పతిపరాయ

ణతయు, కార్యకుశలతయుఁ గలరమణీవివరణమును బఠింపఁగలమో యట్టి రమణీచరిత్రమును ప్రపంచమునందలి యితరదేశకవుల గ్రంథమండలియందునుజూడఁజాలమని చెప్పవచ్చును.

రెండవఅధ్యాయము.

మనప్రాచీనపండితులు స్త్రీచరిత్రవిషయమున నెంతవఱకుత్కృష్టతను కల్పనచేయసమర్థులై యుండిరో యది తెలిసికొనఁ గుతూహలము గలిగినపుడు ప్రథమమున నాకాలపు స్త్రీసాంఘికావస్థ యేవిధముగనుండెనో దానిని పర్యాలోచనఁజేయుట యవసరము. కవులకల్పనాశక్తి ప్రబలమై యెంతదూరమైనను తనంతటతానే వ్యాపింపఁజాలదు. ఎంతటినూతన పదార్థము నైనను గల్పించితానేవర్ణింపఁజాలదు. వారేకాలముననుండిరో తత్కాలీన సామాజికస్థితి నవలంబించియే తమశక్తిని ప్రకాశింపఁజేయఁగలిగియుందురుకానియన్యథాచేయఁజాలరు. అందువలన వారిగ్రంథపఠనమూలమున నీయధ్యాయమున ప్రథమ భాగమునం దాయాకాలపు స్త్రీసాంఘికావస్థ యేరీతిగ నున్నదియు నిర్ణయించి పిమ్మట వాల్మీకి వేదవ్యాసకాళిదాసాదిప్రసి

ద్ధకవిసార్వభౌముల గ్రంథరాజములయం దుదాహృతములైన కొందఱు ప్రసిద్ధరమణీమణుల చరిత్రములను సమాలోచనము జేయుదుము.

సాంఘికావస్థను దెలిసికొనునుపాయము.

ఆసాంఘికావస్థను దెలిసికొనుట కనేకోపాయములుకలవు. వానిలో మొదటిది—శ్రుతి. రెండవది—స్మృతి. మూఁడవది—పురాణము. నాల్గవది—తంత్రము. అయిన నీసకలగ్రంథములయందును స్త్రీసాంఘికావస్థయేకత్రవర్ణనచేయఁబడియుండలేదు. కొన్నికొన్నిభాగముల స్వల్పస్వల్పముగ చేసిన వర్ణనలనేర్చికూర్పవలసియుండెను. విశేషముగఁ బురాణములందనేకాంశములు కవికల్పనాసంభూతములై యున్నవి. ఆకారణమున నది కేవలము సాంఘికస్వాభావికచిత్రమని మనమూహింపరాదు. శ్రుతులు, తంత్రము లుపాసనవిధానములచేతను మఱియు నితరధర్మసంబంధకథలచేతను బరిపూర్ణములై యుండెను. కాని స్మృతిసంహితలలో స్వభావసిద్ధమగు సాంఘిక యథార్థవివరణ చిక్కఁగలదు. ఎందువలననఁగా వర్ణాశ్రమధర్మములను వర్ణనసేయుట స్మృతులసంకల్పము. అందువలనస్మృతులవలననే విశేషముగఁ బ్రమాణములుదాహరింపఁబడును.

స్త్రీనత్యంతజాగరూకతోఁ రక్షణమొనర్చుట యావశ్యకము.

ప్రాచీనఋషులు స్త్రీలు యావజ్జీవమును బురుషులకధీనలై యుండవలసినదనియు వారికి స్వాతంత్ర్యము కూడదనియు వచించిరి. దీనినిగూర్చి మనువుమున్నగుసకలఋషులు "న స్త్రీస్వాతంత్ర్యమర్హతి" యని కంఠోక్తిగ నంగీకరించియుండిరి. స్త్రీలసంరక్షణమునుగూర్చి మనువు "స్త్రీలసంరక్షకులు వారినెల్లప్పుడు తమయధీనత యందుంచుకొనవలయుననియు, స్త్రీలు నియమిత విశ్రామసమయములఁ దప్ప మిగిలినకాలమునందు వారిసంరక్షకులయాజ్ఞానుసారముగ గృహకృత్యములను నెఱవేర్చుచుండ వలయుననియు" శాసించియున్నాఁడు. యాజ్ఞవల్క్యుఁడు "బాల్యమునఁ దల్లిదండ్రులును, యౌవనమునభర్తయు, వార్ధక్యమునఁబుత్త్రులును స్త్రీలసంరక్షణ సలుపవలయు. స్త్రీలకెప్పుడును స్వాతంత్ర్యములేదు" అనివచించెను. బృహస్పతియు "అత్తలేక మఱియెవ్వరయిన వృద్ధాంగనలు తరుణవయస్కలగు స్త్రీలను సర్వదా సంరక్షించుచుండవలయు" ననిచెప్పెను. నారదుఁడు "భర్తృవంశమువారెవరును లేనప్పుడుగాని యాతనిజ్ఞాతులామె రక్షణమును సలుపనసమర్థులైనఁ గాని యామెతనపితృవంశమువారి నాశ్రయింపనోపు. పితృవంశమువారెవరులేనిచో రాజాయనాథస్త్రీరక్షణముఁ జేయవలెను. అట్టిస్త్రీయొకవేళ ధర్మవిరుద్ధమగు కార్యమాచరించిన రాజామెను శిక్షింపవలెను" అనిచెప్పెను. పైఠీనసియనుస్మృతి

కర్త "స్త్రీనిసర్వదా బహుజాగరూకతతోఁ గాపాడవలెను" అని చెప్పియున్నాఁడు. ఈవచనములనెల్లఁజూచినచోఁ బురుషులందఱు పరమప్రయత్నపూర్వకముగ స్త్రీలను బహుజాగరూకతతోఁ గాపాడవలసినదిగ నిర్ణయించినటుల స్పష్టముగాఁ దెలియనగును. కాని మహాభారతమునుజూచిన నాకాలపుస్త్రీలు పురుషులవలెనే సర్వవిధముల స్వాతంత్ర్యముగలవారై యున్నటులఁగాన్పించెడిని.

స్త్రీలుబంధింపఁబడియుండలేదు.

స్త్రీసంరక్షణ విచారమునఁ బురుషులట్టి కుతూహలమును గలిగియున్నవారైనను వారుస్త్రీలనవరోధవర్తినులుగఁ జేసిరనుటకెట్టి ప్రమాణమునుగానరాదు. అట్టినిర్బంధైకాంతవాసము వారికి లేదనిచెప్పుట కనేకదృష్టాంతములు కనఁబడును.

అదియేమందురేని—సీత రామునితో వనసంచారము చేసెను. ద్రౌపది పాండవులతో వనవాసముచేసి యజ్ఞాతవాసముఁగూడఁ జేసెను. బ్రాహ్మణకన్య లెప్పుడును రాణివాసమెఱుగరు. ఇప్పుడునెఱుఁగరు. మహాభారతమునందలి దేవయానయుపాఖ్యానమును జదివిన నది చక్కఁగాఁ దెలియఁగలదు. కావ్యములయందు మాత్రము "శుద్ధాంతము" "అంతఃపురము" "అవరోధము" అను శబ్దప్రయోగములు కానవ

చ్చుటచేత రాజమహిషులంతఃపురనివాసినులనిమాత్రము బో
ధపడుచున్నది. ఏలయన శతసంఖ్యాకలగు పత్నులను వివా
హముఁజేసికొన్న వారికిమాత్ర మవశ్యముగ నవరోధము ప్ర
యోజనకారియని యోచింపవచ్చును. కాని ప్రాచీనకాలపు
వారు ప్రాయికముగ నొక్క స్త్రీనే వివాహముచేసికొనుచుం
డెడికారణమున వారునిర్మలమైనగార్హస్థ్యసుఖాధికారులగుచుం
డిరి. వారు తమపత్నులనెప్పుడు నెక్కుడాదరముతోఁ జూచు
కొనుచుండిరి. ఈయంశమున మనువు "ఏగృహమున స్త్రీ
లసంతుష్టలగుదురో యాగృహమెప్పుడును శోభాకరముగ
నుండద" ని చెప్పెను. స్త్రీలవరోధవర్తినిలుగ నుండలేదని చె
ప్పుట కింకొకయుదాహరణముకలదు. అరుంధతి సర్వదా సప్త
ఋషులతోడనే యుండునని చెప్పఁబడుచున్నది. రాజులపట్టమ
హిషులు ప్రాయికముగ సింహాసనార్ధభాగినులై యుండిరి.
మఱియు "న స్త్రీకోధర్మమాచరేత్" అనెడు నియమముండుట
వలన సామాన్యముగ సకలధర్మకర్మలయందును పత్నులకు
పతులతో సభాంతరమున ధారాళముగఁ బ్రవేశించుటకలదు.
స్త్రీలేకాలమున నిర్బంధవర్తినులై యుండవలసినదో దానిని
యాజ్ఞవల్క్యఋషియిట్లునియమించియుండెను.

"శ్లో. క్రీడాం శరీరసంస్కారంసమాజోత్సవదర్శనం
హాస్యంపరగృహంయానం త్యజేత్ ప్రోషితభర్తృకా."

అని నియమించుటవలన భర్త విదేశమునన్నపుడు

స్త్రీ పరగృహమునకుఁ బోఁగూడదు. ఏసంఘమునను జేరఁగూడ
దు. ఏయుత్సవమునకును బోయి చూడఁగూడదు. క్రీడాసక్తి
నొందఁగూడదు. హాస్యమునలుపఁగూడదు. శరీరసంస్కారముఁ
జేసికొనఁగూడదు. ఇందువలనఁ జూపట్టునదేమనఁగా పతిగృహ
మునయున్నపుడు స్త్రీయాతని యనుమతిఁబడసి సర్వత్రపోయిరా
వచ్చుననుటకు సందేహము కానఁబడదు.

స్త్రీవిద్యాశిక్ష.

"కన్యాప్యేవం పాలనీయా శిక్షణీయాతియత్నత:"
అనఁగా పుత్రుల కేరీతిని విద్యనేర్పవలసిన యవసరమో యదే
రీతిఁ గన్యలకు విద్యాశిక్షయు నవసరమే. కష్టతరంబగు వేద
ముతప్పఁ దదితరములగు సకలశాస్త్రములను స్త్రీలు తెలిసికొను
టకు నధికారిణులై యుండుటచే వేదములు తప్ప మిగిలినశాస్త్ర
ము లన్నియు వారికి నేర్పఁదగి యున్నవి. అయినను గార్గి మొద
లగు పురాతనస్త్రీలు వేదమునుగూడ సంపూర్ణముగ నధ్యయన
ముఁ జేసిరి. ఒకచోట యాజ్ఞవల్క్యఋషి స్త్రీలకు వేదము నుప
దేశముచేసి యున్నటులు చెప్పఁబడినది. వేదము కర్మకాండ మ
నియు, జ్ఞానకాండ మనియు, రెండుభాగములుగ విభజింపఁబడి
యుండెను. వీనిలో జ్ఞానకాండ మతిదురూహ్యము. కాని గార్గి
యాజ్ఞవల్క్యమునివలన జ్ఞానకాండమునే యుపదేశము నొం
దెను. భవభూతిరచితమగు నుత్తరరామచరితనాటకమునం

దొకతాపసి వేదమునందలి జ్ఞానకాండము నధ్యయనముచేయుటకై వాల్మీకిఋష్యాశ్రమమునుండి వేఱొకయాశ్రమమునకుఁ బోయె నని యుదాహృతమై యుండెను. ఆమహాకవి రచితమగు మఱియొకనాటకమునందు కామందకి యనునామె భూరివసు, దేవరాతు లను నిద్దఱుప్రసిద్ధమంత్రుల సహాధ్యాయిని యని కానవచ్చుచున్నది. కామందకి బౌద్ధమతస్థురా లగుటచే నారీతి నామంత్రులతో విద్యాభ్యాసముఁ జేసికొనుట కవకాశము గలిగినని యనేకులు చర్చింతురు. అయినను విద్యాభ్యాస మొనర్చుకొనుసమయమునం దామె బౌద్ధమతము నవలంబింపలేదు. మాళవికాగ్నిమిత్ర మనునాటకమునందు పండితురా లగు కౌశికి విద్యాపాండిత్యప్రభావముచేఁ బండితురా లను బిరుదమును బడసెను. ఆమె బాల్యమునందు హిందూమతస్థురా లనుట కేమియు సందేహము లేదు. వీని నన్నిటిని జూడగఁ బ్రాచీనకాలమందలి స్త్రీలును బురుషులును సమానముగ విద్యాభ్యాసముఁ జేయుచువచ్చి రని వ్యక్తమగుచున్నది. ఆకారణమున మనదేశమువారు స్త్రీలకు విద్యఁ గఱపఁగూడ దని నిషేధించుట కేకారణమును గనఁబడదు. పార్వతి బాల్యముననే సమస్తవిద్యలందును బరిపూర్ణపారంగతురాలై యుండెను. విద్యావిషయమున స్త్రీ లెంతవఱ కభివృద్ధి నొందియున్నారనుప్రశ్న కీవఱకు వ్రాయఁబడిన యుదాహరణములవలననే చక్కఁగాఁ దెలిసికొనసగును.

విశ్వదేవిగంగా యనునామె వాక్యావళి యనుపేరు గల యొకస్మృతిసంగ్రహమును రచియించెను. లక్ష్మీదేవీవిరచితం బగు మితాక్షరవ్యాఖ్యాన మిప్పటికిని బ్రాచుర్యము నొంది యున్నది. ఉదయనాచార్యుని కొమరితయగు లీలావతి యనునామె విద్యావిశారద యని ప్రసిద్ధి కెక్కి యుండెను. శంకరవిజయమునందు శంకరాచార్యులు మండనమిశ్రునితోఁ బ్రసంగము చేయుచున్న సమయమున మండనమిశ్రుని భార్యయగు సారసవాణి వారివారి ప్రసంగవిచారమునందు మాధ్యస్థము వహించి యుండె నని యుదాహరింపఁబడి యుండెను. కర్ణాటకదేశపు రాజుపట్టమహిషియు కవిత్వవిషయమున కాళిదాసునకుఁ బ్రతియైయుండెను. బల్లాలసేనునికోడలు కవితావిచారమున నతిప్రౌఢురాలై ప్రసిద్ధికెక్కి యున్నది. సదుక్తికర్ణామృత మను గ్రంథము క్రీ. శ. 1205 వత్సరప్రాంతమున రచింపఁబడినది. అందాకాలమునఁ బ్రసిద్ధులై యున్న కవులకవిత్వ ముదాహరింపఁబడి యున్నది. ఆకవిసమూహములో భావదేవి, చండాల విద్యాసాటోప, శిల, భట్టారిక, విద్య, విజయ, వికటనితంబ, వ్యాసపాద, మున్నగు కవయిత్రులపే ళ్లుదాహరింపఁబడియున్నవి. వీరంద ఱాకాలమునఁ గవిత్వమునందుఁ బ్రసిద్ధలై యుండిరి.

స్త్రీ వివాహము.

తండ్రి యుపయుక్తవరునికిఁ గన్యాప్రదానము చేయవలె నని సకలఋషులయు మతము. అయినను కన్యావస్థ మీఱితి

నను, తండ్రి వివాహముఁ జేయఁబ్రయత్నపడకపోయినచోఁ గన్య తనయిచ్ఛవచ్చినవానిని వివాహ మాడవచ్చును. ఇది మనువృవచనము. ఉపయుక్తవరునకుఁగన్యాప్రదానముఁజేసినచో నక్షయమైన స్వర్గలాభ మనియు లేనియెడ నరకప్రాప్తి సంభవించు ననియు విధి యున్నందున ననుపయుక్తపాత్రమునఁ గన్యాప్రదానము ప్రాయికముగ సంఘటనము కాఁజాలదు. విశేషముగ యాజ్ఞవల్క్యుఁడు వరుని గుణాగుణవిచారవిషయమున విధించిన కఠననియమములవలన నపాత్రకన్యాప్రదానము జరుగుట యపరూపమని నిశ్చితముగఁ జెప్పవచ్చును. యాజ్ఞవల్క్యుఁడు చెప్పినదేమనఁగా—

శ్లో. ఏతై ర్దేవగుణై ర్యుక్తః సవర్ణః శ్రోత్రియోవరః
యత్నా త్పరీక్షితః పుంస్త్వే యువా ధీమాన్ జనప్రియః

యాజ్ఞవల్క్యసంహితకు ప్రసిద్ధవ్యాఖ్యానం బగు మితాక్షరమునం దీపై శ్లోకమునకు విశేషముగ వ్యాఖ్యానము వ్రాయఁబడియున్నది. ఎట్లంటేని "యువా" అనఁగా వయసు మీఱినవానికిఁ గన్యాప్రదానము చేయఁగూడదు. "ధీమాన్" అనఁగా జడమతియై వేదార్థమును దెలిసికొననసమర్థుఁడైనవాఁడు వివాహమున కర్హుఁడు కాఁడు. "జనప్రియః" అనగా కర్కశస్వభావముగలవానికిఁ గన్యాదానము నిషేధము. ఈవిధముగ వివరముగ వ్యాఖ్యానము వ్రాయఁబడియుండెను. ఈవచనములను జూచినచో నాకాలమున వరపరీక్షానియమ మెట్లుం

డె నని వ్యక్తమగుచున్నది. వరుఁడు సర్వవిధములచేతను శాస్త్రసమ్మతుఁడై యుండవలెను. అట్టివానికిఁ గన్యాప్రదానముఁ జేసినచో కన్యాప్రదాత యగు తండ్రికిఁ బుణ్య ముండును. లేనిచో నరకప్రాప్తి యగును. మనువు శాస్త్రానుమోదితవరుఁడు దొరకనియెడలఁ గన్య యావజ్జీవము పితృగృహమునవే యుండినను మంచిది కాని యనుపయుక్తుఁడగు వరునికిఁ గన్యాదానము చేయఁగూడదని చెప్పియున్నాఁడు.

స్త్రీలవిషయమున నడచుకోఁదగినరీతి.

శ్లో. పితృభి ర్భ్రాతృభి శ్చైవ పతిభి ర్దేవరై స్తథా
పూజ్యా భూషయితవ్యాశ్చ బహుకల్యాణ మీప్సుభిః॥

బహుకల్యాణమును గోరు తండ్రి తల్లి భర్త అన్న మున్నగువారు స్త్రీలను సన్మానించుటయే కాక వారిని వస్త్రాలంకారములచే సంతృప్తులుగఁ జేయవలెను.

శ్లో. యత్ర నార్యస్తు పూజ్యంతే రమంతి తత్ర దేవతాః
యత్రైతాస్తు నపూజ్యంతే సర్వాస్తత్రాఽఫలాః క్రియాః॥

ఎచ్చట స్త్రీలకు సమ్మానము జరుగునో యచ్చట దేవతలు సంతుష్టు లగుదురు. ఎవరు స్త్రీల నవమానపఱుతురో వారి సకలకార్యములు నిష్ఫలము లగు నని మనువు వచించెను.

ఎవరు స్త్రీలను శోకాకులలుగఁ జేయుదురో వారికుల

ము శీఘ్రముగ నాశనము నొందును. ఎచ్చట వారు సంతుష్టులై
యుందురో యందు సర్వదా శ్రీ వృద్ధినొందును. ఆకారణమున
నైశ్వర్యకాములు సత్కారోత్సవములచేతను వస్త్రభూషణాది
కములచేతను స్త్రీలను బూజింతురు. "ఏమందిరమున సతీప
తులు పరస్పరసంతోషవికసితులై యుందురో యామందిరమున
బహుశుభములు జరుగును" అని విధించిన మనుస్మృతివచన
ములను జదివినచోఁ బూర్వకాలమునందుఁగూడ స్త్రీలను స
న్మానించుటయే కాక యాభరణాదికములచేఁగూడ సంతసింపఁజే
యుచుండిరని తెలియవచ్చెడిని. ఇదియును గాక తలిదండ్రులకం
టె వేయిమడుఁగు లధికపూజనీయురా లగుభార్య పురుషుని క
ర్ధాంగియై యున్నది. అందువలనగూడఁ బతి పత్ని కన్యాయము
చేయుట సర్వవిధములచేతను యుక్తముగా నుండనేరదు. ఈ
దేశీయులైన (వంగదేశీయులు) "కులీన" బ్రాహ్మణులలోఁ గ
న్యాజననమైన మిగుల నసంతుష్టు లగుదురు. రాజపుత్రస్థాన
మందలి రాజపుత్రులలో బాలికాహత్యలు ప్రసిద్ధములై యు
న్నవి. అయినను మనువు "కన్యా ప్యేవం పాలనీయా శిక్షణీ యా
తియత్నతః" అనియు మఱియొకఋషి "పుత్రునకుఁ బుత్రికకు
నట్టి భేదము లేదు. కన్యను సత్పాత్రునకుదానముచేసినచో శ్రేష్ఠ
మగు పరలోకసుఖము గలుగును" అనియు నుడివి యుండిరి.
స్త్రీలకు శరీరకష్టమును గలిగించుట యత్యంత పాతకకారియని
ఇప్పటికిని ప్రసిద్ధమై యున్నది. గరుడపురాణమునందు,

"శ్లో" అవధ్యాం చ స్త్రియాం ప్రాహు స్తిర్యగ్జాతిగతే ష్వపి॥
తిర్యగ్జాతియందుసైతము స్త్రీజంతువు వధానర్హమని
చెప్పఁబడియున్నది. మనువు పరపత్నులను సోదరీ యని సంబోధ
నము సలుపవలయు నని, యాపస్తంబఋషి పరపత్నులను తల్లు
లుగ భావింపవలయు ననియుఁ జెప్పియున్నారు. స్త్రీలఁగూర్చి
యేరీతియాచరణము కలదో దానిని దెలుపు పైవాక్యముల
ను జదివినచో నిప్పటి నాగరకతఁ జెందినజనులు స్త్రీలవిషయ
మున నేవిధముగ సన్మార్గముతో నాచరించుచున్నారో, మనప్రా
చీనులును వారినిగూర్చి యదేవిధముగ నాచరించుచుండిరని చ
క్కఁగాఁ దెలియవచ్చెడిని. కాని "స్త్రీ లతిహేయపదార్థములు.
వారిహృదయము విషపూరితముగను, ముఖము మధురసంభాషణ
సంయుతంబుగను మనస్సు నిగూఢంబై యగోచరంబుగను నుం
డుటవలన వారిని బ్రేమింపఁగూడదు. వారితోడిసంగమును బరి
త్యజింపవలయును" అని బ్రహ్మాండపురాణము మున్నగు గ్రం
థములఁ గన్పట్టువచనములను సంసారత్యాగులగు యోగులు
చెప్పినట్లున్నది. ఎందువలన ననఁగా, వారుతమమనస్సు దైవచిం
తనను విడిచి యన్యచింతనాసక్తికిం జిక్కిపోవుననియు, స్త్రీలవ్యా
మోహమున సంసారసాగరనిగ్నులమై పోవుదు మనుభయముచే
త నీవిధముగ స్త్రీతిరస్కార మొనర్చి సర్వసంగపరిత్యాగులై
యరణ్యముల నాశ్రయించుకొని యున్నవా రగుటవలన వారి
మాటలను బట్టుకొని మనప్రాచీను లెవరును స్త్రీల నిరాకరించి

వారియెడ నెట్టి యసద్వ్యవహారమును జేసియుండలేదు. యాజ్ఞవల్క్యుఁడు విధించిన నియమమును జూచినయెడలఁ బ్రాచీన ఋషులు స్త్రీల నతిపవిత్రపదార్థములుగనే తెలిసికొనినటుల దోఁచుచున్నది. మఱియుఁ గాశీఖండమునందు "ఎచ్చట స్త్రీల పాదస్పర్శ యగునో యచ్చట భూదేవి తాను పవిత్రురాల నగుదు నని తెలిసికొన్నది." యని చెప్పఁబడినది. పాపచారిణి యగు స్త్రీ తప్ప నితరసామాన్యలగు స్త్రీలుకూడ బవిత్రలుగఁ బరిగణింపఁబడియుండిరి. ఇదిగాక యితరగ్రంథములయందును స్త్రీలకు "సోముఁడు సుఖము నిచ్చును. గంధర్వుఁడు వారికి మాధుర్యమును గూర్చును. అగ్ని వారిని సర్వవిధముల పవిత్రలుగఁ జేయును. ఆకారణమున వారు సర్వవిధములఁ బవిత్రలు" అని చెప్పఁబడి యున్నది.

స్త్రీలు చేయవలసినపనులు.

స్త్రీలు త్రికరణశుద్ధిగఁ దమపతులకు శుశ్రూషఁ జేయుట వారికిఁ గర్తవ్యకార్యము.

శ్లో. విశీలః కామవృత్తో వా గుణైర్వా పరివర్జితః
ఉపచర్యః స్త్రియా సాధ్వ్యా సతతం దేవవత్పతిః॥ మనువు.

భర్తమూఁగవాఁడైనను చెవిటివాఁడైనను ఆచారవిహీనుఁడైనను, కామవృత్తిగలవాఁడైనను, గుణరహితుఁడైనను స్త్రీలకాతఁడేగురువును పూజనీయుఁడును దేవతాస్వరూపుఁడునై

యుండుటవలన పతిని దైవస్వరూపునిగఁ బూజింపవలయును.

శ్లో. పతిం శుశ్రూషతే యేన తేన స్వర్గే మహీయతే॥ మనువు.

ఆతని చరణసేవ నొనర్చినయెడల స్త్రీలకుఁ బరలోకమునఁ బరమగతి కలుగు నని మనువు విధించినాఁడు.

శ్లో. సదా ప్రహృష్టయా కార్యం గృహకార్యేషు దక్షయా
సుసంస్కృతోపస్కరయా వ్యయేచాముక్తహస్తయా॥
మనువు.

పతియనంతర మత్త, మామ, తండ్రి, తల్లి, వీరిసేవయును సద్భావమున వీరి ప్రతిపాలనయును జేయుట స్త్రీకి నావశ్యకము. స్త్రీ గృహకృత్యములయందు సమర్థురాలై యుండవలయును. జాగరూకతతో వ్యయముచేయవలయును.

శ్లో. నాస్తి స్త్రీణాం పృథగ్యజ్ఞో న వ్రతం నాప్యుపోషితం॥

పతిని పుత్త్రులను విడిచి యెప్పుడు నన్యత్రి నుండుట కపేక్షింపఁగూడదు. ఆమె తనయిష్టముచొప్పున గార్యముఁ జేయనెంచుట నిందనీయ మగును. స్త్రీలకు వ్రతము ధర్మము ఉపాసనము ఉపవాసము మున్నగునవి యేవియుఁ బనికిరావు. శిల్పాదికుశల కార్యములందు చతురయై యుండుట యామెకు ప్రధానకార్యము గాకపోయిన నది యొకగుణముగా గణింపఁబడును. ఆమె చేసెడు కుశలకార్యములలో వేనివలననైన ధనసంపాదన మైనచో నది యామెస్వంతధనముగ నెన్నఁబడదు. ఆధనము మగనిసొత్తేయగును. గృహకార్యములయందు సమ

ర్థురాలై యుండవలె నని పైనుదహరింపఁబడినది. ఆగృహకార్యము లేవి యను దానినిగూర్చి వహ్నిపురాణమునందు "స్త్రీ ప్రాతఃకాలమున లేచి ముఖప్రక్షాళనాదికార్యములను జేసికొని పిమ్మటఁ బతికి, దైవమునకు నమస్కారము సలిపి గృహకార్యమును జేయుటకుఁ బ్రవృత్తురాలు కావలెను. అనంతరము స్నానమాడి దేవబ్రాహ్మణులకును, పతికిని సేవఁజేసి గృహదేవతారాధన చేయవలయును. వీనిచన్నిటిని యథారీతిగ నాచరించినపిమ్మట నతిథ్యభ్యాగతులకును బతికిని భోజనముపెట్టి తరువాతఁ దాను బరమసౌఖ్యముగ భుజింపవలయును" అని చెప్పఁబడి యున్నది.

ఇంతవరకు స్త్రీ లవశ్యముగఁ జేయఁదగిన కార్యములనుగూర్చి సంక్షేపముగఁ జెప్పఁబడెను. ఇంతియెకాక నింక నెన్నియో కార్యములు కలవు. అయిన నవియెల్ల కర్తవ్యము లని చెప్పకపోయినను వాని నాచరించినయెడల వా రత్యంతశ్లాఘనార్హు లగుదురు. ఆయితరకార్యముల వివరణమును మూఁడవ యధ్యాయమునందు వివరింతుముగాక. స్త్రీలచరిత్ర మెంతవఱ కున్నతిఁ జెందియున్నదో తెలిసికొనఁదలఁచినచో వారి కర్తవ్యకార్యము లేయేప్రకారములుగ నున్నవో ముందు తెలిసికొనుట యావశ్యకము. ఎందుల కనఁగా వారు కర్తవ్యకార్యములను జక్కఁగా నిర్వహించినయెడల వారిచరిత్రయు నుత్తమచరిత్రగఁ జెప్పఁబడును. లేనియెడల జనులలో మాననీయమైన కా

పట్యరాహిత్యము, సరళత మున్నగు సద్గుణము లెవరికిఁ గలవో యట్టి స్త్రీలచరిత్రము లత్యున్నత చరిత్రము లనిపించుకొనును.

స్త్రీలకు ధనాధికారము.

స్త్రీలకు ధనాధికారవిషయమునఁ గలనియమ మేమందురేని—స్త్రీ స్వతంత్రముగ సంపాదించినయెడల నది భర్తసొత్తగును. తలిదండ్రులు తమ కూఁతున కొసఁగుధన మామెదియే యగును. తలిదండ్రు లిచ్చెడు సొత్తునందును భర్తలగ్నకాలమున నిచ్చుదానియందు నామెకు నిర్వ్యాధస్వత్వ ముండును. అనఁగా నామెకు వానిని క్రయదానములు చేయుట కధికారములేదు. అయిన నామె యావజ్జీవము వాని ననుభవింపవచ్చును. అదైనను వస్త్రాద్యలంకారముల ధరించి భోగించుటకు వలనుపడదు. కేవలము పతిపారలౌకికమునకును సత్కార్యములకును వినియోగముఁ జేయవచ్చును. తండ్రిధనము దౌహిత్రియున్నయెడల నామెకుఁ జెందును. భర్తృహీనమైన యెడల నాధనముపై నామె కధికారముండదు. స్త్రీ యీవిధముగ ధనోపార్జనమందు వంచింపఁబడినను లేక యీవిధమగు ద్రవ్యముపై నామెకు హక్కుబాధ్యతలు లేకపోయినను నామెకు ధనాధికారవిషయమునఁ బెక్కుమార్గములు కలవు. ఆమె జనకుఁడామెకొఱకు నిచ్చినధనముపై నామెభర్త కధికారము లేదు.

భర్త యాద్రవ్యమును దీసికొనినయెడల దాని కాతఁడు వడ్డి నిచ్చుకొనవలెను. వడ్డి నియ్యని యెడల దొంగవలెనే శిక్షకుఁ బాత్రుఁడగును. స్త్రీలకు ధనాధికారవిషయమున భారతవర్షఋషులు నియమించిన నిర్బంధములరీతి మఱియొకదేశపు వారు నీవఱకుఁ జేసినటులు చెప్పవలనుపడదు.

వింతతువు లొనర్పవలసినకృత్యములు.

“మృతే భర్తరి సాధ్వీ స్త్రీ బ్రహ్మచర్య వ్యవస్థితా” అని యున్న మనుస్మృతివచనానుసారముగ విగతభర్తృకయైన స్త్రీ బ్రహ్మచర్యము నవలంబింపవలయును. భర్తృవంశమువారెవరైన జీవించియున్నయెడలఁ దనకు భర్తవలన వచ్చిన సొత్తును దనపుట్టింటివారికిఁ జెందింపఁగూడదు. భర్తృవంశమువా రెవరును లేనపుడు జనకగృహమున నుండవలయును. సహగమనమును గూర్చి మనువు చెప్పలేదు. అయినను మహాభారతమునం దీసహగమనమునుగూర్చి విశేషముగఁ జెప్పఁబడియుండెను. ఆకారణమున నాకాలమున సహమరణ మతిబాహుళ్యముగ వ్యాప్తిఁజెంది యున్నటులు గనఁబడును. పాండుమహారాజు భార్యయగు మాద్రి సహగమన మాచరించెను. కురుక్షేత్రమున యుద్ధమైనపిమ్మట నాయుద్ధమునందు మృతులైన యనేకవీరశ్రేష్ఠుల సతులు సహగమన మాచరించిరి. మనువుగాక విష్ణు, యాజ్ఞవల్క్య, మున్నగు ఋషులందఱు సహమరణము ననుమోదించియుండిరి. అంతియకాక యట్టి యనుమృతలను విశేషముగఁ బ్రశంసఁ జేసియుండిరి. ఒక ఋషి “స్త్రీ సహగమనము చేసినయెడలఁ బతి బహుపాపిష్ఠుఁడైనను నాతనితో మూఁడుకోట్లవర్షములు స్వర్గమునందు వాసముఁ జేయును.” అని చెప్పియున్నాఁడు. పరాశరుఁడు “సహమృత యగునారి యేరీతిగఁ బాములవాఁడు పుట్టనుండి పామును బలాత్కారముగఁ బట్టికొని పైకిఁ దీయునో యదేరీతిగఁ దనపతి నుద్ధరించి యతనితోఁ గలిసి స్వర్గమునందు సుఖము ననుభవించును.” అని చెప్పియున్నాఁడు. అయినను సహగమనము స్త్రీల కవశ్యకర్తవ్యకార్యము కాదు. సహగమన మాచరించుట పుణ్యంబును శ్లాఘనీయంబు నైనకార్య మని మాత్రము చెప్పఁదగును. ఈయంశమునుగూర్చి మూఁడవయధ్యాయమున పునః చెప్పెదము. సహమరణ మనునది, భారతవర్షమునఁదక్క నితరమగు నేదేశమునను గనఁబడుట లేదు. అది యీభరతఖండపుస్త్రీల భర్తృపరాయణత, ధర్మోత్కర్షతను దెలుపుడు సేయుచుండెను. అయినను పరిణామమునందు సహమరణ మనర్థములకే గుఱియగును. ఎట్లందురేని, దుష్టజనులు మోసపుచ్చి స్త్రీల యిష్టమునకు విరోధముగ వారిని సహగమనమాచరింప బలాత్కరింపవచ్చును. ఇట్టిసంభవ ముండుట నిజమే యగును. అయిన నీపద్ధతి యాదియం దుద్భవించినది. ముఖ్యముగఁ బతికొఱకే. అవిచ్ఛిన్నముగఁ బరలోకమునందును బతితోడ వసియింపవలయు ననుకోరికమీఁదనే

యిది యేర్పడి స్త్రీల సర్వోత్కృష్టమైన పతిపరాయణతకు స్పష్టమైన యుదాహరణముగ నున్నది.

దుష్టచరిత్రలగుస్త్రీలదండవిధానము.

అప్రియమును బల్కెడుస్త్రీని భర్త తోడనే పరిత్యజింపవచ్చు నని పూర్వము చెప్పఁబడియున్నది. స్త్రీ గృహకార్యములయందు మన స్సిడక, చెప్పినమాట వినకపోయినను కాక యిష్టము వచ్చిన రీతిగ ధనము వెచ్చించినను భర్త యామెను బరిత్యాగముఁ జేయవచ్చును. సురాపానప్రియ యగు నామె పరిత్యాగార్హ యగును. పరిత్యాగ మనఁగా గృహమునుండి వెడలనంపుట కాదు. ఇట్టి దుష్టస్త్రీని విడిచి వేఱొక స్త్రీని వివాహము చేసికొనవచ్చును. దురాచారిణియగు నామె కన్నవస్త్రములను మాత్ర మీయవలె ననియర్థము. స్త్రీ తనతండ్రియొసఁగెడుధనము చేత గర్వితయై తనపతి నవహేళనము చేసినను, పరపురుషు నాశ్రయించి యున్నను రా జట్టి యామెను శునకముచేఁ గఱపించి [illegible]కి మరణదండనము విధింప

మూఁడవయధ్యాయము.

ధ్యాయమునందు స్త్రీల కర్తవ్యకార్యమునుగూర్చి సంక్షేపముగ వ్రాయఁబడెను. ఈయధ్యాయమునందు దానిని విస్తరించి తెలియఁ జేయు చున్నాము. ఎల్ఫిన్‌స్టోననను (Elphinstone) నాతఁడు బ్రాహ్మణులకు శాంతిగుణావలంబనమువలనఁ దమపవిత్రచరిత్రమునుమాత్రమే కాపాడుకొనుటయందుండునాసక్తి తమసంఘోన్నతికిఁగాని దేశోన్నతికిఁగాని కారణము లగు కార్యసాధనములయందు లే దనియు, సర్వవిధములచేతను శాంతిసుఖానుభవము నొనర్చుటయు, జీవులదుఃఖవిమోచనముఁ జేయుటయు వారిమతమువారికి ప్రధానకర్తవ్యమనియుఁ జెప్పియున్నాఁడు. అయిన నీతఁడు నుడివినటుల యీగుణము కేవలము బ్రాహ్మణులయందే యున్నదని యేల చెప్పవలయును ? ప్రాచీనులగు సమస్తదేశముల వారిధర్మశాస్త్రములయందు నీదోష ముండి యున్న దని చెప్పవలసి యున్నది. ఏలందురేని, ఐరోపాదేశపువారి ధర్మశాస్త్రములయందును స్వదేశోన్నతినిగూర్చికాని సంఘోన్నతినిగూర్చికాని చెప్పినటులు గానఁబడదు. అట్టిశబ్దప్రయోగములైన నందుఁ గానఁబడవు. బ్రాహ్మణులు తమయందలి నిర్దోష నిర్మలచారిత్రమునే కేవల మధికముగ నాదరించు చుందురను మాటకు సందేహము లేదు. ఇవి వారి ధర్మశాస్త్రమును బఠించిన

వారికి లేశమును సందేహము లేనట్లే వ్యక్తమగును. వారు చేసిన నియమములు పాపస్పర్శనము గలుగకుండుటకే విశేషాంశములుగ నున్నవి. ప్రస్తుతకాలపు సుశిక్షితులైన విద్యావంతు లెల్ల తమదేశమునుగాని సంఘమునుగాని యున్నతస్థితియం దుండునటుల చేయవలె నని యపేక్షింతురో యట్లే ప్రాచీనఋషులందు వానినపేక్షించువారు విశేషముగ నుండిరి. వారైనను స్త్రీలకు కర్తవ్యకర్మముల నిష్కర్ష చేయుటలో దేశముయొక్కగాని సంఘముయొక్క గాని మానవజాతియొక్కగాని సమున్నతికిఁ గావలసిన యంశముఁ గూర్చి తమగ్రంథములయందు లేశమైన నుదాహరింపలేదు. కాని ముఖ్యముగ స్త్రీలకు వారిచరిత్రము పవిత్రంబై యుండవలె ననెడు నుద్దేశమున స్త్రీలు సర్వవిధముల పాపకార్యముల నాచరింపక పతి, పుత్రుల యధీనతయం దుండవలసినది మున్నగు ననేకనియామములను మాత్రము వ్రాసియుండిరి. ఈవిశిష్ట నియమము లత్యంతకఠినములు. వీనిని జూచినచో నీకఠిననియమములన్నిటిలో నధికాంశము నాచరించుట కెవరు శక్తిమంతు లగుదురో వారియందుఁగల దుర్గుణము సైతము శ్లాఘనీయమగు నని తోఁచుచున్నది. అనేకులగుస్త్రీ లీకఠిన నియమముల నెల్ల యథాయోగ్యముగ నాచరించి తమబుద్ధికుశలతచే ననేక సత్కార్యపరంపరలనుగూడఁ జేసియుండిరని తెలియవచ్చుచున్నది. అది యెట్లందురేని, ద్రౌపది పంచపాండవులతో సర

ణ్యావాసము సలిపి విధికి లేశమైనను వ్యత్యస్తము గాకుండ వారిశుశ్రూషను జేయుచు ననిశము వారికి నీతిశాస్త్రము నుపదేశము చేయుచుండెను. వాస్తవముగఁ బాండవులకు వారివనవాసకాలమున ద్రౌపదికంటె విచక్షణయగు మంత్రి మఱియొక రెవ్వరునులేరు.

సాధ్వీశ్రేణీవిభాగము.

ప్రాచీనఋషిపుంగవులు విధించియున్న నియమముల నన్నిటి నెవరు చక్కఁగ నాచరించి యెట్టిమోసమునకును లోనుగాక యశస్వినులై యుందురో యట్టి స్త్రీల చరిత్రమును మునుముందు పర్యాలోచనమునుజేసి యనంతర మేస్త్రీలు పలువిధములగు మోసములకు లోఁబడియు సంపూర్ణముగఁ దమచరిత్రమును విశుద్ధమైనదిగ సంరక్షించుకొని యుండిరో యట్టి వారిజీవనచారిత్రమును వివరముగఁ దెలుపుదము. హిందువులయం దీరీతిగ మోసగింపఁబడియు దమచరిత్రమును బాగుగఁ గాపాడుకొన్న స్త్రీలు ముఖ్యోదాహరణస్వరూపలై యుండిరి. పాండవవధు వగు ద్రౌపదియు, రామగేహిని యగు సీతయు, సాధ్వీశ్రేణియందు ప్రధానగణనీయలై యుండిరి. సావిత్రి, శకుంతల, మున్నగు నారీమణులు తమ ప్రవర్తనమును విశుద్ధముగఁ గాపాడుకొనుటకై పలుబాముల ననుభవించినది సత్యమే యైనను వారికి సీతాద్రౌపదులకువలె మా

యావులగు రాక్షసులమాయలకుఁ జిక్కి యనుభవించినట్టి కష్టసంభవ మేమియు లేదు. అందువలన వారు మొదటఁజెప్పఁదగిన సాధ్వీసముదాయమునందు సర్వోచ్చస్థానమున నుండ నర్హులైనవారే కాని సీతాద్రౌపదులతోఁ జేరుటకు కేవలము నర్హులైనవారు కారు.

స్త్రీలకు కర్తవ్యకార్యము.

స్త్రీలకుఁ బతియే దైవస్వరూపుఁడును సర్వస్వరూపుఁడునై యుండిన కారణమున వారికిఁ బతిసేవయే ప్రథమకర్తవ్యమై యున్నది. గృహకార్యము ద్వితీయకర్తవ్యకార్యము. గృహసంబంధ మగు సకలకృత్యములను నిర్వహింపవలసిన భారము స్త్రీ వహింపవలసియున్నది. సంతానపాలనము స్త్రీలకు కర్తవ్యకార్య మని యెందును జెప్పఁబడలేదు. కాని మను వొకచోట "స్త్రీలయందె సంతానోత్పత్తియై యాసంతాన లాలనపాలనము వారియందే యుండవలసినకారణమున స్త్రీలే లోకయాత్రికుఁ బ్రత్యక్షోపాయముగ నున్నారు." అని చెప్పియున్నాఁడు. ఆకారణమున సంతానసంరక్షణ భారము కూడ స్త్రీలే వహింపవలసియున్నది. ఇది గాకుండ నృత్యగీతాది కలావిద్యలను నేర్చి యుండుటయు స్త్రీలకు మఱియొక కర్తవ్యకార్యమై యున్నది. కాని దానిని క్షత్రియులు మొదలగు భద్రపరివారస్త్రీలు మాత్రము నేర్చుకొనుచుండిరి.

ఋషులకాలమున నాఁడు సకలజనులును సరళహృదయులును నిష్కపటజనులవలెనే ప్రతిష్ఠాతత్పరులునై యుండిరి. కాళిదాసుని కాలమున జనులు తమసరళత మున్నగు పూర్వస్వభావములను బరిత్యజించి సుఖవిలాసములందు మగ్నులై నృత్యగీతాదికములను స్త్రీలకు నిత్యకృత్యములతోపా టభ్యసింపఁజేయుచువచ్చిరి. ఈవిషయము కాళిదాసకృతములగు కావ్యములందు వ్యక్తమగుచున్నది. ఒకచోట కాళిదాసు చెప్పిన దేమందు రేని "గృహిణీ సచివ స్సఖీ మిథః ప్రియశిష్యా లలితే కలావిధౌ కరుణావిముఖేన మృత్యునా హరతా త్వాం వద కిం న మే హృతం" దీనితాత్పర్యము "ఓసీ! ప్రేయసీ! గృహిణివై, మంత్రివై, స్నేహితురాలవై మనోహరమైన సంభాషణకు సంగాతివై లలితమగు సంగీతము మున్నగు శాస్త్రములందునాకు ప్రియశిష్యురాలవై యున్న నిన్నుఁగొనిపోవు కరుణావిముఖమైనమృత్యువు నాసర్వస్వములో దేని నపహరించుటలేదు చెప్పుము?" అని చెప్పియున్నాఁడు. దీనివలన కాళిదాసుని కాలమున నృత్యగీతములను స్త్రీ లభ్యసించుచున్నటుల తోఁచుచున్నది. కాని మహర్షియగు వ్యాసులవారి సంహితయందు స్త్రీలకర్తవ్యాంశవిచారణమున "ఛాయే వానుగతా స్వచ్ఛా సఖీవ హితకర్మసు॥ దాసీ వా దిష్టకార్యేషు భార్యా భర్తు స్సదా భవేత్" అర్థము "స్త్రీ తనపతిని ఛాయవలె ననుసరింపవలసినది; శుభకార్యములందు స్నేహితురాలివలె యత్నశీలయై

యుండవలసినది. ఆజ్ఞాపింపఁబడిన కార్యములందు దాసివలె నుండవలసినది." అని చెప్పియున్నాఁడు.

పైనిజెప్పినకాళిదాసుని శ్లోకమునకును, వ్యాసునిశ్లోకమునకును తారతమ్య మేమందురేని "ప్రియశిష్యాలలితేకలావిధౌ" అనునది కాళిదాసుగ్రంథమునం దొక యధికవిశేషణము కలదు. ఇందువలన నాతనికాలమునందు స్త్రీలకు నృత్యగీతకలావిద్యలయందుఁ బరిశ్రమను కల దనియు నీవిశేషణము వ్యాససంహితయందు లేకపోవుటచే, కాళిదాసునికంటెఁ బురాతనమైన వ్యాసాదిఋషులకాలమున స్త్రీలకు నృత్యగీతాభ్యాసము చేయుటయం దుత్సాహము లేదనియు స్పష్టముగ బోధయగుచున్నది.

ముఖ్యముగ నింతవఱకుఁ జెప్పినదానిలో స్త్రీలకుఁ బతిసేవయు, గృహకృత్యమును గాకుండ నృత్యగీతాధ్యయనముకూడ నిత్యకర్తవ్యముగఁ జేర్పఁబడియున్నట్లు సంక్షేపముగఁ దెలిసిన ట్లాయెను. కాని దీనినిగూర్చి విశేషముగఁ దెలిసికోవలసినయెడల సంహితలను జేసినవా రేమి చెప్పి యుండిరో దానిని విశదముగఁ బర్యాలోచనముఁ జేసి చూడనోపు. అష్టాదశస్మృతులలోను కొన్నిస్మృతులు కేవలము సంకుచితములై యుండుటవలన వానియందు స్త్రీలనడవడులనుగూర్చి యేమియును జెప్పలేదు. ఉన్నవానిలో మనుసంహిత శ్రేష్ఠమైనదైనను దానియందు స్త్రీధర్మమునుగూర్చి చెప్పియుండలేదు. యాజ్ఞవల్క్యుఁడు

గృహస్థధర్మప్రకరణమునందు నారీధర్మమునుగూర్చి కొన్నివచనములనుమాత్రము చెప్పి యూరకుండెను. దక్ష, వ్యాస, విష్ణుస్మృతికర్తలు మాత్రము నారీధర్మమునుగూర్చి విపులముగ వ్రాసియుండిరి. దీనిలోను విష్ణుస్మృతియందు స్త్రీధర్మము బహువిస్తరముగ వ్రాయఁబడినది. ఈవిష్ణుస్మృతి యతిసరళముగ నతిసులభముగ రచింపఁబడినది. వచనములయర్థమున సందేహాస్పదమగు సంభవమే లేదు. దాయవిభాగగ్రంథకర్తయైన జీమూతవాహనుఁడు విష్ణుస్మృతివచనములనే యవలంబించి యవగాహమున కతిష్టముగ నుండు సపుత్రిధనాధికారమును గూర్చి సులభముగఁ దెలియునటు లొకయధ్యాయమును రచించినాఁడు. ఆకారణముచే ప్రకృతమున విష్ణుస్మృతివచనములనే యవలంబించి స్త్రీధర్మవిచారమును గూర్చి కొన్ని యంశములు దెలుపఁబడును. ఈయంశమును గూర్చి విష్ణుస్మృతియందు చెప్పినదేమనఁగా—

స్త్రీ పతితో నేకవ్రతచారిణి కావలెను.

ఈవిష్ణుస్మృతివచనానుసారముగఁ బతి యేయేకార్యముల నాచరించుటకు సంకల్పముఁ జేసికొనునో పత్నియు నాయాకార్యముల నెల్ల నాచరించు టుచిత మని విష్ణుస్మృతికి ప్రసిద్ధవ్యాఖ్యానకర్తయైన నందపండితుఁడు వ్యాఖ్యానముఁ జేసియున్నాఁడు.

అత్తమామలకును దేవతలకును సేవఁజేయవలెను.

అత్తమామల సేవ యనఁగా వారిపాదములకు నమస్కరించి సంతోషపఱచుటయే వారిసేవ. దేవతాశబ్దమునకు విష్ణు మున్నగు దేవత లని యర్థముకాదు. ఏల యనఁగా—స్త్రీ తనయిష్టానుసారముగ దేవతోపాసనమును జేయవచ్చు ననినచోఁ బైనిచెప్పిన వచనమునకు విరోధ మగును. అందువలన దేవతాశబ్దమునకు "సౌభాగ్యప్రదాత లగు లక్ష్మి మున్నగువా" రని యర్థము. విద్యవలన బ్రాహ్మణుల కెట్లు గౌరవమో, బలమువలన క్షత్రియుల కెట్లు ఖ్యాతియో, యదేరీతిగ సౌభాగ్యమువలననే నారీమణులకు యశస్సును శ్రేష్ఠత్వము నుండును. ఏస్త్రీలకు సౌభాగ్య ముండదో యాస్త్రీముఖదర్శనము చేయఁదగదు. భర్త ప్రేమతో నుండుటయే సౌభాగ్యశబ్దమున కర్థము. భర్తృవిశ్వాసమున కెవరు పాత్రి లగుదురో యాస్త్రీలే సౌభాగ్యవతు లనిపించుకొందురు.

అతిథిసేవ.

మనువు గృహస్థాశ్రమవాసులకు నిర్ణయించియున్న ప్రధానకర్తవ్యకార్యములలో నతిథిసేవ ముఖ్యమైనది. అతిథిసేవకు మనుష్యయజ్ఞ మనిపేరు. ఈయజ్ఞమువలన దేవతలు సంతుష్టు లగుదురు. కాని యితరకార్యావలంబనమువలన గృహస్థులైనవారు తానే స్వయముగ నతిథిసేవ నొనరింపఁజా

లరు. అందువలన నతిథిసేవను జేసినచో నది యల్పప్రశంసనీయము కానేరదు. పూర్వకాలమునందు గృహస్థులకాంతలు కేవల మతిథిసేవయందే నియుక్తలై యుండిరి. పాండవుల తల్లి యగు కుంతీదేవి బాల్యముననే యతిథిసేవ యొనర్చుటలో బహుకుతూహలము గలిగి యుండెను. ఒకదినమున మహర్షి దుర్వాసుఁడు వచ్చి వేఁడిపాయసమును భోజనము పెట్టవలె నని కుంతిని యాచింప నామె యత్యంతాధికవాత్సల్యము కలది యగుటచేఁ బాయసము వండి యుడుకుతోనున్న యాపాయసపాత్రమును కరతలమున నుంచుకొని యాఋషికి పాయసభోజనమును గావించెను. కరతలమందలి వేఁడిపాత్రమువలన నామెహస్తము కాలిపోవుచున్నను దానివలన నసంతుష్ట యగుట కాని సక్రోధ యగుటకాని కాలేదు. దుర్వాసఋషి యామె యతిథివాత్సల్యమును జూచి బహుళముగఁ బ్రశంసించి యామెకుఁ గావలసినవరములను దయచేసె నను నితిహాసము స్త్రీలకందఱకుఁ దెలియును.

గృహసామగ్రులను సరిగ నుంచుకొనవలయును. ఈవచనమున కాధారముగ కేశవవైజయంతీగ్రంథకారుఁడు శంఖస్మృతినుండి విశేషముగ వ్యాఖ్యానవచనముల నుదాహరించియున్నాఁడు. కాని భవాని చరణవంద్యోపాధ్యాయవిరచితమై యున్న శంఖసంహితయం దావచనమే కనఁబడుటలే దని చెప్పుటకు విచారపడవలసియున్నది. ఈవచనమున కర్థమేమం

దు లేని-ప్రాతఃకాలమున పాకపాత్రల నుపకరణములను శుద్ధి చేయుటయు, గృహాంగణము నూడ్చి రంగవల్లికలచే నలంకరించుటయు, నగ్నికార్యములకును దేవకార్యములకును నవసరమగుసామగ్రిని కూర్చుటయు, పతి శయ్యాతలమునుండి లేచుటకుఁ బూర్వమే తాను శయ్యను విడిచి పతి లేచినపిమ్మట నాతని శయ్యను దీసికొనిపోయి సరియైనస్థలమునం బదిలపఱుచుటయు, పాకకార్యకౌశలముచేఁ బరివారవర్గమునకు సంతసమొదఁ గూర్చి వారికి భోజనము పెట్టుటయు, నీమున్నగు కార్యములను జేయవలసిన దని యర్థము. ఇవి పూర్వాధ్యాయమున నుదాహరించిన వహ్నిపురాణ వచనములకు ముఖ్యార్థములై యున్నవి.

అముక్తహస్తతయు గుప్తభాండతయు.

అనఁగా క్లృప్తముగ వ్యయముచేయవలయును. మఱియు ధనమును గుప్తముగ రక్షింపనోపు. పూర్వాధ్యాయమున స్త్రీలకు ధనాధికారము మిగుల స్వల్పముగా నున్న దని చెప్పఁబడినను పతివలనసంపాదింపఁబడిన సమస్తధనమును సతిదే యగును. పతి సంపాదించిన ధనము నంతయు నామెయే భద్రపఱుపవలయును. ఆదాయవ్యయము లన్నియు నామెయే చూచుకొనఁదగినది. కాని, పతి సంపాదించిన ధనముపై తన కిట్టి స్వాతంత్ర్యమున్నను నాతనియాజ్ఞ లేనిదే యేవ్యయమును జేయరాదు. సకలఋషులు స్త్రీ యధికముగ వ్యయముచేసెడిదిగ నుండఁగూడ

దను ఖండితమయిన తాత్పర్యముతోడనే "వ్యయాచాముక్తహస్తయా" "వ్యయావివర్జితా" "వ్యయపరాఙ్ముఖీ" అనువచనములను సకలస్మృతులందును కంఠోక్తముగఁ జెప్పియుండిరి. ఆకారణమున స్త్రీ స్వేచ్ఛగ వ్యయపెట్టునది యైనచో నట్టియామెను పతియైనవాఁడు పరిత్యజించి మఱియొకతెను పెండ్లిచేసికొనవలయును. దీని కనుగుణముగనే విష్ణుపత్నియైన లక్ష్మీదేవికూడ నేస్త్రీ వ్యయకుంఠితయగునో తా నాస్త్రీగృహమున నివసించి యుందు నని చెప్పియున్నది. ఈకారణములచే స్త్రీలకు మితముగ వ్యయముచేయుట ప్రధానగుణముగఁ బరిగణింపఁబడినది. అందుచే నెవ రల్పాదాయముతో సంసారమును నిర్వహించుకొనవలసియున్నదో వారు మిక్కిలి మితముగ వ్యయముచేయుచుండుట కేవల మవశ్యమును బ్రయోజనకారియు నగు నని యంద ఱంగీకరింపఁదగినదే.

మంగళాచరణతత్పరయై యుండవలయును.

అనఁగా మంగళద్రవ్యములైన పసుపు కుంకుమాదికముల నెల్లపుడు ధరింయుండనోపు. వృద్ధసుమంగలులఁ జూచి నేర్చుకొనిన యాచారములనే యాచరించుచుండవలెను. గురుజనుల యాజ్ఞ లేనిదే పరగృహమునకుఁ బోఁగూడదు. ఎన్నికయైన యుడుపుల ధరింపకయ యన్యులగృహములకుఁ బోవరాదు. ఎప్పుడును వేగముగ నడువరాదు. వ్యావహారికులు, సన్న్యాసులు

వృద్ధులు, వైద్యులు—వీరితోఁదక్క మరియేపరపురుషునితోడను మాటాడఁగూడదు. నాభిప్రదేశము పరులకుఁ గనఁబడకుండునటుల శరీరమునిండుగ వస్త్రధారణముఁ జేసికొనవలయును. ఎప్పుడును వస్త్రవిహీనయై యుండరాదు. ఈవిధముగ శంఖస్మృతియందు వివరముగఁ జెప్పఁబడి యుండెను.

"భర్త విదేశమునకుఁ బోయినపుడు శరీరాలంకారమును జేసికొనఁగూడదు. పరుల గృహమునకుఁ బోరాదు" అను నీవచనములను గూర్చి యోగీశ్వరుఁ డగుయాజ్ఞవల్క్యుఁడు "భర్త విదేశమున నున్నపుడు స్త్రీ శరీరాలంకారముఁ జేసికొనరాదు. వివాహోత్సవాదికములకుఁ జూడఁబోరాదు. పరుల గృహములకుఁ బోరాదు. హాస్యాలాపములఁ జేయఁగూడదు" మున్నగునవి చెప్పియున్నాఁడు. మఱియు దీనినిగూర్చి మనువు "భర్త గృహకృత్యము నడచుటకుఁ దగినయేర్పాటులఁ జేయకయే విదేశమునకుఁ బోయినపుడు స్త్రీ తనకునేర్పుగల కార్యము లొనర్చి యందుమూలముగ లభించిన ద్రవ్యముతో సంసారము నడపవలయు" నని చెప్పియున్నాఁడు. దీనికి వ్యాఖ్యానకారుఁడు శంఖస్మృతినుండి విశేషముగ వచనములఁ దీసికొని యుదాహరించి యున్నాఁడు. గ్రంథబాహుళ్యమగు ననుభయముచే నావచనముల నన్నిటి నిందు చెప్పలేదు. పరగృహమనఁగా తలిదండ్రులు, అన్న, తనయత్తమామలు వీరిగృహములు తక్క తక్కినవారిగృహములు. పతి విదేశమునకుఁ బో

యినపుడు భార్య యేవిధముగ నుండవలసినది యనువంశమునుగూర్చి మహాకవి కాళిదాసప్రణీతమైన మేఘసందేశకావ్యమునందు చెప్పఁబడియున్నది. అందు పూర్వమందు దేవేంద్రుని యుద్యానవనపాలకుఁ డగునొక యక్షుఁడు నిజకార్యనిర్వహణమునం దశ్రద్ధఁ జూపినందున నింద్రునైరావత మావనమును చిందరవందరగ ధ్వంసము చేసెను. దీని నింద్రుఁడు కనుఁగొని కటకటంబడి యాయక్షుని శపించెను. అనంతర మాయక్షుఁ డాశాపవశమున నొకవత్సరపర్యంత మలకావతియం దుండవలను పడనందున నాతఁడు రామగిరి యనునాశ్రమంబునఁ బ్రవేశించి వర్షకాలపర్యంతము నిజపత్నీవిరహజన్యంబగు యాతన నేరీతిగ సహించుకొనియుండెనో దానిని పతిప్రాణమైన యక్షపత్ని పతివిరహకాలమం దేవిధముగ నుండెనో దానిని కాళిదాసు వర్ణించి యున్నాఁడు. ఆయక్షపత్ని పతివిరహకాలమున తజ్జన్యదుఃఖాతిశయమున నేకవేణీధరయై కేవలము బ్రహ్మచర్యవ్రతముచే నేరీతిగఁ గష్టమును సహించుకొని కాలయాపనమును జేసినదో చూచినచో దుఃఖమిశ్రిత మగు గరుణరసప్రవాహము ప్రవహింపకపోదు. యక్షుఁ డిట్లుండి తనసమాచారమును దనపత్నికిఁ దెలుపుచేయుటకై మేఘునితోడఁ దన కులకాంత యావిధముగ నుండు నని యామెగుఱుతులను దెలుపుచుండెను. అది యెట్లందు రేని—

శ్లో. ఆలోకే తే నిపతతి పురా సా బలివ్యాకులా వా, మత్సాదృ

శ్యం విరహితనువా భావగమ్యం లిఖంతీ, పృచ్ఛంతీవా
మధురవచసాం శారికాం పంజరస్థాం, కచ్చిద్భర్తుః స్మరసి
రసికే త్వంహి తస్య ప్రియేతి''

అర్థము॥ ‹‹ఓమేఘుఁడా? ఆనాప్రియకాంత నాయోగమనముకొఱకై దైవారాధనతత్పరమతియై యుండిన నుండును. లేక విరహమువలన నాశరీర మేవిధముగ కృశించియుండునో దానిని నిజహృదయమున భావించుకొని యావిధమగు నొకచిత్రమునైనను వ్రాయుచుండును. లేక పంజరస్థంబై మధురవచనములఁ బల్కెడు శారికతో ‹‹ఓసీ! శారికా! నీవాతని కత్యంతప్రేమాస్పదురాలవు. ఆతనిని స్మరించుచుంటివా?'' అని పలుకుచునైన నుండును. ఇట్టి యామెను నీవు కనుఁగొనుము''

అని తెలిపి మేఘునితోఁ దనవృత్తాంతమును చెప్పి పంపినటుల వర్ణింపఁబడెను. మరియు నాయకుపత్ని పతివిరహకాలమునఁ గొంతకాలము దేవతాపూజయం దాసక్తయయ్యెఁ బ్రతిదినమును నిజనాథుని యాగమన నిరీక్షణకు భంగపాటు వాటిల్లుటచేఁ గృశించియు, కొంతకాల మొక్కతెకు సరిపోవు శయ్యపై శయనించుచు విరహబాధ ననుభవించు చుండెను. ఆకారణమున స్త్రీలు భర్తవివాహకాలమున వ్రతశీలలై పతియాగమనమును నిరీక్షించు చుండవలయును. స్త్రీల కిచ్ఛానుసారముగ కార్యనిర్వాహ మొనర్చుటయం దధికారములేనందున మనువు స్త్రీ, బాలయైనను, యువతియైనను, వృద్ధయైనను, తనయిచ్ఛానుసారముగ నడువఁగూడదని చెప్పియున్నాఁడు. అందువలన నెప్పుడును స్త్రీలకు స్వాతంత్ర్యము పనికిరాదు. పతి పరలోకగతుఁడైన స్త్రీ సహగమనమైనను జేయవలెను. లేదా బ్రహ్మచర్యమును బూనినదైన నుండవలెనని చెప్పఁబడినది. కాశీఖండకారుఁడు బ్రహ్మచర్యవిషయమున నతికఠోరమైన విధులను విధించి యుండెను. అయినను కలియుగమున కుక్తమగు పరాశరస్మృతియందు సహగమనము బ్రహ్మచర్యము నుత్తమము లని చెప్పఁబడినను పతివిహీనలు పునరుద్వాహముఁ జేసికొనవచ్చు నని విధించెను. ఈవిధి నారసి ప్రకృతమున సుశిక్షితులైన సభ్యులు బాలికలకు బాల్యముననే శోచనీయమైన వైధవ్యము సంప్రాప్తమగునపుడు వారికి పునర్వివాహముఁ జేయుటకు మార్గ మేర్పఱచుచున్నారు.

విష్ణుస్మృతి ప్రాయశః వాక్యరూపముగ వ్రాయఁబడినది. అందందుఁ గొన్నిశ్లోకములుమాత్రము వ్రాయఁబడినవి. స్త్రీధర్మనిర్ణయవిషయమునఁ దుదకు మూఁడు శ్లోకము లుదాహృతములై యున్నవి.

‹‹నాస్తిస్త్రీణాంపృథగ్యజ్ఞోనవ్రతంనాప్యుపాసనం
పతింశుశ్రూషతేయేనతేనస్వర్గేమహీయతే
పత్యౌజీవతియాయోషిదుపవాసవ్రతంచరేత్
ఆయుస్సాహరతేపత్యుర్నరకంచైవగచ్ఛతి

మృతేభర్తరిసాధ్వీస్త్రీబ్రహ్మచర్యేవ్యవస్థితా
స్వయంగచ్ఛత్యపుత్రాపియథాతేబ్రహ్మచారిణః.

అర్థము—స్త్రీలకుఁ బతి శుశ్రూష తప్ప మఱియే యితరములగు వ్రతోపవాసయజ్ఞాదులు లేవు. పతిశుశ్రూష యే చాలును. దానివలననే యామెకు స్వర్గసుఖముండును. ఏ స్త్రీ పతిజీవంతినై యుండి యుపవాసవ్రతాదులను జేయునో యామె పతియాయువును హరించును. మఱియు నరకలోకము నఁ బ్రవేశించును. సాధుశీల యగురమణి పతి పరలోకప్రాప్తి నొందినపిమ్మట బ్రహ్మచర్యము నవలంబించినచో నిష్ఠాపరుఁ డగుబ్రహ్మచారివలెనే పుణ్యలోకము నొందును.

ఇదివఱకు విష్ణుస్మృతియం దుదాహృతములైన స్త్రీధర్మముల నన్నిటిని విశదముగఁ జెప్పుటయే కాక దక్షస్మృతి మఱియుఁ గొన్నియితరస్మృతులు తక్క మిగిలిన సకలస్మృతుల ను సమాలోచనముఁ జేసినట్లాయెను. దక్షసంహితయందు స్త్రీల కర్తవ్యమును నిర్ణయించి యుండలేదు. వారెట్లు ప్రశంసనీయలగుదు రను నంశముమాత్రము చెప్పఁబడినది. వ్యాససంహిత విష్ణుసంహితకంటె బాహుళ్యముగ లేకపోయిన నందు విష్ణుస్మృతికంటె నధికముగ స్త్రీలప్రవర్తనాంశము వర్ణింపఁబడినది. ఈరెండుస్మృతులవచనములనుగూర్చి ప్రస్తావించి యీయధ్యాయమునుం బూరింతుము. ఇదివఱకు కాత్యాయనస్మృతిని గూర్చి చెప్పియుండలేదు. కాత్యాయనస్మృతియు నితరస

కలస్మృతులయర్థమును బరిష్కారముగఁ దెలుపుచునేయును. ఇతరస్మృతులందున్న యస్పష్టార్థములనుకాత్యాయనుఁడు తన స్మృతియందు స్పష్టపఱిచియున్నాఁడు. ఇతరస్మృతులందు లేని యంశములుకూడ కాత్యాయనస్మృతియందు కానఁబడును. కాత్యాయనుఁడు స్త్రీలకు కర్తవ్యకార్యములందు పతి విదేశమునకుఁబోయియున్నపు డాతనిధార్యాగ్ని సంరక్షించుకొనుచు నుండవలసినది ప్రధానకార్య మని చెప్పుటయే గాక యగ్నిసంరక్షణఁ జేయుటవలన స్త్రీలకు సౌభాగ్య మభివృద్ధి నొందు నని చెప్పియున్నాఁడు. మఱియు ప్రాతఃకాలమున నెవరు సౌభాగ్యవతులముఖసందర్శనముఁ జేయుదురో వారి కాదివస మంత యు మంగళప్రద మగు ననియు దుర్భాగ్యముఖాలోకనమును జేసిన కలహము మున్నగు నవి సంభవించు ననియుఁ జెప్పియున్నాఁడు. ష్ణుసంహితాంత్యభాగమున శ్రీమన్నారాయణుఁడు లక్ష్మీదేవితో "హేలక్ష్మీ! నీ వేయేస్థలముల నేయేస్త్రీలగృహములనుం డుట కిష్టపడుదువు" అని యడుగ లక్ష్మీదేవియు

"శ్లోకము. నారీషునిత్యం సువిభూషితాసు పతివ్రతాసు ప్రియవాదినీషు, అముక్తహస్తాసు, సుతాన్వితాసు, సుగుప్తభాండాసు, బలిప్రియాసు, సమ్మృష్టవేశ్మాసు జితేంద్రియాసు, బలివ్యపేతాసు, విలోలుపాసు, ధర్మవ్యపేతాసు,దయాన్వితాసు,స్థితాసదాహం మధుసూదనేతి॥

అర్థము —ఉత్తమభూషణాలంకృతలై, పతివ్రతలై,

ప్రియవాదినియై, వ్యయకుంఠితయై, సుతాన్వితయై, ద్రవ్యసంచయశీలయై, దేవతారాధనాసక్తయై, గృహమును యథాయోగ్యముగ నుంచుకొనుటయందుఁ గుతూహలము కలదియై, జితేంద్రియయై, కలహవిరహితయై, విలాసయుక్తయై, ధర్మకార్యతత్పరమతియై, దయాశీలయై యుండుస్త్రీగృహమున నేను వాసముచేయుదును. హే మధుసూదన! నీయందు నాకెట్టివిశ్వాసమో యట్టిసద్గుణశీలయగు నారియందును నాకట్టివిశ్వాస ముండును" అని చెప్పినది. ఈలక్ష్మీవాక్యముస్త్రీలప్రవర్తనయందలి కొండొకసుందరతరచిత్రమై యున్నది.

మొదటఁజెప్పినప్రకారము స్త్రీలకుఁగర్తవ్యమై పరియోజనకరమై యుండుకార్యపరంపర నెల్ల నిర్వహించుకొనుచు కలహకారిణిగాక పుత్రవతియు, జితేంద్రియయు, సుశీలయు నై యున్నయెడల లక్ష్మీదేవి యనిశ మట్టినారీగృహమునఁ గాపురముఁజేయుచు నుండును. వాస్తవముగ నతిప్రాచీనకాలమున ననఁగా మనువు యాజ్ఞవల్క్య మొదలగుఋషిశ్రేష్ఠులు స్మృతుల నురచియించినకాలమున స్త్రీలయుత్తమప్రవర్తనమత్యుచ్చస్థానమలంకరించి యుండెను. ఈఋషిపుంగవులుకూడ నాకాలపునారీమణుల ప్రవర్తనమును జూచియే స్మృతులను వ్రాసియుందురు. మఱియు వారు స్త్రీచారిత్ర మెంతవఱకు పరమోచ్చస్థితి నొంద సాధ్యమగునో దానియథార్థచిత్రమును పూర్ణముగ వ్రాసియుండిరి. పౌరాణికులుమాత్రము నిజముగ

నట్టిదృష్టి నిడక యత్యంతకఠోరము లైననియమములను బ్రచురముఁ జేసి యున్నారు. వ్యాససంహితయందు మఱియొక యుత్కృష్టమైన స్త్రీచారిత్రవివరణమును జూడనగును. అదేమందురేని;—

"తండ్రి, తండ్రి తండ్రి, అన్న, తమ్ముఁడు, పితృవ్యుఁడు, జ్ఞాతి, తల్లి—వీరు క్రమముగ నొకరు లేనపు డొకరు, వయసు, విద్య, వంశము— వీనియందు లోపములేనివరునకుఁ గన్యాప్రదానముఁ జేయవచ్చును. వీరెవరును లేనియెడల కన్యయే స్వయంవరము చేసికొనవచ్చును. ఆదికాలమున నీశ్వరుఁడు తనదేహమును రెండుభాగములుగఁ జేసి వానిలో నొకభాగముచేఁ బత్నిని మఱియొకభాగముచేఁ బతిని నుత్పత్తిచేసినటుల వేదమునందు వచింపఁబడినది. పురుషుఁడు వివాహమగువఱ కర్ధదేహియని చెప్పఁబడును. శ్రుతియం దర్ధదేహము పుట్టుట లేకపోయినను నుండునటుల చేయఁబడవచ్చు నని చెప్పఁబడినది. వివాహితుఁడైన పిమ్మట పురుషుఁడు గృహనిర్మాణములఁ గావించుకొని యగ్నిహోత్రముఁ జేయుచు భార్యతో నందు వాసము చేయవలెను. తనస్వంతద్రవ్యముతో జీవనయాత్రను గడపుకొనుచు భార్యాగ్నిపోషుడఁ జూచుకొనుచుండవలయును. ధర్మార్థకామంబులను త్రివర్గలాభముకొఱకు స్త్రీపురుషు లిరువురు నేకమనస్కులై యొకేవిధమగు నియమముల నాచరించుచుండవలెను. స్త్రీల కీత్రివర్గసాధనమునకై మార్గాంతరములేదు. శాస్త్ర

మునందు విధింపఁబడినభావార్థములను సంగ్రహించి సూక్ష్మముగఁ జూచినను వారికి స్వాంతత్ర్య మొసగినటులు గానఁబడదు. స్త్రీ పతికంటె ముందుగ శయ్యనుండి లేచి తనదేహము శుద్ధిఁజేసికొని పతి లేచినపిమ్మట నాతనిశయనమును భద్రపఱుపవలెను. అగ్నిశాల, పాకగృహము, ముంగిలివాకిలి మున్నగునవి శుద్ధి చేసికొనవలెను. పిమ్మట నగ్నిసామగ్రిని జూచుకొనవలయును. ఈవిధముగఁ బ్రాతఃకాలకృత్యములను నెఱవేర్చి గురుజనులకునమస్కరించి వారొసఁగువస్త్రాలంకారములను ధరించుకొని మనోవాక్కాయములచేఁ బతిసేవాతత్పరయైయుండనోపు. ఛాయరీతిగఁ బతి ననుసరింపవలయును. పతికి హితమైనకార్యములఁ జేయుటయం దాతని స్నేహితురాలివలెను, ఆతఁడాజ్ఞాపించిన కార్యములను నెఱవేర్చుటలో దాసివలెను, తత్పరయై యుండవలయును. ఈరీతి సకలకార్యములైనపిమ్మట వంటఁజేసి పతికి నితరులకును భోజనము పెట్టి పిమ్మటఁ దాను భుజించియనంతరము మిగిలిన కాలములలో నాదాయవ్యయములను లెక్క చూచుకొనవలయును. ఈయాచరణము ప్రత్యహము జరుగఁదగినదే. సాయంకాలమైన పిమ్మటఁ బతికిఁ జక్కఁగ భోజనాదికములను గావించి తా నాహారమును భుజించి గృహకార్యములను యథారీతిగఁ జూచుకొనుచు మృదుశయ్యను సిద్ధపఱిచి పతి శయనించినపిమ్మట నాతని సామీప్యమున నాతనినే మనంబునధ్యానముఁజేసికొనుచుఁ దానుగూడ శయనింపవలయును" అని యీ

రీతిగ ననేకముగ స్త్రీలనిత్యకృత్యములఁగూర్చి చెప్పఁబడిన యీ వచనము లితర స్మృతులవచనములతో విశేషముగ భేదించి యుండవు.

ఈవిధమగు నియామకములను జేసినపిమ్మట వ్యాస సంహితయందు స్త్రీలకు ప్రయోజనకరములైన కొన్నియంశములు వ్రాయఁబడినవి—"స్త్రీయజాగరూకయయి యుండరాదు. తనకై దేనిని జింతింపఁగూడదు. జితేంద్రియయయి యుండుటకు యత్నశీలయయి యుండవలెను. ఎప్పుడును బిగ్గఱగ మాటాడరాదు. మితభాషిణియయి యుండనోపు. నిజనాథునియెడ పరుషవచనములుకాని, యప్రియవచనములు కాని పలుకుట యత్యంతము దూష్య మగును. ఎవరితోడను వివాదము కూడదు. ధర్మార్థవిరోధమగుకార్యమును జేయరాదు. సాధుశీలయగు స్త్రీకి నున్మాదము, ప్రమాదము, కోపము, ఈర్ష్య, వంచనము, అభిమానము, ఖలత, హింస, విద్వేషము, అహంకారము, ధూర్తత, నాస్తికత, సాహసము, చౌర్యము, దంభము, మున్నగునెట్టిదుర్గుణములు నుండఁగూడదు. వీనినెల్లఁ బరిత్యాగముఁజేసి త్రికరణశుద్ధిగఁ బతిసేవాతత్పరయయి యున్నచో నిహమున యశస్సును, పరమునఁ బతితోడ బ్రహ్మ, సాలోక్య, సామీప్య, సారూప్యానందములు నుండు" నని చెప్పఁబడియున్నది.

వ్యాససంహితనుండి యుదాహరింపఁబడినయీపరిపూర్ణ

సుందరవచనములకంటె నధికముగఁ జెప్పవలసినది లేదు. వీని
ని జదివినచో స్మృతికర్తలు స్త్రీల నడవడులవిషయమున నెట్టి
యున్నతిని భావించియుండినదియు స్పష్టముగ హృదయంగమ
ము గావచ్చును. ఈయుక్తగుణవిశిష్టలైన స్త్రీ లిప్పుడతివిరళ
లై యున్నను పూర్వము భరతఖండమున ననేక లుండుటయేగా
క యిప్పుడు నట్టివారిని జూడవచ్చును. ఈకాలపుఁగొందఱుశ్రే
ష్ఠమానవులు విద్యావంతులనిపించుకొనువారు, మనదేశపుస్త్రీ
లకు విద్యాశిక్షానియమములు లేకపోవుటచేత ప్రస్తుతకాల
మునకూడ కేవలము నీచస్త్రీలు చేసెడు కార్యములఁజేయుచు
కలహకారిణులై కాలయాపనమును గావించుచున్నా రని తెలి
సికొని యున్నారు. అయినను వారు వ్యాససంహితను జదువ
వలసిన యావశ్యకము కలదు. దానిని జదివినచోఁ బూర్వము
న స్త్రీలు కేవలము హీనవృత్తినే యవలంబించి యుండలేదని
యు, సంసారాదాయవ్యయముల నెల్లఁ జూచికొనుచుండి రని
యుఁ దెలిసికొందురు. పూర్వగ్రంథములను జూడకయె ‘దివాను
గిరీ’,మాటలను మాటాడిన నేమిప్రయోజనము? వ్యాససంహితవ
చనములఁజూచినచోఁ బురాతనస్త్రీలుదాస్యవృత్తి మొదల్కొని
దివానుగిరిపర్యంతము గృహకృత్యములం దధికారమునుజెల్లించు
చుండిరని స్పష్టముగఁదెలియవచ్చును. స్త్రీలీవిధముగ కార్యము
లఁజేసినచోఁ బురుషునకు మఱి యేకార్యములు మిగిలియుండు
నోచక్కఁగా యోచింపవలెను. స్త్రీలబుద్ధి యెంతవఱకభివృద్ధిని

బొందియున్నదియుఁ దెలిసికొనుటకు స్మృతులలోఁ గొన్నిప్ర
మాణవచనములు దొరకఁగలవు. వ్యాసులు స్త్రీలు నాస్తికలు
కాఁగూడ దని స్పష్టముగఁ జెప్పియున్నాఁడు. మఱియొక షి
స్త్రీలు హేతువాదమునందు శిక్షితలు కాఁగూడదని చెప్పియు
న్నాఁడు. హేతువాదము సలుపుటను దప్పించునభిలాష వా
డముటచేతను,నాస్తికతను నిందించి యుండుటచేతను బూర్వకా
లమునందు స్త్రీలు హేతువాద మాడుటయందు శిక్షిత లగు
చుండి రనియు,నతికష్టం బగునీశ్వరతత్త్వనిరూపణవిషయమును
గూర్చి యప్పుడప్పు డాలోచించుచుండి రనియు, స్పష్టముగ బో
ధ యగుచున్నది. దక్షసంహితయందు స్వల్పమైనను స్త్రీల క
ర్తవ్యకార్యములఁగూర్చిగాని,వారికుండవలసినగుణాగుణములఁ
గూర్చిగాని నిర్ణయముఁజేసియుండలేదు. అయినను ప్రధానగు
ణప్రశంసమాత్రము చేయఁబడినది. అది యేమనఁగా—భార్య
యగునామె తనభర్తమనసుఁ దెలిసికొని నడుచుకొనునదియైయా
తని కనుకూలవర్తినియై యున్నయెడల గృహస్థాశ్రమముకంటె
సుఖమైనది మఱి యేదియుఁ గాదు. మఱియు స్త్రీమూలకము
గనే ధర్మార్థకామము లనెడుత్రివర్గఫలప్రాప్తి యగును.పతి స్నే
హవశుఁడై స్త్రీ యాతనికి వ్యతిరేకముగ నడుచుకొనుచుండుట
ను జూచియు దానిని దప్పింపక స్వేచ్ఛానుసారముగఁబ్రవర్తిం
చుచున్నను జూచి యూరకున్నయెడల నుపేక్షచేయఁబడినవ్యా
ధివలెనే తుదకు బహుకష్టములకుఁ గారణ మగును. ”అని చె

ప్పఁబడినది. స్త్రీలకుఁ బురుషులకు వలెనే విద్య నేర్పవలె నని మనుస్మృతి విధించుచున్నది. అంతియే గాక వారిని విద్యావ్యాసంగమునఁ దాడనము చేయవచ్చు ననియు శంఖస్మృతియందు చెప్పఁబడి యున్నది. ఏమందురేని—

శ్లో. లాలనీయా సదా భార్యా తాడనీయా తథైవచ
లాలితా తాడితాచైవ స్త్రీ శ్రీర్భవతి నాన్యథా.

మఱియు నిందుల కనుసారముగ దక్షుఁడు మొదటినుండియు స్త్రీల నాజ్ఞలలో నుంచవలయు నని చెప్పి యున్నాఁడు. దక్షవచనము లెవ్వి యనఁగ—అనుకూలకారిణియుఁ, మితభాషిణియు, దక్షయు, సాధుశీలయు, పతిపరాయణయు, జితేంద్రియయు, నైయుండు స్త్రీ కేవలము దేవతాస్వరూపయే కాని మానవస్వరూప కాదు. ఎవరికి భార్య యనుకూలకారిణి యగునో యాతని కిందే స్వర్గము. స్వర్గమందుఁగూడ నిట్టి సుఖము లభించుట దుర్లభము. అయినను బతిపత్న్యు లైకమత్యాభావులై పరస్పరానురక్తివిహీనులై యున్న యెడల నంతకంటె నరకబాధ మఱి యొకటి యుండదు. గృహముఁ గట్టియందు వాసము చేయవలయు ననుట సుఖముకొఱకే. ఆసుఖమునకు భార్యయే మూలకారణము. అందువలన భార్య తెలివికలదియు విధేయత కలదియు, భర్తృవశానువర్తినియు నైయుండుట త్యావశ్యకమై యున్నది. స్త్రీ యెప్పుడును భిన్నురాలై యుండఁగూడదు. పతితాత్పర్యమునకు భిన్నముగనుండునది కాఁ

గూడదు. అట్లయినయెడల దానికంటె దుఃఖతమమైన పదార్థము మఱి యొకటి లేదు. ప్రసిద్ధమైన జలగ మనుజునిరక్తము నుమాత్రము పీల్చును. దుష్టయగు కాంతయో, పురుషునివిత్తము—బలము—మాంసము—వీర్యము—సుఖము—మున్నగునవియెల్లఁ బీల్చి పిప్పి చేసి విడుచును. ఇట్టిదురాచారముగల స్త్రీ తనబాల్యమునందును, యౌవనమునందును సంశయాస్పదమైనప్రవర్తనముఁ గలిగియుఁ, బతికి విముఖయయ్యు నంతట యే గాక పతి యనినఁ దృణప్రాయముగఁ జూచును. అనుకూలయు, మితభాషిణియు, పతివ్రతయు, సగురమణీశిరోమణి గృహమునకు లక్ష్మీస్వరూప యగును. ఎవతె నిత్యము హృష్టచిత్తయై కాలానుయోగ్యముగ నిజేశ్వరునకుఁ బ్రీతికరమైన కార్యము నర్చుటయం దాసక్తయై యుండునో యామెయే భార్య. మిగిలినవారందఱు జారిణు లనిపించుకొందురు.

రెండుమూఁడధ్యాయముల సంక్షిప్తార్థము.

ఇంతవఱకు స్మృత్యుక్తమైన స్త్రీధర్మమునుగూర్చిసమాలోచనముఁజేసితిమి. దీనినంతయుఁ జదివినచోఁ బూర్వకాలపు స్త్రీలసామాజికావస్థ యేరీతిగ నున్నదో, యేయేగుణములున్న శ్లాఘనీయ లగుదురో యది స్వల్పముగఁ దెలియవచ్చును.

తండ్రి కిష్టమున్నవరునకుఁ గన్యాప్రదానముఁ జేయుటకధికారమున్నను శాస్త్రోక్తప్రకారముగ గుణశాలియైనవరునకే కన్యాప్రదానముఁజేయవలయును. అట్లు సరియైనవరునకుఁగన్యాప్రదానముఁ జేయనియెడల నిహమందపకీర్తియుఁ, బరమందు దుర్గతియుఁ గలుగును. భర్త తనయిచ్చవచ్చినటుల వివాహితయగునామెను విడిచి మరల వివాహము చేసికొనఁగూడదు. స్త్రీలు కేవలము దాసకృత్యభారమునుమాత్రము వహింపఁదగినవారు కారు. గృహస్థుని సంసారాదాయవ్యయములచింతయు ధనసంచయమును సమకూర్చుటయు, మొదలగు ననేకకార్యభారములుకూడ స్త్రీలు వహింపఁదగినవారు. పతి దేశాంతరసంచారము పోయినపు డాతని ధార్యాగ్నిని సంరక్షించుభారము స్త్రీలయధీనమున నున్నది. స్త్రీలకు స్వాతంత్ర్యము చాలవఱకుఁ దగ్గింపఁబడి యున్నను వారియిచ్ఛామతముగ సమాజములు మున్నగువానికిఁ బోయి వచ్చుటకు శక్తలై యుండిరి. సర్వవిధములచేతను స్త్రీలకు దాయాధికారము లేకపోయినను వారి

నిజధనమును పురుషులు బలాత్కారముచేతఁగాని మోసముచేతఁ గాని తీసికొనుటకు శక్తిమంతులు కారు. ఒకవేళ పురుషులు స్త్రీలనిజధనమును బలాత్కారముగఁ గాని చమత్కారమునఁ గాని తీసికొనినచో చోరులవలెనే శిక్షకుఁ బాత్రు లగుదురు. పతి తనభార్యనిజధన మపహరించి యన్యస్త్రీయందాసక్తుఁడైనచో రాజాతనివలన నామె కామెనిజధనమును సరియగు వృద్ధ్యంశతోఁగూడ నిప్పింపవలయును. బహువివాహములు కూడ వని శాస్త్రమం దెచ్చటను నిషేధము చెప్పకపోయినను, అత్యంతము వానిని నిందించుటయే బహువివాహములు చేసికొనఁగూడదని చెప్పుటయం దుద్దేశమై యున్నది. రామాయణ మయోధ్యకాండయందు బహువివాహుని దూషించియున్నటులొక భాగమున నుల్లిఖితమై యున్నది. కాళికాపురాణమున చంద్రునకుఁ బ్రాప్తమైన రాజయక్ష్మరోగము బహువివాహములవలనఁగలిగిన పాపమునకుఁ బ్రతిఫలమని చెప్పఁబడియున్నది. ధ్రువోపాఖ్యానమున బహువివాహములు చేసికొనుటవలన వచ్చెడుదోషము స్పష్టముగఁ దెలియవచ్చును. వితంతువివాహము కలియుగమునకు మాత్రము చెప్పఁబడియున్నది. అన్యయుగములకు బ్రహ్మచర్యము మున్నగునవి చెప్పఁబడినవి. పౌరాణికులు, ఋషులు, స్మృతివ్యాఖ్యకారులుగూడ స్త్రీలకు చెప్పిన కఠోరవ్రతమును స్మృతికర్తలెవ్వరును జెప్పియుండలేదు. స్త్రీలకు నిష్ఠురవ్రతము విధించిన మనుసంహి

తియందుగూడ నట్టి కఠోరనియమములను జెప్పలేదు. స్త్రీలు చదువను వ్రాయను నేర్చుకొనియుండి రని యనేకస్థలములఁ జెప్పఁబడియుండుట చూడనగును. శాస్త్రమునందు సర్వత్ర స్త్రీయెడ సద్వృత్తితో నుండవలయునని వక్కాణింపఁబడినది. అందువలన వారివిషయమున నసద్వృత్తితో నెవరు నడచుకొందురో వారిగృహమున లక్ష్మి నెలకొనియుండదు. అనేకజాతులందు నింద్రియసుఖమునకై వివాహమాడునటు లార్యులయందు మాత్రము కాదు. ఆర్యులు వివాహమును సంతానలాభమునకై చేసికొందురు. కొందఱు నైష్ఠికబ్రహ్మచారులు వివాహము లేకయే యుండిన నుండవచ్చును. అయిన నగస్త్యోపాఖ్యానమును, జరత్కారోపాఖ్యానమును జూచినయెడల పితృవంశసంరక్షణకొఱకు వివాహముఁ జేసికొనునటులు దెలియ నగును.

స్మృతిసమ్మతనారీచరిత్రోత్కర్ష

స్త్రీ తనపతితోఁ దక్క పరపురుషునితో సహవాసముఁ జేయఁగూడదు. అట్లేదేనఁ జేసినచో నిహమందు దురంతమై నశిక్షయు, పరమందు నరకమును ప్రాప్తించును. స్త్రీ తనపతిని దైవముగ గ్రహించి గృహకార్యములందు నతిథిసత్కారములందును దేవపూజయందు నాసక్తయై యుండవలయును. పతి పతితుఁడైనను ఘాతుకుఁడైనను మరల వివాహముఁ జేసికొనఁదగిన విధి యున్నను నది కలియుగమునకుఁ జెప్పఁబడినది. ఇత

రయుగములందు పతి పతితుఁడైనను, కుష్ఠరోగియైనను నతనిని విడిచి మఱియొకని వివాహమాడినచోఁ గుక్కజన్మము వచ్చునని చెప్పఁబడినది. ఆకారణమున సాంఘికనియమములను గాపాడుకొనుచు స్త్రీ సరళస్వభావము గలిగియు, దయాళుత్వము గలిగియు, గురుజనులయెడ భక్తిపరత గలిగియు, పుత్రాదులయందు స్నేహవాత్సల్యము గలిగియు, మఱియుఁ బతిపరాయణయై యుండినచో నామె స్త్రీలలోఁ బూజనీయురాలుగఁ బరిగణింపఁబడును. హేతువాదమును నాస్తికవాదమును స్త్రీకర్హమైనవి కావు. ఎప్పుడు నీశ్వరపరాయణయై యుండవలెను. తర్కమాడుటయందుఁ బ్రవృత్తురాలై యుండఁ గూడదు. మతవిషయమున హేతువాదముఁ జేయువారితోడను, స్వధర్మపరిత్యాగముఁ జేసి సన్న్యాసధర్మముల నవలంబించినవారితోడ నెప్పుడును స్నేహముఁ జేయఁగూడదు. అట్టివారిని సర్వవిధములఁ బరిత్యజింపవలయును. స్త్రీ సాహసకార్యములు చేయఁ బ్రవృత్తురాలై యుండరాదు. పతి పుత్రులను విడిచి స్వతంత్రముగ నుండఁ బ్రయత్నింపరాదు.

స్త్రీ లభిమానమును, కార్యములయం దుదాసీనభావమును నీర్ష్యాదికములను బరిత్యజించినయెడల జగత్తునందు మాననీయులగుదురు. వంచన, హింస, అహంకారము, మున్నగునవి యవశ్యముగఁ బరిత్యజింపఁదగినవి. ఇతరుల దుఃఖమును జూచి వ్యసనపడుట, యన్యులమానసం బారసి నడచుకొనుట స్త్రీల

కు ముఖ్యమైన గుణములు. సకలపదార్థములను బరిష్కారముగ నుంచుకొనువారిని ప్రాచీనఋషులు బహుళముగ శ్లాఘించి యుండిరి. ఋషిపత్నులు తమదేహమును, గృహద్వారమును, పాత్రలను మిగులఁ బరిశుద్ధముగ నుంచుకొనుచుండిరి. అశుచిగను, అపరిష్కారముగ నుండుగృహమున లక్ష్మి ప్రవేశింప నొల్లదని తెలిసికొనిరి. స్త్రీలలంకారప్రియ లని ఋషులు గ్రహించియున్న కారణముననే తండ్రి, తల్లి, భర్త మున్నగువారు స్త్రీల కలంకారముల నొసఁగవలయు నని చెప్పియున్నారు. అయినను స్త్రీలు తమ సొంతముకొఱకెట్టి వ్యయమును జేయరాదు. మితవ్యయము వారికిఁ బ్రధానగుణములలో నొకటి యని యనేకస్థలముల నియమముగఁ జెప్పఁబడినది. ధర్మవిషయమున విష్ణుసూత్రానుసారముగఁ బతిపత్నులైకమత్యముతో నుండవలెను. ఇతరాంశములలో నెట్లు స్త్రీలకు స్వాతంత్ర్యములేదో యావిధముగనే ధర్మమందును వారికి స్వాతంత్ర్యములేదు. పూర్వఋషులందఱేరీతిగ భర్తృవిశ్వాసమే స్త్రీలకు సౌభాగ్యమని చెప్పియుండిరో యదేవిధముగ లజ్జాశీలలై, గృహకార్యతత్పరలై, పతిపరాయణలై యుండుస్త్రీని పత్నిగఁ బడయు టల్పభాగ్యము కాదని చెప్పిరి. స్త్రీ వశవర్తినియై సకలమునకు బాధ్యత వహించినయెడల నిహమునకును బరమునకును భేద మెక్కడ నుండును? ప్రాచీన ఋషులు స్త్రీలను సత్స్వభావము నేర్పుటకై స్వల్పముగ తాడనముఁ జేయవచ్చు

నని చెప్పినను మనువు సద్వ్యవహారముచే స్త్రీలు తమకార్యములం దాసక్తలై యుండనియెడల బలాత్కారముగనైన నీతిని గఱప వచ్చునని చెప్పియున్నాఁడు. మనోవాక్కాయములచేఁ బరిశుద్ధమైన రమణి ఛాయానుసారముగఁ బతి ననుసరించి యుండును. పతిహితకార్యనిర్వహణమునందు స్నేహసహితయై యాజ్ఞాపాలనమందు దాసియై యుండనోపు. కొందఱు మనస్త్రీలకుఁ గలహమాడుటయే సామాన్యకార్యముగ నున్నదని చెప్పుచున్నారు. కాని యిది కేవల మన్యాయ మని శాస్త్రములవలనఁ దెలియఁగలదు. ఎందువల్ల ననఁగా—కలహమాడకుండుట ప్రశంసనీయమని శాస్త్రము లుద్ఘోషించుచున్నవి. ప్రియవాదినియు, కలహశూన్యయు, నగురమణియే లక్ష్మికి వాసస్థానమై యుండును. శ్రీమన్నారాయణుఁడు “అస్థిభిరస్థీని మాంసైర్మాంసాని” అను శ్రుత్యనుసారముగఁ దనదేహమును రెండుభాగములు చేసి యందొకభాగమునఁ బురుషుని సృష్టించెను. వివాహానంతర మాశరీరములు రెండు నేకమగును. పతియొనరించిన సుకృతముమూలముననే సతికి మోక్షప్రాప్తియగును. ఉక్తగుణవిశిష్ట యగుస్త్రీ తనపతి నపారమైన నరకబాధనుండి యుద్ధరించి స్వర్గసుఖము ననుభవింపఁజేయును.

పోలిక.

మొదటియధ్యాయమున వర్ణింపఁబడిన నారీచరిత్రోత్కృష్టతతో స్మృతికర్తలు వ్రాసిన నారీచరిత్రమును బోల్చి

చూచినయెడల నారెంటికి నేయంశమందును భేదము కనంబడదు. స్నేహప్రవృత్తియందు వ్యాసులు విలక్షణదృష్టి నిడి యుండెను. దయ, పితృభక్తి, పతిభక్తి, అపత్యస్నేహము, ననునివి యెంతయధికముగ నుండిన నంత వారిచరిత్ర ముత్కృష్టమై యుండును. స్త్రీలబుద్ధివృత్త్యున్నతినిగూర్చి ఋషు లేవిధమున నుదమయసమ్మతినిగనుపఱపలేదు. సంసారాదాయవ్యయముల నెల్ల వారి కొప్పగించి యున్నారు. ఈవిధముగఁ బ్రాయశః వారికిఁ గర్తవ్యకార్యమును నిర్దేశించుటలోఁ గర్మక్షమతనే విశేషముగఁ జెప్పియున్నారు. ధర్మవిచారమునమాత్రము స్త్రీలు తమమనస్సువచ్చినటుల నడువఁగూడదు. అందువలన ధర్మనిష్ఠ కొఱ కనేకలగుయూరోపియను స్త్రీలు ప్రవర్తించుచున్నటుల మనస్త్రీలు ప్రవర్తించుటలేదు. ''జాన్ హవార్డ్" అను నాతని భార్య తనభర్తతోఁ గలిసి దేశసంచారము సలిపి యెట్లు పరులహితవ్రతమునఁ దనజీవమానము నెల్ల వినియోగించెనో యంతటిరమణి మనవారిలో నిపుడెవరును గానరాదు. మఱియు మనదేశపుస్త్రీ లెవరును స్వయంరాజ్యపాలనమునుజేయలేదు.

నాల్గవయధ్యాయము.

—:o:—

మూఁడవయధ్యాయప్రథమభాగమున స్త్రీలు ద్వివిధశ్రేణులుగ విభాగింపఁబడి యున్నారు. అందెవరు మోసమునకుఁ లోఁబడక కర్తవ్యకర్మమును నిర్వహించిరో వారిచారిత్రమునుగూర్చి యీయధ్యాయమునను, ఎవరు నానావిధములగు మోసములకుఁ జిక్కియుఁ దమకర్తవ్యకార్యముల నణుమాత్రము నశ్రద్ధచేయక నిర్వహించిరో వారిచారిత్రమును మఱియొకయధ్యాయమునందును వివరించెదము. ఈయుభయతరగతులవారును సర్వదా ప్రధానశ్రేణిలోనివారై యున్నారు.

తృతీయాధ్యాయాంత్యభాగమున స్త్రీలవడవడి యేరీతిగ నున్న నది శ్రేష్ఠం బగు ననువిషయంబునుగూర్చి సూచింపఁబడినది యంతయు స్మృతులనుండి ముఖ్యముగా సంగ్రహింపఁబడినది. ఇపుడు తాదృశగుణయుక్త లగునారీమణులయుదాహరణముల నిచ్చి, వారెవరో విశదముగాఁ దెలియఁబఱుపవలసినయావశ్యకత మున్నది. స్మృతులయం దుదాహరణస్వరూపముగ నేరమణిపేరును జెప్పఁబడలేదు. ఆకారణమునఁ బ్రాచీనమహాకావ్యమైన రామాయణమునుండియుఁ బ్రాచీనేతిహాస మగుమహాభారతమునుండియు నింకను బురాణములనుండియు నుదాహరణములను సంగ్రహింపవలసియున్నది.

రామాయణమహాభారతము లతిప్రాచీనగ్రంథములు. మహాకావ్యకర్తయైన మహర్షి వాల్మీకి, మహాభారతకర్తయైన వేదవ్యాసులు—స్మృతికర్తయైన పరాశరుఁడు, అత్రి మున్నగు మహర్షిపుంగవులును సమకాలమున నున్నవారై యున్నారు. ఆకారణమున వాల్మీకి, వేదవ్యాసమహర్షుల గ్రంథములయందు స్మృతిసమ్మతములైన యుత్తమనారుల యుదాహరణము లుదాహరింపఁబడి యున్నవి. పురాణములు స్మృతికర్తలకుఁ జాల కాలమునకుఁ బిమ్మట రచియింపఁబడినవి. పురాణరచనకాలమునం దార్యులకు స్మృతిరచనకాలమునందున్నటుల శ్లాఘనీయములైన నడవడులు లేవు. అందువలనఁ బురాణములందు స్మృత్యుక్తసూక్ష్మాచార వ్యవహారము లధికముగ వివరింపఁబడి యున్నవి. ఋషులు సామాన్యముగ బ్రహ్మచర్యవ్రతమాచరింపవలయు నని చెప్పియుండ పురాణములం దా బ్రహ్మచర్యమున కాకాలమున వారిచర్యలు విపరీతముగ నుండుటవలన లౌకికాచారములందు జేర్చి యాచరింపనసాధ్యమగు నియమముల నేర్పఱిచి కేవలము విధికృత్యములుగఁ జెప్పఁబడి యుండెను. ఇంతమాత్రమే గాకుండ నీకష్టమైన బ్రహ్మచర్యవ్రతమున కుపష్టంభకముగ కఠోరములగు నియమములవిధించివాని నాచరించుటకు నసాధ్యమగునట్లు నతిభయంకర మగునట్లును వివరించియున్నారు. వ్యాఖ్యానకర్త లీపురాణవచనములనే యవలంబించి స్మృతులకు వ్యాఖ్యానమును జేసియున్నారు.

వానిలోను స్కాందపురాణమునందలి వితంతుబ్రహ్మచర్యకాఠిన్యముఁ జూచినయెడల నతిదుఃఖదాయకమై కానఁబడును. స్మృతికర్తలైనపురాతనమహర్షులు పతిసేవఁ జేయవలెనని సామాన్యముగ నిర్దేశించినదానిని పురాణకర్తలు వాగాడంబరముఁ జూపి గందరగోళముఁ జేసివైచిరి.

అది యేమైనను గానిమ్ము. ఇపుడు ప్రథమశ్రేణిలోఁ జేరిన స్త్రీసమూహమునుగూర్చి పర్యాలోచనముఁ జేయవలసి యున్నది. వీరిసమూహమునందు కుటుంబినులనేకులు కలరు. ఐనను కొందఱు పతివ్రత లగుయువతులుకూడ నీసమూహమునందు పరిగణింపఁబడుచున్నారు. బ్రహ్మవైవర్తపురాణమున బ్రకృతిఖండమునఁ గొందఱు ముఖ్యులైన సాధ్వులు నారాయణునిచే నుదాహృతలై యుండిరి.

శ్లో. రోహిణీ చంద్రపత్నీచ (౧)సంజ్ఞా సూర్యస్య కామినీ (౨) శతరూపా మనోర్భార్యా (౩) వసిష్ఠస్యాప్యరుంధతీ (౪) అహల్యా గౌతమస్త్రీచా (౫) ప్యనసూయాత్రికామినీ (౬) దేవహూతిః కర్దమస్య (౭) ప్రసూతీ దక్షకామినీ (౮) పితౄణాం మానసీకన్యా మేనకా సాంబికాప్రసూః(౯) లోపాముద్రా(౧౦) తథాహూతిః (౧౧) కుబేరకామినీ తథా (౧౨) వరుణానీ యమస్త్రీచ (౧౩)బలేర్వింధ్యావలీతిచ (౧౪) కుంతీచ (౧౫) దమయంతీచ (౧౬) యశోదా (౧౭) దేవకీతథా (౧౮) గాంధారీ (౧౯) ద్రౌపదీ (౨౦)సౌమ్యా సావిత్రీ సత్యవత్ప్రియా (౨౧)

వృకభానుప్రియా సాధ్వీ (౨౨) రాధామాతా కలావతీ (౨౩)
మందోదరీచ (౨౪) కౌసల్యా (౨౫) సుభద్రా (౨౬) కైటభీత
థా (౨౭) రేవతీ (౨౮) సత్యభామాచ (౨౯) కాళిందీ (౩౦)
లక్ష్మణా తథా (౩౧) జాంబవతీ (౩౨) నాగ్నజితీ (౩౩) మిత్రవిందా
తథాపరా (౩౪) లక్ష్మీచ (౩౫) రుక్మిణీ (౩౬) సీతా (౩౭) స్వయం
లక్ష్మీః ప్రకీర్తితా (౩౮) కలా (౩౯) యోజనగంధీచ వ్యాసమా
తా మహాసతీ (౪౦) బాణపుత్రీ తథోషాచ (౪౧) చిత్రలేఖాచ త
త్సఖీ (౪౨) ప్రభావతీ భానుమతీ (౪౩) తథామాయావతీసతీ
(౪౪) రేణుకాచ భృగోర్మాతా (౪౫) హాలిమాతాచ రోహిణీ.

వీరే నారాయణోక్త సతీశిరోమణులు. వీరలలో నంద
ఱుఁ బరిగణింపఁబడి యుండలేదు. శ్రీవత్సపత్ని చింత — వాలి
భార్య తార — మున్నగు ననేకలనామములు వినఁబడియు
న్నవి. వారిలో దేవత లనియు మానవు లనియు ప్రభేదము కనఁ
బఱుపలేదు. ఉక్తసాధ్వీమణులందఱిజీవనచరిత్రము చెప్పియుం
డలేదు. అందువలన నీయధ్యాయమున వారిలోఁ గొందఱివృ
త్తాంతమును సంక్షేపముగ వ్రాయక యిద్దఱిముగ్గురిచరిత్రలను
మాత్రము స్వల్పముగ విశదీకరించెదము.

లోపాముద్ర — పౌరాణికఋషులు స్త్రీలనడవడివిష
యమున నెంతదూరమున్నతిని గల్పించి యుండిరో దానిని దె
లిసికొనఁదలఁచినయెడల కాశీఖండమున నుదాహృతమై యున్న
లోపాముద్రచారిత్రమును జదువుట యవసరము. ఈమెచరిత్ర

మును విశేషముగ నిందె వ్రాయుచుంటిమి.

ఒకానొకప్పుడు నైమిశారణ్యమున ననేకమహర్షులుచేరి
యున్నసమయమున నగస్త్యమహర్షి యచ్చటకువచ్చెను. ఆతనిఁ
జూచి యందు చేరియున్న ఋషులందఱును సన్మానించి యా
తనితో ,, ఋషివర్యా! మీకుఁ దపోలక్ష్మి ప్రసన్నమై యుం
డెను. మీరు బ్రహ్మతేజోవిరాజమానులై మహౌదార్యసంప
న్నులై యుండిరి. ఈపతివ్రత, యీకల్యాణి, యీసుధర్మిణి, లో
పాముద్ర త్వదీయశరీరచ్ఛాయాస్వరూపమై ప్రకాశించుచున్న
ది. ఈమె నామసంకీర్తనమువలననే జగమంతయుఁ బవిత్ర మ
గుచున్నది. అరుంధతి, సావిత్రి, అనసూయ, శాండిల్యసతి, ఖ్యా
తరూప, లక్ష్మి, మేనక, సునీతి, సంజ్ఞ, స్వాహా, వీరివలెనే యీ
మె యత్యంతముభర్తృప్రియ. అయిన నీమెను బ్రశంసించునట్లు
మఱి యెవరిని బ్రశంసింపరాదు. మీరు భుజించినప్పుడే యీమె
భుజించును. మీరు కూర్చుండినఁగాని యీమె కూర్చుండదు.
మీరునిద్రాగతులైనపుడే యీమెయు నిద్రపోవును. తానెం
తనిద్రాసక్తయై యున్నను మీకంటె ముందుగనే శయనమును
విడిచిలేచును. మీయాయుష్యము హ్రస్వమగు ననుభీతిచే మీ
నామగ్రహణమును జేయుటలేదు. అన్యపురుషులనామోచ్చా
రణమునెప్పుడును జేయనేరదు. మీరుసెలవిచ్చినకార్యము నాయు
త్తరక్షణముననే చేసి స్వామీ! తప్పున్నయెడల మన్నింపనగున
ని క్షమాపణమును వేఁడికొనును. మీరుపిలువఁగనే యెంతటిపని

నైనవిడిచి వచ్చి తమయాజ్ఞకై వేచియుండును. వాకిటఁజిరకాల
ము నిలువనొల్లదు. సర్వదా వాకిలికిఁ బోవ నాసక్త కానేరదు.
మీయాజ్ఞలేకుండ నెవరికి నేమియు నొసంగదు. తమరు చెప్పుట
కుఁ బూర్వమే దేవతారాధనకుఁ గావలసినసమస్తోపకరణముల
నాయత్తపఱుచును. అతివినయమున హృష్టచిత్తయై యాయా
సమయములకుఁ గావలసినవెల్ల తానే తెలిసికొని సిద్ధపఱిచి తమ
సన్నిధి నర్పించుకొనును. తమ యుచ్ఛిష్ట ఫలమూలాదులను భ
జించును. మీరు విడిచిన యేపదార్థమునైనను మహాప్రసాద మ
ని భావించుకొని తృప్తచిత్తయై తీసికొనును. దేవతలకు, అతిథు
లకు, పరివారమునకు, గోవులకు, భిక్షుకులకుఁ, బెట్టకతానెన్నఁడు
ను భుజింపదు. సర్వదా గృహానుందలిపాత్రలను బరిశుద్ధముగ
నుంచును. సకలకార్యములయందు దక్షురాలు. సర్వదా సంతో
షచిత్తయై యుండును. తమ యాజ్ఞ లేనిదే యెట్టివ్యయమును
జేయనోపదు. తమకుఁదెలుపక యే యెన్నఁడు నుపవాసవ్రతము
ల నాచరింపదు. తమయాజ్ఞలేనిదే యుత్సవాదులను దూరము
నుండియైనఁగన్నెత్తిచూడఁజాలదు. తమయనుమతి లేకుండ వి
వాహము, తీర్థయాత్ర మున్నగువానికిఁబోవఁ బ్రవృత్తురా లగు
ట లేదు. మీరు సుఖముగ నిద్రపోవు చున్నసమయమునఁ
గాని యిచ్ఛానుసారముగ క్రీడసలుపుచున్నపుడుగాని యెంత
యవశ్యమైనకార్యమయినను దమనిద్రావిలాసములకు భంగకర
మగుననుభీతిచేఁ జెప్పవెఱచును. స్నానానంతరము భర్తృముఖ

దర్శనము చేసికొనుట తప్ప మఱియెవ్వరిముఖమును జూచుట
లేదు. మీరు సామీప్యమున నుండకపోయినను మనసా మీ
మ్మొలనే ధ్యానించుచు నుండును" అనియనేకముగాలోపాము
ముద్రగుణకీర్తనములఁ గావించి ఋషులు మరలస్త్రీసామాన్య
ముగ నాచరింపఁదగినధర్మములఁ జెప్పుట కుపక్రమించిరి. సా
ధ్వీశిరోమణి యగునామె పతియాయువు హరింపఁబడుననుభీతిచే
హరిద్రాకుంకుమసిందూరములను, మాంగల్యము మున్నగు
నాభరణముల నెన్నఁడును విడిచి యుండరాదు. తర్కవితర్క
ము లాడునట్టియు, గృహపరిత్యాగముచేయునట్టియు, స్త్రీల
తో సహవాసము సలుపరాదు. పతితోడ విరోధపడునామెను
ఖావలోకనముఁజేయరాదు. ఏకాంగియై యెప్పుడు నెచ్చటను
నుండరాదు. వస్త్రవిహీనయై స్నానమాడరాదు. పతికడఁదన
పాండిత్యమును జూపరాదు. దుష్టస్త్రీ లుండుస్థలమునఁ బ్రవేశిం
పఁగూడదు. పతి కేయేపదార్థములం దభిరుచి గలదో యాయా
పదార్థములందే యభిరుచి గలిగినదై యుండవలెను. తనస్నేహి
తురాండ్ర కీధర్మముల నెల్ల నొక్కొకవ్రతరూపముగను, యజ్ఞ
రూపముగను, దేవతాపూజారూపముగను నుపదేశించుచుండవ
లెను. ఎప్పుడును దనపతియాజ్ఞ నుల్లంఘింపరాదు. పతి దురవస్థ
యందున్నవాఁడైనను వ్యాధియుక్తుఁడైనను, వృద్ధుఁడైనను,
సుస్థితుఁడైనను, దుస్థితుఁడైనను,ఆతనిమాటజవదాటరాదు.
పతి సంతుష్టుఁడైయున్నఁ దానుగూడ సంతృప్తయై యుండవ

లెను; దుఃఖపడుచున్నఁ దానును దుఃఖపడుచునే యుండవలెను. సంపద్విపత్తులు సంప్రాప్తములైనపుడు సమానముగా వహించుకొని యొకేరీతిగ నుండవలెను. ఘృతలవణతైలాదులు సరిపోయిన వని చెప్పరాదు. పతి కాయాసకర మైనకార్యమును చెప్పఁగూడదు. తీర్థస్నానము చేయవలె ననుతలంపున్నయెడల నిజస్వామిపాదోదకమును దీసికొనవలయును. శివవిష్ణువులిరువురికంటెను బతియే యుత్తముఁ డని భావింపవలెను. పతియాజ్ఞ లేనిదే వ్రతోపవాసముల నాచరించినఁ బతి యాయువు హరింపఁబడి తనకు నరకప్రాప్తియగు నని గ్రహింపవలయును. భర్త పిలిచినపుడు తాను క్రోధాన్వితయై యుత్తరము నిచ్చినయెడలఁ గుక్కజన్మము వచ్చును. స్త్రీ లెల్లప్పుడును పతి చరణసేవ నొనర్చి భుజించుట యుక్తము. ఎప్పుడు నున్నతాసనముపైఁ గూర్చుండరాదు. అన్యులగృహములకుఁ బోవరాదు. లజ్జాకరములగు పలుకు లాడరాదు. ఎవరిని దూషింపరాదు. కలహమును దూరముగ విడిచిపెట్టవలెను. పతిని విడిచి రహస్యముగ నన్యపురుషుని గూడునది గుడ్లగూబగ జన్మించి వృక్షకోటరముల నివసించును. భర్తతాడనము చేసినపుడు తిరిగి కొట్టునామె పులియై పుట్టును. ఈవిధముగఁ జెప్పి ఋషులు మరలఁ జెప్పఁదొడగిరి. ఏనారీమణి నిజనాథుఁడు గృహమున కేతెంచుట దూరమునుండియే కనుఁగొని వినయముతో నప్రమత్తురాలై జలఖాద్యాసనతాంబూలముల సిద్ధపఱిచి పాదప్ర

క్షాళనము గావించి చతురవచనములతో సంతోషింపఁజేయునో యామె మూఁడులోకములందును జయశాలినియై యుండును. తండ్రి, బిడ్డలు, అన్నదమ్ములు నొసఁగుపదార్థములన్నియుఁ బరిమితములుగ నల్పములుగ నుండును. భర్త యొసఁగు సకలపదార్థము లపరిమితములై యుండును. అందువలన నెవరు తమనాథుని నారాధింపకుందురు? భర్తయే గురుదేవతాధర్మక్రియాస్వరూపుఁడై యుండును. ఆకారణమున సకలమును బరిత్యజించి భర్తృసేవను జేయవలయును. నిర్జీవ మగుదేహమును బోలె భర్తృవిగతయగు నారి యపరిశుద్ధురాలగును. తల్లితక్క నితరవితంతువుల యాశీర్వాదమును గైకొనఁగూడదు. అని యిట్లనేకధర్మములను జెప్పిరి. మఱియు హృదయవిదారకమగు వైధవ్యకష్టము మున్నగువానినిగూర్చియు సహమరణప్రశంసయు వివరించి మరలఁ జెప్పునది యేమనగా—వయోరూపలావణ్యములచే గర్వితలగుకాంత లేగృహమున లేరు? కాని జగదీశ్వరునియందు భక్తియుక్తుఁడైనవానికి మాత్రము పతివ్రతయగు స్త్రీ సంప్రాప్తయగును—ఎవరిగృహమునఁ బతివ్రతయగు కాంత యుండునో యాగృహస్థే గృహస్థుఁ డనిపించుకొనుననియుఁ దెలుపఁబడెను.

లోపాముద్రచరిత్రము విశుద్ధతరమై, నిర్మలమై యొప్పియుండెను. ఆమె యీతరగతిలోఁ జేరినస్త్రీసముదాయమునకాదర్శస్వరూపమై యుండెను. ఈతరగతియం దుదాహరింపఁబడి

న సాధ్వీమణులలో నీమెకంటె సుగుణములలో నధికలు కాని, స్వల్పలోపము గలవారు కాని యుండవచ్చును. అయిన నీమె చరిత్రము రామాయణమునందుగూడ నాదర్శరూపముగ నుదాహరింపఁబడినది. యుధిష్ఠిరాదిమహాభాగ్యశాలులకుఁ బుణ్యశ్లోకు లనువిశేషణ మెట్లు లభించెనో యదేరీతిగ నీలోపాముద్రకు యశస్విని యనుబిరుదము సంప్రాప్త మయ్యెను.

మహాభారతమునం దంతర్గతమై యుండు శకుంతలోపాఖ్యాన మాకాలపురమణీచరిత్రయం దొకటిగఁ జేరియున్నది. ఋషిపాలిత మైనశకుంతల రాజదర్శన మైనదిమొద లాతని ప్రణయపాశమునకుఁ జిక్కుపడిపోయెను. రాజు గాంధర్వవిధిచే నామెను బరిణయ మాడెను. ఆమెవలన నారాజున కొకయౌరసుఁ డుద్భవించెను. రాజు తనరాజధానికి మరలఁ బోయినపిమ్మట నాతనికి శకుంతలావృత్తాంతమే జ్ఞప్తియందు లేకపోయెను. శకుంతల యిట్లయిదుసంవత్సరములు పతివిరహము ననుభవించి పిదప తనముద్దుబిడ్డ నెత్తికొని రాజమందిరమునకుఁ బోయినపు డీమె స్వేచ్ఛాచారిణి యని దోషారోపణముఁ జేసి యామె తనకిచ్చిన యేచిహ్నమును తనచెంతలేదని రాజామెను దిరస్కరించెను. శకుంతల తనపూర్వవృత్తాంతము సంతయును విశదముగ రాజునకు స్మరణకు వచ్చునట్లెంత తెలిపినను, ఆమూలాగ్రముగ మోసముఁ జేయవలె ననునభిలాషతో నున్నయాతనికిఁ దాను స్వయముగఁ జేసినయాకార్య మెట్లుజ్ఞప్తికి వచ్చు

ను? తుద కాతఁడు శకుంతల నెఱుఁగనని విసుగుతోఁ బ్రత్యుత్తరమిచ్చెను. అనంతరము శకుంతల యందుచేరియున్న సభామండలినమముఁ దన్ను రాజు వివాహమాడినవృత్తాంతము ననేకవిధముల నుపపాదించుచు సర్వజనసమ్మతముగ మరలమరల నొక్కి వక్కాణించెను. అపు డీమెదైన్యోక్తులను సభ్యు లాలించి కరుణార్ద్రహృదయులై శకుంతల సత్యము పలుకుచున్నదని విశ్వసించిరి. రాజుతిరస్కారము నందఱును దృణీకరించిరి. పిదప రాజు తనమనోనుగుణముగ మోసముఁ జేయుట పొసఁగనేరదని శకుంతలను స్వీయకాంతగఁ బరిగ్రహించెను. మహాభారతమునందును రామాయణమునందు నుదాహరింపఁబడిన తత్కాలపుసాధ్వీశిరోమణుల యిట్టియపూర్వమైన సాహసమును జూచినచో నాకాలపు నారీచరిత్రము విశేషముగఁ బరిశుద్ధమై యున్నదని స్పష్టముగఁ దోఁచవచ్చును. శకుంతల, దేవయాన, ద్రౌపది, సీత, వీరందఱును సాహసపూర్వకముగ నిజేశ్వరులతోఁ జర్చ సలిపి తమతమనాథుల కనేకధర్మములఁ దెలియఁబఱిచి దుష్టులఁ దిరస్కరించి యుండిరి. అట్టి సాహసకార్యము దోషావహము కానేరదు. సుగుణములలో నొక్కటిగ నెంచఁదగి యున్నది. స్త్రీ కిట్టిసాహసము వలయునెడఁ దాను పాపస్పర్శను గాననియు దనకుఁ బాపచింత లేదనియు దృఢతరజ్ఞానము గలిగినపు డిట్టి సాహసము సంప్రాప్తమగును. మహాభారతమునందు పతివ్రతోపాఖ్యాన మనునొకయధ్యాయము కల

దు. స్త్రీలకు వారిచరిత్ర మతిపవిత్రతరమై యున్నపుడు వారి కెట్టిసాహస ముండునో, తెలిసికొనఁగోరినయెడల నాపతివ్రతోపాఖ్యానమును జక్కఁగఁ జూడవలసిన యావశ్యక ముండును. ఇపుడీతరగతికి దృష్టాంతరముగ సర్వప్రధాననారీమణిచరిత్రము చెప్పఁబడును. ఆమె యెవరనఁగా—సావిత్రి- ఈమె యశ్వపతిమహారాజుకూఁతురు. ఒకానొకకాలమందీయశ్వపతిమహారాజు వివాహోపయుక్తవయస్క యగు తనతనూజను చూచి "అమ్మా! సావిత్రి! నీవు వివాహయోగ్యవయస్కవై యుండినందున నాకు విశ్వాసపాత్రుఁడైన యీసారథితో దేశసంచారమొనర్చి నీవెవరిని నీకనురూపపతిగ వరించెదవో యాతనికి నిన్ను ధారవోసెదను. నీవు లజ్జితవై యుండరాదు. ఇది యాగమోక్తవిధియై యున్నది. అనేకలగుస్త్రీ లీనియమము నంగీకరించి యభిలషితపతిని బడిసియుండిరి" అని చెప్పెను. పిమ్మట సావిత్రి తండ్రి యాజ్ఞానువర్తినియై యాసారథితో రథారోహణ మొనరించి నానాదేశముల సంచారముఁ జేసి తుద కొకతపోవనమునకు వచ్చి చేరెను. ఆతపోవనమున రాజ్యభ్రష్టుఁడైన ద్యుమత్సేనుని పుత్త్రుఁ డగుసత్యవంతుని జూచెను. ద్యుమత్సేనమహారాజు నాతని శత్రులు నేత్రోత్పాటనమును గావించి రాజ్యమునుండి వెడలఁగొడిచిరి. సావిత్రి సత్యవంతుని వయోరూపగుణములఁ గనుఁగొని యాతఁడు తనకుఁ దగినపతి యని మనసార వరియించెను. ఇట్లుండఁగ దేవఋషి యగునారదుఁ డీమెసంకల్ప

మును గ్రహించి యశ్వపతిరాజుచెంతకు విచ్చేసి యాతనితోడ "అయ్యా, అశ్వపతిమహారాజా! నీకొమరిత సావిత్రి, సత్యవంతుఁ డనునాతని వివాహముఁజేసికొన నిజమనంబున సంకల్పించుకొని యున్నది. కాని ఆసత్యవంతునికి ఇంకొక వత్సరములోపల మృత్యువు సంభవించును" అని చెప్పెను. ఆఋషివాక్యమును విని యశ్వపతి కూఁతునురావించి "సావిత్రీ! నీవు సత్యవంతుని విడిచి వేఱొకవరుని వరింపుము" అని పలుకస్థిరప్రతిజ్ఞ యగుసావిత్రి "నేనొకసారి వరించినపిమ్మట నాతఁడు

శ్లో॥ దీర్ఘయు రథవాల్పాయుః సుగుణో నిర్గుణోథవా।
సకృద్వృతో మయా భర్తా నద్వితీయం వృణోమ్యహం॥

దీర్ఘాయుష్కుఁడు కానిమ్ము. అల్పాయుష్కుఁడు కానిమ్ము. గుణవంతుఁడు కానిమ్ము. నిర్గుణవంతుఁడు కానిమ్ము. ఆతఁడే నాకుఁ బతి యగును. ఆతని విడిచి యన్యుని నేను గోరను. లోకమునందు,

శ్లో. సకృదంశో నిపతతి సకృత్కన్యాప్రదీయతే
సకృదాహ దదానీతి త్రీణ్యేతాని సకృత్సకృత్॥

అనునట్లు "నేనొకసారి వరించినయాతనిని విడిచి మఱియొకని వరింపఁజాలను" అని నుడివెను. పిమ్మట రాజు తనకొమరిత యీప్సితము స్థిరప్రజ్ఞ యని గ్రహించి యామెను సత్యవంతున కిచ్చి వివాహముఁజేసెను. పిదప సావిత్రి మనోవాక్కాయములచే భక్తిపురస్సరంబుగ నంధులైన యత్త

మామలకు, నితరగురుజనులకు శుశ్రూషఁ జేయుటయం దాస
క్తయై, నిరంతరము సత్యవంతునకు మృత్యుసంభవము కాఁగూ
డదనియు, నట్లైన సంభవించునెడఁదాను నాతనితోడ మృ
త్యుదేవతాధీన నగుదు ననియు దేవతలఁ బ్రార్థించుచుండెను.
ఈవిధముగఁ గాలమును బుచ్చుచుండ సత్యవంతునకు మృత్యు
ప్రక్రమణదివసము ప్రాప్తించెను. పతిప్రాణ యగుసావిత్రి మి
గుల వ్యసనాక్రాంతయై శోకాతిశయము నెంతో శ్రమంబున
సహించుకొనుచు నాదివసమున పతి ఫలమూలాదికములను
దెచ్చుటకై వనగమన మొనర్చునపు డాతనితోడఁ బోవలయు
నని మనంబున నిశ్చయించుకొని యత్తమామల యాజ్ఞను
బడసి సత్యవంతునకుఁ బ్రాప్తంబుగానున్న మృత్యునివారణా
ర్థమై యాతనివెనువెంట నిబిడీకృత మగునాకాఱడవిం జొ
చ్చి యాతనిచెవిం బడకుండ నేడ్చుచుండెను. సాయంకాలము
నందు సత్యవంతుఁడు ఫలమూలమును కట్టకట్టుకొని యాకట్ట
ను శిరసుపై నిడికొని గృహాభిముఖుఁడై బయలువెడలెను.
స్వల్పదూరము వచ్చినపిమ్మట సత్యవంతునకు శిరఃపీడనంబు
గలుగుటయు, సావిత్రితో, ,, ప్రియా! నీవిందు గూర్చుండి
యీఫలమూలములకట్టను జూచుచుండుము. నేను నీతొడపైఁ
దల నిడుకొనియొకక్షణముమాత్ర మాయాసము నపనయిం
చుకొందును " అనియెను. అపుడు సావిత్రియు నిదే నిజేశ్వ
రునకుఁ గఠోరతరం బగుమృత్యుసంభవకాల మని మనంబున

గ్రహియించుకొనియెను. క్రమక్రమంబుగ సత్యవంతుని దేహ
మంతయు సంపూర్ణముగ శీతలత్వము నొందెను. ఆసమయ
మున నాకాఱడవినడుమ నేకాకినియై యున్నసావిత్రి నిర్జీవం
బగు పతిదేహమును దనతొడపై నిడుకొని యెట్లు దుఃఖించెనో
యది యథారీతిగ నుడువుట కెవరికి సాధ్య మగును? క్రమముగ
రాత్రియు గాఢాంధకారముచే వ్యాప్త మయ్యెను. ఆసమయ
మునఁ బ్రాణాపహారు లగుయమదూత లీసత్యవంతుని ప్రాణము
ల నపహరించుటకై వచ్చి యాతనిదేహము పతివ్రతాశిరోమణి
తొడపైనుండుటచే నామెను స్పృశించి యాతనిప్రాణములను
గొనిపోవుట కడు నసాధ్యమని తలపోసి యీవిషయమును య
మునియొద్దకుఁ బోయి విన్నవించుకొనిరి. యమధర్మరా జాస
మాచారమును విని తాను స్వయముగ సావిత్రికట్టెదుటకుఁ
బోయి నిలువఁబడి యామెతో,, సావిత్రీ ! నీభర్తదేహ మి
ప్పుడే నాయొద్దకు రావలసియున్నది. నాకార్యమునకు నీవేల
యాటంకముఁ గలుగఁజేసితివి ? నీతొడపైనుండి తీసికొనిపోవు
ట నాకసాధ్యముగ నున్నది. నీవాదేహమును నా కిచ్చివే
యుము " అని చెప్పెను. సావిత్రి యమునియాజ్ఞానుసారము
గఁ దనభర్తృమృతదేహమును దూరముగ విడిచివైచెను. ఆ
యముఁడు సత్యవంతుని యంగుష్ఠప్రమాణం బగుమూలశరీర
మును దీసికొని దక్షిణాభిముఖంబుగ నడచి పోవుచుండెను. సా
విత్రియు నిర్భీకచిత్తయై యమునివెన్నంటి నడుచుచుండెను. య

ముందు కొలఁదిదూర మేగినపిమ్మట తనవెన్వెంటె వచ్చుచున్న సావిత్రిని జూచి "సావిత్రీ! నీవెందులకు నావెనువెంటవచ్చుచున్నావు? ఇది నీకు వృథాయాసముతక్క ప్రయోజనమేమియు లేదు." అనియెను. సావిత్రి

శ్లో. శ్రమః కుతో భర్తృసమీపతో మే
యతోహి భర్తా మమసాగతిర్ధ్రువం
యతఃపతింనేష్యతితత్రమేగతిః ॥ సురేశ—

నాభర్త సామీప్యమునకు నేను వచ్చుటకు నాకేమిశ్రమ యుండును? ఆతని నెచ్చటికిఁ దీసికొనిపోదువో యచ్చటికి నేనును వచ్చెదను. నాస్వామిదేహమును విడిచి నేనుండనేరననియెను. ఈవాక్యమును విని యముఁడింకకొంతదూరమేఁగి నపిదప మరల సావిత్రితో "సావిత్రీ! నీభర్త ప్రాణమునుదక్క మఱియేవరమునైన నడుగుము. నేనిచ్చెద"ననెను. సావిత్రి తనయత్తమామలనేత్రము లిమ్మని వేఁడికొనెను. యముఁడావిధముగ వరప్రదానముఁజేసి ముందునకుఁ బోవుచుండెను. సావిత్రియు మరల నాతనివెనువెంటఁ జనుచుండెను. యమధర్మరాజామెహృదయస్థైర్యమును దిలకించి యామెకోరినరీతిగ నామెమామకు రాజ్యభోగప్రాప్తియగు ననియు, నామెతండ్రికి నూఱుగురుపుత్త్రులు కలుగుదురనియు, వరముల నిచ్చి ముందునకు సాగిపోవుచుండెను. సావిత్రి యాతనివచనములఁ జెవింబెట్టకయు, నాతని విడువకయు, నాతనివెన్వెంటె పోవుచుండెను.

అపుడు యమధర్మరాజు తానెంత చెప్పినను వినక తనవెనుకనే వచ్చుచున్నసావిత్రి పతిపరాయణతకు మెచ్చికొని మనంబున విస్మయము నొంది మరల సావిత్రితో "సావిత్రీ! నీవెందులకు వృథాయాసమును బొందెదవు? ఇంటికిఁ బొమ్ము. అందు నీవు రాజ్యభోగము ననుభవింపుము." అనియెను. సావిత్రి మరల యమునితో "నానాథునితో నేను వచ్చునపుడు నాకు శ్రమయెచ్చట నుండును? నీవు రాజ్యభోగము ననుభవింపు మని సమాధానమును జెప్పితివి. నాప్రతిజ్ఞ వినుము.

శ్లో. నకామయే భర్తృవినా కృతా సుఖం నకామయే భర్తృ
వినాకృతాశ్రయం॥ నకామయే భర్తృవినాకృతా దివం
నభర్తృహీనం వ్యవసామి జీవితం॥

"నాస్వామి లేనపుడు సుఖసౌభాగ్యస్వర్గసంపదలతో నాకుఁ బనిలేదు. నాథుడు లేనిజీవన మత్యంతము నిష్ప్రయోజన మగును. ఆకారణమున నాప్రాణేశ్వరుని విడిచి పోఁజాలను." అనియెను.

యముఁడు సావిత్రి సామాన్యయగుస్త్రీకాదని గ్రహించి యామెపతిపరాయణతను బహువిధముగఁ బ్రశంసించి యామెపతిప్రాణముల నామె కొసఁగెను. సావిత్రి నిజేశ్వరునిప్రాణంబులను గైకొనివచ్చి యాతనిదేహమునఁ బ్రవేశపెట్టినతోడనేసత్యవంతుఁడు మరల సచేతనుఁడై లేచి నిజకాంతను జూచి "ఓహో! ఇదేమి? చాలసేపాయెను. ఆహారములేక వృద్ధుల

గుతలిదండ్రులు శ్రమ నొందుచుందు రనిచెప్పి శీఘ్రముగ తపోవనాభిముఖుఁడై నడువ నారంభించెను. సావిత్రియు సంకల్పసిద్ధనై పరమసంతోషంబునఁ బతివెన్నంటి నడిచెను. ఆకారణమున సావిత్రి సత్యానుసారిణి యయ్యెను.

ఈయుపాఖ్యానమును మహాభారతములోని యరణ్యపర్వమునందు మహర్షి వేదవ్యాసు లతిరమణీయముగ వర్ణించియుండెను. గ్రంథబాహుళ్యభీతిచే నిందు సంక్షేపముగ వ్రాయఁబడెను. మూలగ్రంథమును జూచిన-చో నీమహాపతివ్రతకథ నామూలాగ్రముగఁ జదివి మనస్సునకుఁ బట్టించుకొనవచ్చును. కాని భాషాంతరీకరణమున మూలగ్రంథమునం దున్నటుల యథారీతిగ వర్ణించుట యసాధ్యము. మూలగ్రంథమును జదివినవారి కీవిధమున సంక్షేపముగ వ్రాయుటవలన నాకథాసౌందర్యమున కొకింతలోపము వాటించినట్లు చక్కఁగాఁ దెలియవచ్చును.

ప్రకృత ప్రాచీనకాలపురమణుల చరిత్రములతో నీసావిత్ర్యుపాఖ్యానముం బోల్చి చూచినపు డిది యొకయుత్కృష్టచిత్రస్వరూపముగ నుండునో, యుండదో యనుసంశము నాలోచింపనగును. సావిత్రి శైశవమందు దనతండ్రియధీనమున నుండెను. తండ్రియాజ్ఞానుసారముగ ననురూపపతినివరించుటకై వనవనములకుఁ దిరిగెను. పిమ్మట నామెమనంబున సంకల్పించుకొనినయాతఁడు సకలగుణసంపన్నుఁడై యుండెను. ఇం

దు వలన సావిత్రి లోకవ్యవహారములందు పరిపూర్ణప్రజ్ఞాశాలినియై యుండె నని గ్రహింపవచ్చును. ఆమె కేవలమైశ్వర్యబలాదులను జూచి భర్తను వరింపలేదు. ఎందువలన ననఁగ నామెవరించినకాలమున సత్యవంతుఁ డొకయంధఋషికుమారుఁడై వనవనమును దిరిగి కందమూలఫలాదులను దెచ్చి తలిదండ్రులఁ బోషించుకొనువాఁడై యుండెను. ఈమె వరించునపు డాతనిస్థితిగతులు సర్వవిధములచేతను స్త్రీలు మోహించుటకుఁ దగినట్లుండలేదు.

సత్యవంతుని సావిత్రి యొకింత మనంబున సంకల్పించుకొనినమాత్రాన యావజ్జీవము నాతఁడే పతి యని దృఢప్రతిజ్ఞనుబూని, దేవర్షియగునారదుఁడును, తండ్రి యగునశ్వపతియు వేఱొకవరుని వరింపు మని యెంత చెప్పినను వినక యొకమాటే భర్తను వరింపవలెనుగాని మరలమరల నెన్నుకొనఁగూడదని యెంచి సత్యవంతునే యామె వివాహముఁ జేసికొనెను. పెండ్లియైనపిదప నత్తవారింటికిఁ బోయి యచ్చట నాయంధులగు నత్తమామలసేవఁ జేయుచు గృహకార్యముల నెల్ల నిర్వహించుకొనుచుండెను. నిజేశ్వరునిమృత్యుకాలమును దాను నిశ్చయముగఁ దెలిసికొన్నను దాని నన్యుల కెవరికిని దెలుపక యేకాంతముగ నిష్టదేవతారాధనము సల్పుచు బహువిధములగుకఠినవ్రతనియమముల నాచరించుచుండెను. మృత్యుకాలముప్రాప్తించుసమయమున నెవరితోను జెప్పకయె తానొక్కతెయె

తనప్రాణేశ్వరునితో నరణ్యమునకుఁ బోయెను. పిమ్మట నచ్చట నడిచినయద్భుతకార్యముల నెల్ల నింతకుఁ బూర్వము పైనివివరించితిమి. యమునకుఁ దనప్రాణేశ్వరునిదేహము నర్పించినయనంతరమున దానినాతఁడు గైకొనిపోవుచు నీమెసుగుణసంపద కాశ్చర్యము నొంది ప్రసన్నుఁడై కావలసినవరములను గోరుకొమ్మని యాతఁడనఁ జతుర యగుసావిత్రి యట్టికష్టకాలమందుఁగూడ తనతండ్రికొఱకు నత్తమామలకొఱకును శుభవరములను గోరి వానినిబడసెను. ఆమె భర్తృవియోగదుఃఖముచేఁ దపించుచున్నను బుద్ధిభ్రష్టగాలేదు. అట్టిభీతావహమగు సమయమునందు సామాన్యస్త్రీ యైనచో సావిత్రివలెధైర్యమును వహించి కార్యనిర్వహణమును జేయలేకపోవును. భర్తయే తనసర్వస్వ మని తెలిసికొని యాతనికొఱకుఁ దనప్రాణమునర్పింప సంసిద్ధయై యుండెను. ఆవిపత్కాలమునందును "తనతండ్రికిని, అత్తమామలకును దాను జేయవలసినకార్యధర్మములమఱచిపోలేదు. ఆమె పాతివ్రత్యము నేకగుణావలంబనముగ నదియే యైయున్నయెడల నాఘోరతర మగునిశాసమయమునఁ దనప్రాణేశ్వరునిమృతదేహముపైఁ బడి తానుగూడ ప్రాణత్యాగమును జేసికొనియుండును. అట్లొనరించినయెడల నామె రమణీకులమునకు శిరోభూషణముగ గణింపఁబడి యుండనేరదు. పతిపరాయణ లగురమణు లెందఱు తమపతుల చితానలజ్వాలల కాహుతులై యుండలేదు? అయినను

సావిత్రివలె వారెవరు నీభూమండలమున మాననీయలుగ గణింపఁబడి యుండలేరు. సావిత్రి పతిప్రాణయై యుండుననుట కణుమాత్రమును సందేహము లేదు. అంతియె కాక యామెయందసాధారణమైన నారీగుణధర్మ ముండెను. ఆకారణముననే యీదేశపుస్త్రీలు జ్యేష్ఠమాసమున సావిత్రీవ్రతము నాచరించెదరు. ఏస్త్రీ వరుఁడొక నొకవత్సరములోపల మృత్యుముఖమునఁ బడునని తెలిసియుండియు నాతనినే వివాహముఁ జేసికొనును? ఏస్త్రీ సంవత్సరమువఱకు నెవరికిని దెలుపకయె పతికి సంభవించుమృత్యువును గోపనముగ హృదయమున దాఁచిపెట్టఁగలదు? ఏనారీమణి యంతటిఘోరతరమైనవిపత్కాలమునఁగూడ హతచేతన గాక యభిలషితమునందు దృఢమనస్కయై యుండును? ఎవ రట్టిసందిగ్ధసమయమునఁ దమసకలకర్తవ్యకార్యములందును దృష్టి నిలిపి ప్రవర్తింపనోపుదురు?

స్మృతిసంహితలందు స్త్రీల కెట్టిగుణసంపదయుండిన యుక్తమగునని చెప్పఁబడినదో యట్టిగుణసంపద సావిత్రియందు నెలకొని యుండుటయే గాక యామెయందుఁ బురుషునివలె నిర్భయత—సత్యనిష్ఠ—దృఢప్రతిజ్ఞ—మున్నగు ననేకగుణములు ప్రకాశితములై యున్నవి. ఆకారణముననే యామెను సాక్షాత్సావిత్ర్యవతార మని తెలిసికొని యుండిరి. సీత—ద్రౌపది మున్నగువారివలె సావిత్రి మానమునకు లోఁబడకపోయినను

సీమెచరిత్రమును జూచిన నొకవేళ నట్టిమోసమునకులోఁబడిన
ప్పుడుగూడ వారికంటె నధికయశస్విని యగునని తెలియవ
చ్చుచున్నది. ఆమె యాశ్రేణీరమణీకులమునందు సర్వోత్కృ
ష్ట యని చెప్పుట కేమియు సందేహము లేదు. దమయంతి
మున్నగువారికంటె ననేకవిషయములందు సావిత్రి చరిత్రమున
నున్నతిని జెందియున్నట్లు కనఁబడుచున్నది.

ఐదవ అధ్యాయము.

—:o:—

నాల్గవయధ్యాయమునందు లోభాదులకు లోఁబడక పతి
పరాయణత—కార్యకుశలత—మొదలగు సద్గుణములచే నల
రొందిన రమణు లుదాహరణముగఁ జెప్పఁబడిరి. ఈయధ్యాయ
మున మోసమునకు లోఁబడినను తమయశస్సునందు లేశమై
నను వినాశమునొందకుండనతిజాగరూకలై పతిపరాయణతచేఁ బ్ర
కాశించిన రమణుల నుదాహరణముగఁ జెప్పుదుము. ఈశ్రేణి
యందు ద్రౌపది—దమయంతి—సీత—వీరుసర్వప్రధానలు.

శ్రీవత్సునిమహిషియగు చింత—ధృతరాష్ట్రునికాంతాలలామ
యగు గాంధారి మున్నగు కాంతలు నీశ్రేణియందే పరిగణిం
పఁబడుదురు. ఈశ్రేణీరమణుల చరిత్రమునందుఁ బతిప
రాయణతయే ప్రధానగుణముగ నున్నట్లు వ్రాయఁబడినది.
గాంధారి నిజేశుఁ డంధుఁడై యున్నను యావజ్జీవము భర్తృశు
శ్రూషనుజేసి సాధ్వి యనివిఖ్యాతయై యుండెను. పాండవపాల
కుఁ డగుశ్రీకృష్ణుఁడుగూడ నీమెశాపము నంగీకరించెను. ఆమె
తననూఱుగురుపుత్త్రులును మృతులై పోయినపిమ్మట వారి
కాంతలు తమకు సంప్రాప్తమైన యపారమైన దుఃఖపరంపరల
కెన్నివిధముల సమాధానపఱచినను వారు శాంతి నొందక త
మతమపతులతో సహగమన మాచరించినను మహాపతివ్రతయ
గు గాంధారి తనపుత్త్రశోకమును లక్ష్యపెట్టక పతిశుశ్రూషాధ
మే తనజీవనమును ధారవోసి పతితోడ నాశ్రమనివాసినియై
యాతనితోడనే కాలహరణముఁ జేయుచువచ్చెను.

దమయంతి స్వయంవరమునఁ జేరిన యనేకదేవతలను
గూడ నిరాకరించి నలచక్రవర్తినే వరించెను. మఱియునాతని
తో నరణ్యమునందు నానావిధములగు కష్టముల నోర్చుకొని
యుండెను. ఈరెండుకారణములే ముఖ్యముగ నామెకుఁ బ్రాశ
స్త్యమును గలిగించెను. ఆమె చరిత్రమును జదివినచో కలిబా
ధలు కలుగనేరవు. మహర్షి వేదవ్యాసులు దమయంతిని బ్రియ
వాదినియని ప్రశంసించెను. పూర్వోక్తకారణద్వయము వలననే

యామె పతివ్రతయెల్లడియయ్యె నని స్పష్టముగఁ దెలియవచ్చు
చున్నది. అహల్య వివాహితయై పుత్రవతియైనను మోసమున
కు లోఁబడి బహుళకష్టముల ననుభవించెను. దమయంతి యవి
వాహితయై, యువతియై యున్నను మోసమునకు లోఁబడలేదు.

శ్రీవత్సరాజమహిషి యగు చింతచరిత్ర మనేకాంశము
లలో దమయంతిచరిత్రమున కనుగుణముగ నున్నది. ఆమెచరిత్ర
మును చదివినచో శనిసంపర్కము కలుగనేరదు.

ద్రౌపది సంస్కృతగ్రంథములయందుఁ బ్రశంసింపఁబడిననా
రీమణియై యుండె ననుట కేమియు సందేహము లేదు. ఆమెను
వివాహముఁ జేసికొనినపుడు పాండవులకు రాజ్యభోగమే లేదు.
దుఃఖజలనిధిలో మునిఁగియుండిరి. శుద్ధక్షత్రియజన్మమెత్తినవా
రైనను బ్రాహ్మణులవలె భిక్షుకవేషములఁ దాల్చి యందందు భి
క్షాటనమును జేయుచుండిరి. ద్రౌపది వరియించినపిదప పాండవు
లొకకులాలునిగృహమున వాసము చేయుచున్నందున నామెకాగృ
హమే శ్వశురగృహమాయెను. పిమ్మట భర్తలకు రాజ్యప్రాప్తి
యై మహిషీపదవిని బొందెను. తదనంతరము పాండవులు చేసి
న రాజసూయయాగమునందు ద్రౌపది యాచరించిన నడవడిక
ను మిగుల శ్లాఘించియుండిరి. తుదకు ధర్మరాజుదోషమువలన
రాజ్యముపోయెను. ధనముపోయెను. ద్రౌపదిని గోలుపోవలసి
వచ్చెను. అనంతరము దురాత్ములైన కౌరవు లాసభామధ్య
మున ద్రౌపది హస్తమును బట్టుకొని వస్త్రాపహరణముఁ జేసి

పూర్ణముగ నవమానపఱిచిరి. కురువృద్ధులైన భీష్మాదు లామె
నీయపారక్లేశమునుండి విడిపించిరి. తరువాత తనపతులతో
నామెయు వనగమన మాచరించెను. అర్జునునకు భీమసేనునకు
ను బ్రత్యేకముగ భార్యలున్నను వారుతమపతులతో నరణ్య
మునకుఁ బోలేదు. ద్రౌపదిమాత్రమే వనమునందు వారితోఁ
గష్టముల ననుభవించుచుండెను. యుధిష్ఠిరుఁడు సహస్రసంఖ్యా
కస్నాతకబ్రాహ్మణులకు భోజనముఁ బెట్టి యాతఁడారాత్రి
చాలకాలమైనపిమ్మట భుజియించినవెనుక ద్రౌపదిభుజించెను.
ఎప్పుడుచూచినను దనపతులకు నీతిశాస్త్రమును వివరించి చె
ప్పుచుండెను. ఆమెయే యర్జునునకు బుద్ధివాదమును జెప్పి
యింద్రసభాప్రవేశముఁ జేయించి పాండవులకు సంప్రాప్తమైన
సౌభాగ్యమునకు మూలకారణం బయ్యెను. కృష్ణుఁడు, ద్రౌప
దిని బహువిధముల శ్లాఘించియుండెను. ఎప్పుడును ధర్మకథాశ్ర
వణమునం దాసక్తయై యుండెను. ఒకానొకదినమున యుధిష్ఠి
రుఁడుకూడ మార్కండేయమహర్షిని ద్రౌపదికంటె నుత్తమగు
ణవిశిష్టయు, ధర్మపరాయణయు నగు సతియెవరైన నుండిరా
యని ప్రశ్నించెను. పాండవు లతికఠినంబగు వనవాసమును స
లుపుచున్నకాలమున వారికి దాసవృత్తియొకటి ప్రాప్తమయ్యె
ను. అప్పుడును పూర్వవనసంచారకాలమున జయద్రథుఁడెట్లు
ద్రౌపదియెడ నతిహీనముగఁ బ్రవర్తించెనో యట్లే వీరు దాస
వృత్తిని బూని విరాటనగరమున నున్నపుడు దురాత్ముఁ డగు

కీచకుఁ డామెయెడల నతిహీనముగాఁ బ్రవర్తించెను. ఈయుభయకష్టములందు నామెను భీమసేనుఁడే కాపాడెను. పిదప కౌరవపాండవులకు యుద్ధసన్నాహమగుట కీమెయే ప్రధానోద్యోగిని యయ్యెను. భారతయుద్ధానంతరము కొంతకాల మైనపిదప బభ్రువాహనునివలన నర్జునుఁడు హతుఁ డయ్యెనను దుఃఖవార్తను విని ద్రౌపది మిగులఁ బరితాపము నొంది శ్రీకృష్ణుని నచ్చటికిఁ బంపి యాతనిని పునర్జీవితునిగ నొనరించెను. అంతమందు పతులతో మహాప్రస్థానమునకుఁ బోయి ప్రప్రథమమున నామెయే పతులసన్నిధిని దేహపరిత్యాగమును చేసెను.

ద్రౌపది సతీలక్ష్మియై యుండెను. ఆమె కయిదుగురు పతులున్నను, ఆపతులకు మనోహారిణియై సతీతిలకములలో నగ్రగణ్యయై యుండెను. అత్యంతధర్మపరాయణయై యుండెను. మఱియుఁ బతివ్రతయై, దయాశీలయై తనభృత్యవర్గమును దల్లివలెఁ బాలించుచు నుండెను. ఈమె రాజకన్యకయై యున్నను, పతులతో వనసంచారముఁ జేసెను. ఈసకలగుణములవలన నామెపేరు చిరస్మరణీయమై యుండెను. స్త్రీల కింతకంటె నావశ్యకమైనది మఱి యే మున్నది?

సీత—సీత సుశీల. శాంతస్వభావ. ఈమె వివాహితయైనపిదప సర్వదా భర్తృశుశ్రూషయందు వ్యాపృతయై యుండెను. ఈసమయమునందు శ్రీరామచంద్రుఁడు సీతాసహవాసమువలనఁ దాననుభవించుచున్న సుఖము నిరంతరముగ నుండ

వలెనని యపేక్షించుచుండెను. రాముఁడు కైకగృహమునుండి వెలువడి వచ్చి వనగమనవృత్తాంతమును సీతాదేవికిఁ దెలియఁ జేసినతోడనే సీతయుఁ బతితో నరణ్యసంచారమునకు సన్నద్ధయయ్యెను. ఆసమయమున నామె చెప్పినమాటలను జదివిన నెల్లరిహృదయములు కరుణారసార్ద్రములై పోవును. సీత తాను గూడ వనవాసమునకుఁ బోవుటకు దృఢప్రతిజ్ఞతో నుండెను. రాముఁడు రావలదని నిరోధించి సమాధానపూర్వకముగ నరణ్యమునందు సంభవించుకష్టములను గృహమునందుండుసుఖములను విశేషముగ వివరించుచు ,, సీతా! నీవు గృహమందున్నయెడల ననేకధర్మకార్యముల నొనర్చి ప్రాణేశ్వరునకు బహువిధము లగుశుభసాధనము లలవడునటుల చేయవచ్చును." అని చెప్పెను. ఇట్లువారిరువురకు విశేషముగ వాదప్రతివాదములు జరిగినపిమ్మట సీత రామునితో

శ్లో. నమామనాదాయవనం నత్వంప్రస్థితుమర్హసి
తపోవాయదివారణ్యం స్వర్గోవాస్యాత్త్వయాసహ
శ్లో. నచయేభవితాకశ్చిత్తత్రమార్గేపరిశ్రమః
పృష్ఠతస్తవగచ్ఛంత్యావిహారశయనేష్వివ॥
శ్లో. కుశకాశశరేషీకా యేచకంటకినోద్రుమాః
తులాజినసమస్పర్శా మార్గేమమసహత్వయా॥

నన్ను విడిచి మీ రరణ్యావాసము సలుపు టుచితము కానేరదు. మీతోడ నేనును తపస్సానరించెదను. మీతో వన

మున వసించుటయే నాకు స్వర్గము. మీవెంబడి నరణ్యమున సంచారము సేయుట నాకెంతమాత్రము శ్రమముగఁ దోఁపఁజాలదు. అరణ్యమునందు నాకు కంటకశిలాభయ ముండునని మీరు చెప్పితిరి. మీతోడ సంచరించుచున్నప్పుడు నాకవియ స్నియుఁ గృష్ణాజినముల వలె మృదువులై యుండును.” అని చెప్పి రాముని కంఠాలింగన మొనర్చి దుఃఖపడఁజొచ్చెను. అప్పుడు రాముఁడు సీత మనోభీప్సితమును దిరస్కరించుట యసాధ్య మని గ్రహించి వనమునకుఁ దనతోడఁ దోడ్కొనిపోయెదనని చెప్పి సమాధానపఱచెను. పిదప సీత రామునితోఁ గలిసి యత్తమామలకుఁ బ్రణామముఁజేసి వసనభూషణములఁ బరిత్యజించి జటావల్కలములఁ దాల్చుట కుద్యుక్తురా లయ్యెను. ఆమె యత్యంతముగ్ధస్వభావ యగుటవలన వల్కలధారణమెట్లు చేయవలెనో తెలియక తనకుఁ బ్రాప్తించిన వల్కలములలో నొకదానిని హస్తమునఁ బట్టుకొని వేఱొకటి భుజముపై నుంచుకొని వెఱగంది రాముని జూచుచు నిలిచి యుండెను. పిమ్మట నశ్రుపూరితనయనయై, క్లాంతవదనయై రామునితో “స్వామీ! నారబట్ట నెట్లు ధరించుకొనవలయునో చెప్పుఁ”డని యడిగెను. అపుడు రాముఁడు సీతధరించిన పట్టుచీరపై నానారచీరను గట్టఁజేసెను. పిదప సీత రామునితో నరణ్యవాసము సలిపి యనేకకష్టముల ననుభవించెను. మార్గాయాసముచే బడలి కృశించియుండెను. కటుపదార్థము లగుకందమూలములే యా

మె కాహారము లయ్యెను. పర్ణములపై నామె శయనించుచుండెను. అయిన నాకష్టములన్నియు రామముఖావలోకనమువలన దూరములై పోయినవి. చిత్రకూటమునుండి పంచవటికిఁ బోవు సమయమందు సీత రామున కకారణముగ నన్యులను ద్వేషింపఁగూడదని యనేకనీతుల నుపదేశించెను.

రావణుఁడు సీతను హరించి రథముపై నుంచుకొని తీసికొనిపోవునప్పు డామెతో “నేను నీకుఁ బతిసదృశుఁడను. నీవు నాకు సతివైనచో దేవతలుసైతము నీకు స్వాధీను లగుదురు. నాపట్టమహిషియు నీకు దాసిగ నుండనోపు. అయిదువేల దాసురాండ్రు నీకుఁ బరిచారికలుగ నుందురు” అని చెప్పెను. సీత యావచనములఁ జెవిని బెట్టక “ఓదురాత్మా! రామునితో నీవు సాటివత్తువా? నీవు కేవలము సృగాలమవు. కాకస్వరూపుఁడవు. నేను రామునిదక్క నన్యుని నెఱుఁగను. బలాత్కారముచే నీవు నన్నుఁ దీసికొనిపోవుచున్నావు గనుక నీవంశముతో నీవు నిర్మూలముగ వినాశము నొందెదవు.” అని పలికెను.

రావణుఁడు సీత నపహరించుకొనిపోయినపిమ్మట నామెను నిర్బంధమునం దుంచి యాతఁడు దినదిన ముపాసనపూర్వకముగ నామెపాదములకుఁ బ్రణమిల్లుచు నామెప్రీత్యుత్పాదనార్థమై యనేకచేష్టల నొనర్చుచున్నను, సీత

శ్లో. రామోనామసధర్మాత్మా త్రిషులోకేషువిశ్రుతః
దీర్ఘబాహుర్విశాలాక్షో దైవతం సపతిర్మమ॥

"శ్రీరామచంద్రుఁడే పరమధార్మికపురుషుఁడు. ఆతఁడే త్రిలోకవిఖ్యాతుఁడు. ఆతఁడే దీర్ఘబాహుఁడును, విశాలాక్షుఁడును. ఆతఁడే నాకుఁ బతియు, దైవమునుగాని నీచుఁడవగు నీవెవ్వఁడవు?" అని ధైర్యముతో నుత్తరము నిచ్చెను.

ఈవిధముగ ననేకదినములు గడచినపిమ్మట రావణుఁడు "నీవిఁక నొకమాసములోపల నన్ను నీస్వామిగ వరింపకపోయినయెడల నీమాంసమును నాకాహారముగ నుపయోగించుకొని నాయిష్టార్థమును నెఱవేర్చుకొందును" అనియెను. దానికిని పతిపరాయణ యగుసీత యావంతయు భీతిల్లక

శ్లో. ఇదంశరీరంనిస్సంజ్ఞంరక్షవాఘాతయస్వవా
నేదంశరీరంరక్ష్యంమేజీవితంచాపిరాక్షస॥

"ఓరాక్షసాధమా! నాశరీరము సంజ్ఞాశూన్య మైనది. నీకిష్టమున్నచో రక్షింపుము. లేనిచో సంహరింపుము. ఈనాశరీరమును, జీవనమును రక్షించుకొనుటకొఱకు లేశమాత్రము నేనపేక్షించుటలేదు." అని యుత్తర మిచ్చెను.

హనుమంతుఁ డశోకవనప్రదేశమున నున్నసీతను జూచినపుడు మునిఁగిపోవుటకు సిద్ధమైయుండు నావవలె సీత శోకభారాక్రాంతయై నయనములనుండి యశ్రుకణముల రాల్చుచుండెను. రావణుఁ డామెచుట్టు ననేకరాక్షసాంగనలఁ గావలి

యుంచెను. ఆరాక్షస్త్రీ లామెను మోసపుచ్చి రావణునియిష్టార్థము నెఱవేర్ప నభిలాషతో నహోరాత్రము లనేకవిధము లగుభయోత్పాతములఁ గలిగించుచుండిరి. కుసుమసుకుమారసదృశ యగుజానకిసన్నిధి నీభయంకరు లగురాక్షసులు గుహాకారసదృశము లగుతమముఖకుహరములఁ దెఱచికొని దంష్ట్రలచే నమలి మ్రింగి దండించువారివలె నిలిచి యుండిరి. ఆవిషమకాలమం దట్టిరాక్షసులలోఁగూడ త్రిజట—శర్మ యను శాంతస్వభావ లగురాక్షసాంగన లిరువు రీమెకు హృదయపూర్వకముగ హితమును గోరువారై యవకాశ మబ్బినపుడెల్లనామె ననునయవచనములతో దుఃఖోపశమనమును జేయుచుండిరి. ఈవిధముగ ననేకదినములు గడచినపిమ్మట జానకిహనుమంతుని జూచి యానందకందళితహృదయయై యాతని నాశీర్వదించి తనమనోభిప్రాయమును రామున కెఱిగించునటు లాతనితోఁ జెప్పి తన్ను శ్రీరామచంద్రుఁడే కాపాడునని స్థిరధైర్యచిత్తయై యుండెను.

రావణవధానంతరమున విభీషణునకు రాజ్యాభిషేకమును జేసి రామచంద్రుఁడు సీతను దీసికొనివచ్చుటకై పరివారము నంపెను. సీత రామునికట్టెదుటికిఁ దోడ్కొనిపోఁబడినపుడు, రాముఁడు "సీతా! నేను నిన్ను రాక్షసభయమునుండి కాపాడితిని. ఈదివసమున విభీషణాదులశ్రమ సఫలమైనది" అనిచెప్పెను. ఈసకలవృత్తాంతమును వినినపిమ్మట జానకీముఖ

కమలము వికసించెను. నయనము లానందాశ్రుపూరితములై
ప్రకాశింపఁజొచ్చెను. అపుడు రామచంద్రుఁడతికర్కశస్వరమున
“ఓజానకీ! నాధర్మమును నేను నెఱవేర్చితిని. ఇపుడు నిన్ను నే
ను పరిగ్రహింపఁజాలను. నీవు పెక్కుదినములు పరగృహవాసి
నివై యుంటివి. నేను సత్కులప్రసూతుఁడనై యుండి నిన్ను
పరిగ్రహించినయెడల కేవలము నిందనీయముగ నుండును. అం
దువలన నీకెవరియం దిచ్ఛకలదో వారినాశ్రయించుకొని జీవ
నయాత్రను గడపుకొన ననుమతించుచున్నాఁడను” అనియె
ను. సీత యశనిపాతసదృశము లగునీవచనములను విని య
త్యంతదుఃఖాన్వితయై కన్నీరు మున్నీరుగఁ బ్రవహింప—

“శ్లో. సప్రమాణీకృతఃపాణిర్బాల్యేమమనిపీడితః॥
మమభక్తించశీలంచసర్వస్తేపృష్ఠతఃకృతం॥

“స్వామి! మీరు నన్ను ప్రాకృతగ భావించితిరి. నేను
లంకలో నెల్లవసియించితినో మీదూత యగునాంజనేయునివ
లన మీకు విశదమై యుండును. ఇట్లుండ నిపుడు నన్నుబరి
త్యజించుటయుచితమగునా? మీరు నన్ను బాల్యముననే పాణి
గ్రహణమొనర్చి యిపుడు నాస్వభావమును భక్తిమున్నగునితర
గుణములను మఱచియుంటిరి.” అని చెప్పి లక్ష్మణునితోఁ జి
తి సిద్ధము చేయు మనిచెప్పెను. చితి సిద్ధము చేయఁబడినపిమ్మ
ట సకలజనులసమక్షమున నాసీతాదేవి, యగ్నిప్రవేశమొనరిం
చుసమయమున దేవతలకు బ్రాహ్మణులకు నమస్కరించి కృ

తాంజలియై వహ్ని దేవు నుద్దేశించి.

“శ్లో. యథామేహృదయంనిత్యంనాపసర్పతిరాఘవాత్।
తథాలోకస్యసాక్షీమాంసర్వతఃపాతుపావకః

“శ్లో. యథామాంశుద్ధచారిత్రాందృష్ట్వాజానాతిరాఘవః
తథాలోకస్యసాక్షీమాంసర్వతఃపాతుపావకః

“శ్లో. కర్మణామనసావాచాయథానాభిచరామ్యహం॥
రాఘవం సర్వధర్మజ్ఞం తథామాం పాతుపావకః॥

ఏకారణముచే నామనంబు రాముని విడిచి యుండఁజాలదో, ఆ
కారణముచే లోకసాక్షి యగునగ్ని దేవుఁడు నన్ను రక్షించుఁ
గాక! ఏకారణముచే నేను పవిత్రచరిత్ర నని రాఘవుఁడు తెలి
సికొని యుండెనో, ఆకారణముచే లోకసాక్షి యగునగ్ని దే
వుఁడు నన్ను రక్షించుఁగాక! ఏకారణముచే మనో వాక్కా
యశుద్ధిగ రామచంద్రునే సేవించుచు మనసా యితరుల నా
మగ్రహణమైనఁజేయనొల్లనో, ఆకారణముచే లోకసాక్షి య
గునగ్ని దేవుఁడు నన్ను రక్షించుఁగాక!” అనిప్రార్థించి యగ్ని
ప్రవేశ మొనరించినంతనే యామెకు స్వల్పమైనను బాధ కలుగ
కుండెను. సకలజనులు సీతయే ధన్యయనిసాధువచనములఁ బలికిరి!

సీత చిరకాలము రామునితో సుఖసంతోషముల నోల
లాడినపిమ్మట భద్రుఁ డనునాతఁడువచ్చి సభామధ్యమున
“రావణునిగృహమునఁ జాలకాలము వసించిన సీతను రాముఁడు
మరల పరిగ్రహించెనని ప్రజలందఱు నిందించుచుండిరి” అని

చెప్పెను. ఈమాట చెవిని బడినంతనే క్షత్రియపురుషుఁడును, రక్తనాళము లన్నియు క్షత్రియశోణితముచేఁ బూరింపఁబడినవాఁడు నగురాముఁడు సీతాపరిత్యాగసంకల్పమును దృఢపఱుచుకొని లక్ష్మణునితో నీ వాశ్రమమునకుఁ బోయెడువేషమున సీతను భాగీరథీతీరమునకుఁ గొనిపోయి పరిత్యజించి రమ్మనియెను. లక్ష్మణుఁ డదేరీతిగ సీతను వనమునకుఁ దోడ్కొనిపోయి యచట నామెను విడిచి పుచ్చి రాముఁడు నిన్నుఁ బరిత్యాగముఁ జేసె నని చెప్పిన, నితాంతదారుణవార్తను విన్నంతనే సీత క్షణకాలము హతచేతనయై యుండి కొంతసేపయినపిమ్మట లక్ష్మణుని సంబోధించి "వత్సా! నిరంతరనితాంతదుఃఖభోగముకొఱకే యీనాదేహము నిర్మింపఁబడినది. నేను పూర్వజన్మమం దేపాప మాచరించితినో, యేపతిపరాయణకుఁ బతివియోగపాపము నాచరించితినో, యిది దానిఫలితము. లేకున్న నిష్కారణముగ రామచంద్రుఁ డెందులకు నన్నుఁ బరిత్యజించు" నని చెప్పి మరల లక్ష్మణునితో "ఓలక్ష్మణా! శ్రీరామచంద్రుఁ డెట్లుచేసిన నాతఁడే నాకుఁ బరమగతి యనియు, దమవ్యాపారములందు స్థిరచిత్తులై యుండవలసిన దనియు, నేను విజ్ఞాపనముఁ జేసికొంటి నని చెప్పుము" అని పలికెను. ఇట్టిసమయమునఁ గూడ సంపూర్ణాంతఃకరణముతో పతికి శుభము సేయఁ గోరుచుండుట ప్రాకృతరమణులచేతగాదు. సీతపలికిన ప్రత్యుత్తరము నామెహృదయస్థితగంభీరభావమును, అలౌకిక ప్రణయమును ప్రకటించుచుండెను.

సీత తానొకతెయే మరల పండ్రెండువర్షములు వనవాసము చేసినపిదప ఋషులు సీతను బరిగ్రహింపు మని రాముని నిరోధించిరి. పిమ్మట రాముఁడు మరల సర్వసమక్షమందు సీతను బరీక్షచేసి పరిగ్రహింపవలె నని సంకల్పించుకొని యామె తనయెదుటికి వచ్చినతోడనే "సీతా! ఈసారి యగ్నిసాక్షి కాదు. శపథముఁ జేయుము" అని చెప్పెను. సీత సభామధ్యమున తన పాదములను జూచుకొనుచు నిలువఁబడియుండెను. రాముఁడువలికినమాటను వినినయామె మనోభావ మేరీతిగ నుండెనో చెప్పుట యసాధ్యము. ఐన నామె యలౌకికానిర్వచనీయమైన ప్రణయము పూర్వమువలెనే యుండెను. సభామధ్యమున మాటిమాటికి తాను పరిశుద్ధురాల నని దృష్టాంతమూలకముగ దృఢపఱుచుట యామెకుఁ జాల కష్టముగ నుండెను. ప్రాచీనరమణులు సులభలై యున్నను నత్యంత తేజస్వినులై యుండిరి. సీత సభాప్రవేశ మొనరించి యేవైపునకు దృష్టి నిడకయే స్వల్పకాలము నిస్తబ్ధయై పిమ్మట దీనస్వరముతోఁ దనజనని యగుభూదేవిని ప్రార్థించెను. అప్పు డామెయవస్థ నాలోచించిన నామె యాశోకకాలమున నాడినవచనములఁ జదివినను పాషాణమైనను గరఁగి నీరై పోవును. సరసహృదయములందు గభీరమైనశోకసాగరము పొంగి పొరలిపోవును. ఆమె భూదేవి నిట్లు ప్రార్థించెను.

నవాత్సల్యమును గలిగియుండెను. లక్ష్మణుడు వనమధ్యమున నామె నొంటరిగ విడిచివచ్చిన, నామె యాతని నాశీర్వదించి గురుజనులకుఁ బ్రణామములను దెలుపు మని చెప్పెను. సావిత్రియుఁ బతివియోగకాలమందు తనప్రాణమును బరిత్యజించు కొనుటకు సంసిద్ధ యయ్యెను. శ్రేష్ఠలైన యీనారీమణులిరువు బుద్ధివృత్తియు సమానప్రతిభావిలసితమై యుండెను. సీత రావణునితోడను, సావిత్రి యమధర్మరాజుతోడను నాడిన మాటలయందు తమబుద్ధివృత్తియందలి విలక్షణమైన పరిచయము వెల్లడి చేసిరి. కాని, సీతకంటెను సావిత్రి కర్మనిష్ఠయం దుత్కృష్టమై యున్నది. వాల్మీకి యెచ్చటను సీతకర్మనిష్ఠను వర్ణించి యుండలేదు. సీతను శాంత, సుశీల యనియు నత్యంతధీరస్వభావ యనియు వర్ణించి యున్నాఁడు. సావిత్రియుధీర స్వభావయే. సమయము ప్రాప్తించినపుడెల్ల నామె యేమియు వెనుకదీయలేదు. ఆమె సహింపనోపని కష్టమేలేదు. ఆనారీమణు లిరువురకుఁ దేజస్విత కలదు. యముఁడే సావిత్రికిఁగలతేజస్వితకు మెచ్చుకొని యుండెను. సీతయుఁ దనయుభయపరీక్షావసరములందును దేజస్వితను గనుపఱచియుండెను. కర్మనిష్ఠావిషయమున సావిత్రి సీతకంటె నున్నతస్వభావమై యున్నను, నామెస్నేహప్రవృత్తి యంతచక్కఁగాఁ బ్రకాశింపలేదు. సీతాసావిత్రులకు ప్రథమతరగతివారికంటె నౌన్నత్యము నుపపాదించుటకుఁ గారణ మేమందు రేని—వారిరువురిమానసిక వృత్తిత్రయ

ము నేకకాలమున సమున్నతినిజెందియుండెను. అందువలననే వారు సర్వశ్రేష్ఠలు.

ఆఱవయధ్యాయము.

ఇదివఱకు నుదాహరింపఁబడిన దంతయుఁ బురాతనగ్రంథములనుండియే. అయినను, కాళిదాసు మున్నగుకవిగణప్రణీత గ్రంథములనుండి కొన్నియుదాహరణము లెత్తి వ్రాసినఁగాని యీగ్రంథము పూర్తి నొందినదని చెప్పుటకు వలనుపడదు. కాళిదాస భవభూతిప్రభృతిమహాకవివరులు ఋషులకుఁ జాల కాలమునకుఁ బిమ్మట నవతరించినవారై యుండిరి. వీరికాలముననే భారతవర్షమునఁ బూర్వికులనడవడులన్నియుఁ జాలవఱకు మార్పుఁ జెందియుండెను. బౌద్ధమత ముత్పన్నమై ప్రచారము నొంది వినాశముఁ జెందినది. వేదస్మృతిప్రతిపాదితధర్మము లన్నియు లోపము నొందినవి. పౌరాణికులప్రభావ మతిశయించినది. ఆర్యులందఱు విలాసలాలసులై కుసంస్కారులైరి. వారనేకాంశములందు నిర్వీర్యులైరి. బ్రాహ్మణులు బ్రాహ్మ

చర్యాద్యాశ్రమములను క్రమక్రమముగా నాచరించుటను విడిచి వ్యాపారములు మున్నగునానాకర్మముల నాచరింపఁదొడఁగిరి. ఈకాలమునందే స్త్రీలప్రవర్తనములకు ననేకభేదము లుత్పన్నములైనవి. వారికొఱ కంతఃపురముగూడ సృష్టింపఁబడెను. మహాభారతమునందు వచింపఁబడినస్త్రీలవలె వారికి హృదయస్థైర్యము లేకుండెను. అందఱు తమపతులకు సఖులుగాక దాసులైరి. పూర్వమున రాజులు నిమిత్తాధీనులై యనేక వివాహములఁ జేసికొని యుండిరి. కాని, యిప్పటివారిచ్ఛాధీనులై యసంఖ్యాకము లగువివాహములఁ జేసికొన నారంభించిరి. దశకుమారచరిత్రమును జదివినయెడల క్రీస్తుశకము 800—1000 సం॥రముల మధ్యకాలమునందు విశేషముగ మనదేశపుస్త్రీలకుఁ బూర్వపునడత లన్నియుఁబోయి క్రమముగ నెట్టి శోచనీయమగునవస్థ సంప్రాప్తమయినదియుఁ జక్కఁగా బోధకాఁగలదు.

ఆధునిక కవిప్రణీతము లగుకావ్యనాటకాదిగ్రంథములు రెండువిధములుగ నున్నవి—ఒకటి— వారిస్వకపోలకల్పితములు—రెండు—ప్రాచీనగ్రంథములగు రామాయణ మహాభారతములలోని యుపాఖ్యానములనుండి సంగ్రహింపఁబడినవి—వారిస్వకపోలకల్పితగ్రంథములందు వారివారి సమసామయికసమాజావస్థావర్ణనమును జాలవఱకు వర్ణించి యున్నారు

వారిస్వకపోలకల్పితములలో రత్నావళి—మాళవికాగ్నిమిత్రము—మృచ్ఛకటిక—మాలతీమాధవములుమాత్రము ప్రధానములైనవి. దశకుమారచరిత్ర, కాదంబరికూడ పూర్వగ్రంథముల యుపాఖ్యానములు కావు. ఏవేవి కవులస్వకపోలకల్పితములు కావో యాయాగ్రంథములందుగూడ వారివారిసమసామయికస్థితిని జేర్చి వర్ణించి యున్నారు. వాల్మీకిచే వర్ణింపఁబడిన సీతాచరిత్రము—భవభూతిచే వర్ణింపఁబడిన సీతాచరిత్రము—ఇవి రెండును వేఱువేఱు కాలములయందు వర్ణింపఁబడినట్లాగ్రంథములవలన వ్యక్తమగుచున్నది. వేదవ్యాసశకుంతలకును కాళిదాసశకుంతలకును బహుకాలాంతర మున్నది.

కాళిదాసప్రణీతమగు మాళవికాగ్నిమిత్రనాటకమునం దుదాహరింపఁబడిన మాళవిక యాధునికకవుల విశ్వాసమున కత్యంతపాత్రురా లగును. ఆమెచరిత్రము నపవిత్రమైనది కాదు. ఆమె రాజనందన. ఒకసేనాపతి యామె నొకచోరుని హస్తమునుండి విడిపించి రాజపరివారమునుజేర్చెను. ఆమె రాజమందిరమున నుండి నృత్యగీతముల నభ్యసించెను. ఆకాలమున జను లత్యంతవిలాసప్రియులై యుండిరి. మాళవిక, విలాసప్రియుఁడైరాజునకు, కర్మచారులకుఁ బ్రేమోదయ మగుటకు సకలవిద్య లావశ్యకములై యున్నందున నట్టి సమస్తవిద్యలయందు నిపుణయై యుండెను. ఇట్టి విలాసవిద్యాపారంగతయైన మాళవిక రాజునకుఁ బ్రేమాస్పదురా లయ్యెను. అయినను

రాజుపరిణయము ప్రకాశము నొందక లోలోన నంతరంగము నందే యిమిడి యుండెను. రాజు తనయం దాసక్తుఁడై యుండెనని మాళవిక యెఱుఁగదు. కొలఁదిదినములపిమ్మట గాంధర్వవిధిచే నీమెకును, రాజునకును వివాహము జరిగెను. మాళవిక బహుసుందరియై నృత్యగీతాదులయందుఁ గుశలయై యున్నందున కవులకు వర్ణనీయయై యాకాలపురమణుల కాదర్శస్వరూపయై యుండెను. మాళవిక గూడ నిష్టార్థమును సంపాదించుకొనుటకై చాలకష్టముల కోర్చుకొనెను. అవి యేవందురేని—సాగరమధ్యమున నిర్మింపఁబడిన గృహమునందు బంధింపఁబడియుండెను. ఇట్టి కష్టపాటునందుఁగూడ రాజుపై నీమెకుఁగల ప్రణయముమాత్రము చలింపకుండెను. ఆధునికకవులు హృదయ గభీరభావములను యథారీతిగ వర్ణించుట కశక్తులగుటవలనమాళవికాసమలగుస్త్రీలను వర్ణించుటయందుమాత్రమే సమర్థులై యుండిరి. ఈమాళవిక నుత్కృష్టచరిత్రలగు నారీసమూహమునందు పరిగణించు టనుచితమైనను, ఆమె యాకాలపు కొందఱి రమణీమణుల కుదాహరణస్వరూపయై యున్నదని గణన సేయవచ్చును. పురాణకర్తలకు లోపాముద్రయు,ఋషులకు సీతాసావిత్రులును, ఆధునికకవులకు మాళవికయు నాదరణీయులై యుండిరి. కుటుంబినులందు లోపాముద్రయు, బాలికలందుశిలయు, యువతులయందు సావిత్రియు, సర్వావస్థలయందు సీతయు, నెట్లుదాహరణస్వరూపలో యదేవిధముగ

మాళవికయు నొకయవస్థగల నారీగణమున కుదాహరణస్వరూపయై యున్నందున నిందామెచరిత్రను సంక్షేపముగ వ్రాయుటయైనది.

భవభూతిప్రణీతంబగు మాలతీమాధవమునందు వర్ణింపఁబడినమాలతి భవభూతికల్పనాశక్తికిఁ బ్రథమాంకురముగ నున్నది. భవభూతి యామెచరిత్రమును, ప్రణయమును వర్ణించుటలోఁ దనయసాధారణమైనకవితాశక్తిని గనపరిచియున్నాఁడు. అయిన నామెచరిత్రయందు సీత, సావిత్రి, శకుంతల లేకస్థానమును బొందిన ట్లుత్కృష్టగుణము లేవియుఁ గానవచ్చుట లేదు. మాళవికాసదృశనారులయం దీమెయొకతెగా చేరియుండును. మాలతీమాధవనాటకమునం దద్భుతస్వభావముగల మఱియొకస్త్రీ వర్ణింపఁబడి యున్నది. ఈమెపేరుకామందకి- ఈమెసంసారకార్యచాతుర్యము—బుద్ధికౌశల్యము—శాస్త్రజ్ఞానము—కర్తవ్యకార్యమునందలి దృఢప్రతిజ్ఞ—సుహృద్వర్గానురాగము—మాలతీమాధవులపై స్నేహము—ఇవి యన్నియు నద్భుతమయినగుణములు. ఈమెసాహసము పురుషునిసాహసముతో సమానమైన దగును. ఈమెమనోబలము పురుషుని మనోబలముతో నెనయగును. ఈమె యిరువురుమంత్రులతో సహాధ్యాయిని. విద్యాబుద్ధులయందు వారితో తుల్యురాలగును. ఆయిరువురుమంత్రు లామెను మిగుల సన్మానించుచు ననేకసమయములం దామెతో ననేకాంశములనుగూర్చి

యాలోచించుచుందురు. ఈమె సంచారమునందు విరాగిణియై బౌద్ధమతావలంబినియై యుండెను. మాళవికాగ్నిమిత్రమందు దాహృతయైన కౌశికియను పండితురాలును, మాలతీమాధవములోని కామందకియును, కాళిదాసభవభూతుల కవిత్వశక్తికాధారభూతలు. పండితకౌశికియు, సంసారమును త్యజించి కాషాయాంబరముల ధరించియుండెను. ఆమె యొక మంత్రికి సహోదరియై మానసికబలమునందును, విద్యాబుద్ధులయందును పురుషులతో సమానురాలై యుండెను. రాజును, రాజమహిషియగు ధారణియు మిగులవిశ్వాసముతో నామెను బరామర్శించుచుండిరి. ఈపండితకౌశికి నాట్యాచార్యులగు హరదత్తునకు గణదాసునకు జరిగినవివాదమునందు మాధ్యస్థమును వహించెను. తాను కష్టము ననుభవించుచున్నపుడుకూడఁ దన యథార్థస్థితి నొరులకుఁ దెలియనీయకుండెను. అనంతరము కొలఁదికాలమునకుఁ బిమ్మట తనయన్నశత్రులను పరాభవించినందునఁ దత్కాలమునఁ దాను రాజు విశ్వాసమునకుఁ బాత్రురాలై తనయథార్థస్థితిని దెలుపుకొన్నది. ఈపండితకౌశికి హిందూమతావలంబినియు, కామందకిబౌద్ధమతావలంబినియునై యుండిరి. పండితకౌశికిచరిత్రము పవిత్రమై యుండెను. కామందకి కార్యకుశలయై యుండెను. ఆమె తాను జేయఁదగిన కార్యమునందణుమాత్రమైన నాసక్తిశూన్యురాలై యుండఁజాలదు. ప్రాణాపత్తునందుగూడ కార్యసిద్ధికొఱకే ప్రయత్నపడును. పండితకౌశికి కేవలము దైవముపై భారముంచి తాను తటస్థముగనుండెను. కామందకి సాహససహకారిణియై కాపాలికాఘోరగంటితోడ వివాదమువడి యామెదురాలోచనమును నిష్ఫలముగఁ జేసివైచెను. కౌశికి చోరుల చెఱనుండి తప్పించుకొని పలాయనయై రాజమందిరముఁజేరి తనపరిణామమును జూచుకొనెనుగాని తనతోడనున్న రాజకన్యల నుద్ధరించు ప్రయత్నమేమియుఁ జేయలేదు. అయిన నీయిరువురు నొకశ్రేణియందు చేరిన స్త్రీలని చెప్పవచ్చును. ఈశ్రేణి కర్హులైన స్త్రీలిపు డెవరునులేరు. వీరు బౌద్ధమతమందలి యీగుణములను బొంది యుండిరి. హిందూమతములందుఁ బ్రకృతమున నిట్టిసంసారవిరాగిణు లగునొకరిరువురురమణులు కానవచ్చినను నీకాలమున నట్టిమతముగాని పండితకౌశికిగాని లేదు.

శైబ్య(చంద్రమతి)—ఈమె హరిశ్చంద్రుని పట్టమహిషి. ఈమె యత్యంతపతిప్రాణయై రమణీకులమునకుఁ దిలకాయమానయై యుండెను. హరిశ్చంద్రుఁడు గురుదక్షిణార్థమై విశ్వామిత్రునితో ప్రతిజ్ఞను సలిపినందున తనసర్వస్వమును గురుదక్షిణామూల్యమునకై యొసఁగుటయేగాక తనదేహమునుగూడ విక్రయించుటకు సంసిద్ధుఁడయ్యెను. అపుడు శైబ్య పతికి సహాయురాలై హరిశ్చంద్రుఁ డెంతవలదని వారించినను వినక “ఆర్యపుత్రా! స్వార్థపరుఁడవు గాకుము” అని చెప్పి పతిముఖమును జూచుచుండ హరిశ్చంద్రుని కన్నులనుండి య

సర్గళాశ్రుధారలు ప్రవహింపసాగెను. శైబ్య పతితో "ఆర్యా! నన్ను విక్రయించివేయుము. పరపురుషోపాసనము—ఉచ్ఛిష్టభోజనము—ఇవి రెండునుదక్క మిగిలిన సకలకార్యములను చేసెదను." అని చెప్పెను. హరిశ్చంద్రుఁడా విధముగ భార్య నొక బ్రాహ్మణునకు విక్రయించెను. శైబ్య యందులకు భయదుఃఖముల నొందక హర్షోత్ఫుల్లలోచనయై తనసౌభాగ్యమున కణుమాత్రము లోపము లేదని మనసార యోచించుకొని "యీనాదేహ మిపుడు సార్థక మయ్యెను. నాప్రతిజ్ఞయం దర్ధభాగము తక్కువపడియుండెను. నన్ను విక్రయించుటవలన నాతఁడు చేసినప్రతిజ్ఞయం దాయర్థభాగముకూడఁ దీఱినట్లాయెను" అని మిగుల సంతోషపడియెను. పతి తన్ను విక్రయించుటవలన తాను చిరకాలము దాసివృత్తియందుండవలసివచ్చెనను విచారమే యామెకు లేకపోయెను. బ్రహ్మ యామె నుదుట నింతమాత్రమే వ్రాసియుండలేదు. కొన్ని దినములు గడచిన పిమ్మట నామెకుఁ గల యొక్కకుమారుఁడు సర్పముచేఁ గఱవఁబడి మృతుఁడయ్యెను. ఈపుత్రశోకముచే దుఃఖపరవశయై దేహత్యాగమును జేయఁ బ్రయత్నపడి యామె యుచ్చస్వరముతో రోదనము చేయుచున్నపుడు వినినయెడలఁ బాషాణహృదయమైనను గరఁగిపోవును. ఇట్టి యీమెదురవస్థల నన్నిటిని జూచినపిదప బ్రహ్మ ప్రసన్నుఁడై మరల పతితోడ నీమెను జేర్చెను.

పార్వతి—ఈమె మొదట తన ప్రథమావతారమందు పతినిందాశ్రవణమువలన వ్యాకులహృదయయై దేహత్యాగమును జేసికొనియెను. ఈజన్మమునందును మహాదేవునియం దత్యంతానురాగిణియై యుండెను. మహాదేవుఁడు ప్రాకృతపురుషుఁడు కాఁడు. దేవుఁడు. ఆతనికి తృప్తిని గలిగింపవలెనని మిగుల తపస్సును, పూజను జేయవలసియుండెను. పార్వతి ప్రథమమున మహాదేవుని పూజసల్పుటకు నారంభించి ప్రతిదినముఁ దానే స్వయముగఁ బుష్పమాలికను గట్టి సమర్పించుచు ననేకవిధముల నుపచారములఁ జేయుచుండెను. పార్వతి విద్యావతియు, రాజకన్యయు, తండ్రిసంపూర్ణవిశ్వాసమునకుఁ బాత్రురాలునై యుండెను. పార్వతి చిన్నదైన నామెకుఁ బతియెడలనున్నప్రణయము ప్రగాఢమై యుండెను. ఆమె ప్రణయము చక్షూరాగముమాత్రము కాదు. ప్రణయమున కామెహృదయమే యావాసస్థానమై యుండెను. ఒకప్రసిద్ధుఁ డగుసమాలోచకుఁడు "కాళిదాసాదికవులు ప్రణయవర్ణనమును జేయుటయందు సమర్థులైనను వారుచేసినప్రణయవర్ణనము వాల్మీకివర్ణనముతో సరిపోలనేరదని వచించి యున్నాఁడు. కాళిదాసునిప్రణయవర్ణనమందైహికతయే యధికముగ నున్నది. అయినను పార్వతి ప్రణయ వర్ణనమును జేసిన కాళిదాసు, ఆమె విశుద్ధమైన ప్రణయమును వర్ణనముఁజేయ నసమర్థుఁడై యున్నాఁడని చెప్పుట యసంగతమే యగును. పార్వతి ప్రణయము మహాదేవునం

దు—మహాదేవుఁడెవరు—యోగీశ్వరుఁడు. ఆతఁ డితరభక్తులపూజ నెట్లంగీకరించుచుండునో పార్వతిపూజ నట్లే సామాన్యముగ నంగీకరించుచుండును. మహాదేవునిమనస్సు చపలమైనది కాదు. అందువలననే యాతనికిఁ జిత్తచాంచల్యమును బుట్టించుటకే మన్మథుఁడు సాక్షాత్కరించెను. అయిన నాతనిమనం బొకక్షణకాలముమాత్రము చాంచల్యము నొందెను. అపుడు మహాదేవుఁ డాచిత్తచాంచల్యమును నిగ్రహించి కోపకటాక్షములచే నాకామదేవుని భస్మీభూతునిఁ గావించెను. ఈ రీతి చిత్తచాంచల్యమును గలిగించెడు స్త్రీలసామీప్యమును విడిచియుండుతలంపుతో నాప్రదేశమును వీడి వేఱొకస్థలమునకు బయలువెడలి పోయెను. అనంతరము పార్వతి భగ్నమనోరథయై తపస్సమాధి నాచరించుటకు నిజజనకునియనుమతి వడయవలె నని యాతని బ్రార్థించి తుద కాతనియాజ్ఞను గైకొని ఘోరతపస్సును జేయ నారంభించెను. అత్యంతకఠినశరీరు లగు ఋషులుసైతము నాజన్మపరిశ్రమఁజేసి నిర్వహించుట కసాధ్యములైన నియమములను గూడ నామె యాచరించెను. ఒకదినమున మహాదేవుఁ డీమెను బరీక్షింపవలె నని యొకబ్రాహ్మణవేషముతో నామెకడకు వచ్చి యామెతో సంభాషించుచు మహాదేవు నధికముగ నిందింప నారంభించెను. పూర్వజన్మమున స్వల్పమైన పతినిందను వినుటకే సహింపలేక దేహపరిత్యాగమునుజేసికొనినపార్వతి యీయసహ్యతరసంభాషణమువినన్నొల్ల

కయాస్థలమును బరిత్యజింప నుపక్రమించెను. అపుడు మహాదేవుఁడు ప్రసన్నుఁడై నిజస్వరూపముతో నామెకట్టెదుట సాక్షాత్కరించి నిలువఁబడెను. ఆమహాదేవునియథార్థస్వరూపమును జూచి పార్వతికి కోపప్రణయవిస్మయాదినానా మనోభావము లొక్కసారిగఁ బ్రకాశము నొందినపు డామెకుఁ గలిగినచిత్తవికారమును వర్ణించుటకు కాళిదాసుగాక మఱియెవ్వరు సమర్థు లగుదురు? పార్వతియు సామాజికావస్థను దెలిసికొనియున్నను దనప్రణయమును వెలిపుచ్చుటయందు దోషగణనము చేయలేదు. ఆమె విద్యావతియు, గృహకార్యములందుఁజతురయు, దేవపూజాధురంధరయునై యుండెను. అతిథిసేవయందుదాసీనయై యుండలేదు. ఆమె ప్రణయమునకుఁజలనములేదు. ఆమె దృఢప్రతిజ్ఞ కలది. ఆమెకు వివాహము కాకపూర్వము మేనక యామెచెంతకు వచ్చి నీతండ్రి సకల దేవతావాసస్థానమున కాధారుఁడై యుండ నీవాదేవతలలో నొకరి నేల వరియింపరాదని యడుగ దానికిపార్వతి ప్రత్యుత్తరమును జెప్పక మౌనమును వహించి యూరకుండెను. ఒకానొకబ్రహ్మచారి పార్వతితో “నీకామహాదేవునియందే విశ్వాస మెందులకు?” అని యడుగ నామె దీర్ఘనిశ్వాసమును విడిచి మౌనముతో నుండెను. మఱియుఁ దనతండ్రి తనవివాహప్రస్తావమును జేయునపుడు విలాసార్థముగహస్తమునగ్రహించియున్నకమలమును జూచు నెపమున మౌనముద్ర ధరించియుండెను. కుత్సి

తజనులసహవాసమును జేయుటలేదు. జీవులయెడ సర్వసమాన
సదయహృదయయై యుండెను. రమణీచరిత్రోత్కృష్టత కావ
శ్యకము లగుగుణము లన్నియు నీమెయందు నెలకొనియుండె
ను. నారీకులమునకుఁ దిలకాయమానయై వారి జాతికి గర్వహే
తుభూతురాలై యుండెను. ఆమెతపస్సుఁజేసికొనినస్థల మిప్పు
డుగూడ యాత్రాస్థానమైనపుణ్యతీర్థముగ నున్నది. కేవలము వ
యోవృద్ధులైనఋషులుగూడ నీమెధర్మగుణములను వినుచుం
డిరి. ఈమెచరిత్రము తపస్వినుల కుదాహరణస్వరూపమై యుం
డెను. ఈమెచరిత్రమును తదేకాయత్తచిత్తులై చదివినయెడల
విస్మయమిశ్రితమైన యద్భుతరస ముప్పొంగుచుండును. కాళి
దాసప్రణీతంబగు కుమారసంభవమునం దామెవివాహపర్యంత
ముఁగల యామెకథను మనము తెలిసికొననగును. అందైహి
కవర్ణనము లేశమైనను లేదు. ఆమెవలె ధర్మమునందును దైవ
మునందును భక్తియు, మనువు మున్నగువారి వచనములందు
విశ్వాసమును. హృదయసరళతయు, తండ్రియందును, పతి
యందును, భక్తియు, చెలులందు విశ్వాసము, ఆశ్రమమం
దుత్కృష్టమైన నడవడియు నీమొదలగుగుణసంపన్నత గలవార
లధికముగ నుండరు. పార్వతియం దివి యన్నియు నెలకొని
యున్నవి, నారీచరిత్రవిషయమున కవు లెన్నొత్కృష్టముగ వర్ణించి
యున్నను పార్వతీచరిత్రమునం దది యత్యుక్తి యనిపించుకొ
నదు.

పింగదర్శనకారుఁడు వాల్మీకి రామాయణోపాఖ్యానము
నవలంబించి పూర్వకవులచే రచింపఁబడిన కావ్యనాటకములం
దలి సీతారామచరిత్ర ముత్తమరీతిగ వర్ణింపఁబడియుండలేద
నియు, నావర్ణనముకూడఁ గ్రమక్రమముగ మాంద్యమునొం
దుచువచ్చియున్నదనియుఁ జెప్పియున్నాఁడు. అయినను కాళి
దాసప్రణీతమగు సీతారాములచరిత్రము వాల్మీకిప్రణీతమ
గు రామాయణముకంటె నుత్కృష్టముగ లేకపోయినను దాని
కంటె న్యూనతను జెందియుండలేదు. వాల్మీకివలె కాళిదాసు
సీతశైశవచరిత్రను వర్ణించి యుండలేదు. మహర్షివాల్మీకితోఁ
దాను సమానుఁడను కానని యాతఁ డెఱుగును. ఆకారణమున
కాళిదాసు అయోధ్యాకాండము, అరణ్యకాండము, కిష్కింధ
కాండములలోనికథలనెల్ల సంక్షేపముగ నొకసర్గయందు వర్ణిం
చియున్నాఁడు. ఈసర్గము నీరసమైయున్నను రామాయణము
లోనిమైదుకాండలలోని కథాసారాంశమును విద్యుత్త్వరితగతిగ
వర్ణనముఁజేసియుండుటవలననే యతిమనోహరముగ నున్నది.
కాళిదాసు రఘువంశమునందలి పదునాల్గవసర్గయందు సీత
చారిత్రమును వర్ణించియున్నాఁడు. శ్రీయీశ్వరచంద్రవిద్యా
సాగరులు, తానురచించిన సీతావనవాస మనుగ్రంథమునం దీ
పదునాల్గవసర్గనుండియే యనేకభావములను సంగ్రహించి పొం
దుపఱచియున్నాఁడు. సీతాదేవికి లక్ష్మణుఁడు ఘోరారణ్య
ప్రదేశమధ్యమున నత్యంతభయంకరమైన శ్రీరామచంద్రుని

యాజ్ఞను దెలిపినపుడు ఆమెహృదయము విదారితమై మూర్ఛ నొంది పడిపోయెను. కొలఁదిసేపటికిఁ దెలివినొంది స్థిరదుఃఖభాగినియైన తనయదృష్టమును బలుమాఱు నిందించుకొనియెను. లక్ష్మణుఁడు సీతయాజ్ఞను గైకొని యయోధ్యకుఁ బోవుటకుఁ బూర్వ మామెకుఁ బ్రదక్షిణప్రణామములనుజేసి వెడలిపోవుట కాజ్ఞ వేఁడికొనెను. అపుడు సీత తనకుఁ బ్రణామ మాచరించిన లక్ష్మణు నాశీర్వదించి "ఓవత్స! లక్ష్మణా! ఇపుడు నేసంతయస్వతంత్రనై యుండకపోయినచో నీవు చూచుచుండఁగనే యీనిమిషమున నీజాహ్నవీనదీజలములఁ బ్రవేశించి ప్రాణపరిత్యాగముఁ జేసికొని యుందును.

"శ్లో. సాహంతపఃసూర్యనివిష్టదృష్టిరూర్ధ్వంప్రసూతశ్చరితుం
యతిష్యే। భూయోయథామే జననాంతరేపిత్వమేవభర్తానచవిప్రయోగః॥

నేను ప్రసవమైన పిమ్మట తీక్ష్ణకిరణుఁడగు సూర్యభగవానున కభిముఖినై నయనములఁ దెఱచికొని తపస్సాచరించెద. ముందుజన్మమునఁగూడ రాముఁడే పతియగుటకు, నీవిరహముమాత్ర మపుడు సంభవింపకుంటకును దైవమును బ్రార్థించుచు నుండెద.

శ్రీరాముఁడు నన్ను భార్యారూపమున పరిత్యజించినను సామాన్యప్రజగ నన్నుఁ బరిగణింపనగును. ఆతఁడు ససాగరంబగుపృథ్వీమండలమున కధీశుఁడై యుండెను. ఆకారణమున

నేనెచ్చటనున్న నాతనియధికారమునకు లోఁబడి యుండవలసినదాననని శ్రీరామచంద్రమహారాజులకు నావిన్నపముగాఁ జెప్పుమనియెను. మహర్షి వాల్మీకి సీతను దనయాశ్రమమునకుఁ గొనిపోయినపిమ్మట సీతయు నాయాశ్రమమం దతిథిసేవయందును నిరంతరస్నానాదిధర్మకార్యములయందును గాలక్షేపము నర్పుచు వాసము చేయుచుండెను. ఇట్టికష్టము ననుభవించుచున్నకాలమునసైతము శ్రీరాముఁడు హిరణ్మయసీతాప్రతిమను నిజభార్యాస్థానమున నిడుకొని యాతఁడు సంకల్పించుకొనిన యజ్ఞమును నిర్వహించుచున్నాఁ డనువార్తను విని సీత తానను భవించుచున్న దుఃఖభార మంతయు నంతరించిపోయినట్లు భావించుకొనియెను. యజ్ఞము సమాప్తమైనయనంతర మచ్చటఁ జేరియున్న సభ్యులసమక్షమున రాముఁడు, సీత కేవలము వినయభావముతో వచ్చి నిలిచినపుడు, దయాశూన్యుఁడై మరలఁ బరీక్షావిచారమును దెలుప సీత యాచమనముసలిపి

" శ్లో. వాఙ్మనఃకర్మభిఃపత్యౌవ్యభిచారోయథానమే
తథావిశ్వంభరేదేవిమామంతర్ధాతుమర్హసి.

" ఏకారణముచేత నెపుడు నేవిధముగను మనోవాక్కాయముల నాప్రాణనాథున కమంగళము నలుపకుందునో యాకారణముననే ఓవిశ్వంభరా! నీవు నన్నుఁ దీసికొనిపొమ్ము" అని ప్రార్థించెను. అనంతరము భూదేవి సీతప్రార్థనము ను విన్నతోడనే ప్రత్యక్షమై సీతతో నంతర్ధానమయ్యెను. ప్ర

ముఖులైనకవులెవ్వ రీయంశమును పుంఖానుపుంఖముగ వర్ణించి యుండలేదు. భావసంపూర్ణమైనయంశమునుమాత్రము వర్ణించి తటస్థులై యుండిరి.

సంస్కృతమునందు కావ్యములు నాటకములు ననేకములుకలవు. అవిశిష్టగ్రంథము లన్నిటిలోను జెప్పఁబడిన రమణీమణు లందఱిచరిత్రమును జెప్పవలసివచ్చునయెడల గ్రంథబాహుళ్య మగునుగనుక నాగానందము, రత్నావళి, వాసవదత్త ప్రసన్నరాఘవము మున్నగుగ్రంథములనామముల మాత్రము స్వల్పముగఁ దెలిపి యీగ్రంథమును బూర్తిచేసెదము. ఈ రమణీమణులిరువురిచరిత్రము వర్ణించుటయందు కవులు తమ తమకల్పనాకౌశలమును పూర్ణముగఁ గనుపఱచియున్నారు. ఈయిరువురురమణులనడవడులయందుఁ బరస్పరవ్యత్యాసము కలదు. ఎట్లందురేని—సీతకు విరహము, శకుంతలకుఁ బూర్వరాగము, సీత యువతి, శకుంతల బాలిక, సీతరాజనందన. శకుంతల తపోవనమునందు ఋషిపాలిత. ఉభయులు తమతమపతులచేఁ దిరస్కృతలు. బహువిధమగు మనఃక్లేశము ననుభవించినవారు. ఉభయులచరిత్రము స్త్రీలచరిత్రమున కుత్కృష్టమగునుదాహరణరూపమై యున్నది. దేవతలు, ఋషులు సైతము వీరిదుఃఖకాలమున వీరివీరిపతులతోఁ గలుపుటకు విధిపూర్వకముగఁ బ్రయత్నించిరి. ఉభయులును జాలకాలము వనవాసము సల్పిన యాకాలమున వీరికి వనతరులు, వనలతలు, వనమయూరములు, వనమృగములు మున్నగునవి ప్రీతిపాత్రములై యున్నవి. ఉభయులహృదయములు సరళతరములైనవి. ఉభయులప్రణయము ప్రగాఢమైనది. ఉభయులకు వనవాసిను లగుతాపసకన్యకలతోడ సమానస్నేహవాత్సల్యములు కలవు. సీత రావణునిచేఁ బీడింపఁబడి మరల రాజధానికిఁ దోడ్కొనిపోఁబడినపిమ్మట రాజమహిషి యయ్యెను. అనంతరముకూడ నామె ముగ్ధస్వభావము పూర్వపురీతిగనే యున్నది. అది యెట్లందురేని—చిత్రింపఁబడిన రామచరిత్రచిత్రములను జూచినపుడామె స్వభావము నంతను వెల్లడిచేసెను. వివాహసమయపుచిత్రమును జూచి యామె మిగుల హర్షము నొందెను. శూర్పనఖాచిత్రమును జూచి హృదయకంపిత యయ్యెను. రామచంద్రుని విరహయాతనాచిత్రమును జూచి సాశ్రునయన యయ్యెను. తపోవనచిత్రమును జూచి మరల నచ్చటికిఁ బోవ నిచ్ఛగలదియై రామచంద్రుని తన వెంట తపోవనమునకు రమ్మని కోరెను. అందులకు రామచంద్రుఁడు „ ఓముగ్ధ! ఈమాటను నీవుపలుకఁదగును " అని ప్రత్యుత్తరమిచ్చెను. ఆమె రామబాహువు నాశ్రయించి నిదురపోవుచున్న నామె కోమలహృదయమునందలి చిత్రదర్శనాసంజనితోద్వేగము శాంతినొందలేదు. ఆమె స్వప్నమునందుసైతము „ ఆర్యపుత్రా! ఇదే నీసహవాసమును విడిచి మెలఁగినకాలము "! అని సంచలితహృదయయై కలవరించెను. వనగమనము

కొలఁది లక్ష్మణుఁడు రథముఁదోఁత్తెచ్చినిలిపినపుడు తనపతిని మ్రొ గ్గుచు [illegible] లక్ష్మణునితో రథారోహణమును జేసెను. ల [illegible] ప్రాణవత్సదృశమగు రాజసందేశము నామెకుఁ [illegible] యాకస్మికముగ సంప్రాప్తమైన శోకావే శమును సహింపఁజాలక మూర్ఛితయై పడెను.

ముఖ్యముగ నుడువవలసిన దేమందురేని—సీత నితాంతనుశీల. ఏకాంతసరళహృదయ, ఆమెంబోలిన పతిపరాయణయగు రమణి శ్రుతిగోచరముగాని దృష్టివిషయముగాని యైయుండదు. ఆమె తనయుత్తమపవిత్రచరిత్రయందు గనపఱచిన పతిపరాయణతోత్కృష్టతనుగూర్చి యోచించి చూచిన మానవమండలికి పతివ్రతాధర్మము నుపదేశించుటకై యవతరించినట్లు కనఁబడును. ఆమెవలె సర్వగుణసంపన్నయగు రమణి యేకాలమునందు నీభూమండలమున నవతరించి యుండలేదు.

శకుంతలయు, సీతవలెనే ముగ్ధస్వభావ. ఈమె మహర్షికణ్వుని కన్నులఁ బడినయంతనే యాతఁ డామెను తనయాశ్రమమునకుఁ గొనిపోయి సొంతబిడ్డపోలికం బెంచెను. చిన్నవయసునందు ఆమె గృహకార్యనిర్వహణదక్షయై విశేషముగ విద్యాభ్యాసమునుగూడ నొనరించి యుండెను. తపోవనమందలి తరులతాదులకుఁ బాదులు త్రవ్వుటయం దీమె కాసక్తిమెండు. కణ్వమహర్షి సోమతీర్థమునకుఁ బ్రయాణమై పోయెడుకాలమున వృద్ధగౌతమి యాశ్రమమునందున్న యతిథిసేవనాభారమును శ

కుంతలపైఁ బెట్టి పోయెను. తపోవననివాసిను లగు నాబాలవృద్ధవనిత లందఱు శకుంతలయం దనురాగయుక్తలై యుండిరి. ఆమె స్నేహితులకు సర్వస్వరూపమై యుండెను. ఆమెసఖులందఱు నామెకు సేవఁజేయుచు నామెతోడనే సర్వదా విలాసముగ కాలక్షేపముఁ జేయుచుండిరి. పుష్పాపచయ మొనర్చునపు డామె యలసిపోవు నని చెలులే యామెకొఱకు బుష్పములను గోసిపెట్టుచుండిరి. వారే యామెకొఱకుఁ బాదులలో నీరు పోయుచుండిరి. ఆమె తమ్ములనువిడిచి పతిగృహమునకుఁ బోవునని వివాహమునకుఁ బూర్వమే తలపోసికొని స్నేహబద్ధలై దుఃఖించుచుండిరి. శకుంతల తనవివాహప్రయుక్తమగు యోచనను లేశమైన నాలోచించుటలేదు. అయిన నాకస్మికముగ నయనగో[illegible]నే శకుంతల తనకనుగుణయుక్తుఁడైన పతి యని భావిం[illegible] ఆమెకు చెలుల క్షేమచింతనయే ముఖ్య[illegible] యుండెడిది. ఈమె పతివిరహయాతనచే దుర్వాసమహర్షి యిచ్చిన శాపమును దెలియకయె నిస్తబ్ధురాలై యుండ నామె సఖియ లాకోపభరితుఁడైన దుర్వాసుని వెనువెంటఁ బోయి యాతనిచరణములకుఁ బ్రణమిల్లి యాతనిదయను సంపాదించి శాపవిమోచనమును బడయుటకుఁ గారకులైరి. శకుంతల రాజమందిరమునకుఁ బ్రయాణమై పోవునపుడు ముందుగనే పతి ప్రతికూలుఁడగునని యూహించి దానినివారణకై తగినయుపాయముల నామెకు సూచించిరి. దుర్వాసుఁడు శాపమిచ్చినకా

లమున నీసఖియలు పొందినదుఃఖమును చెప్పుట కెవరికి సాధ్యమగును? ఆమెయందు సఖియల కెట్టివిశ్వాసముండెనో, శకుంతలకు నామెస్నేహితలపై నట్టివిశ్వాసము కలదు. కణ్వమహర్షియాజ్ఞను పొంది పతిగృహమునకుఁ దాను బ్రయాణమైపోవునపుడు తనసఖులను దనతోఁగూడ నంపుటకు మిగులవిశ్వాసముతో నామె కణ్వుని వేఁడికొనియెను. తనస్నేహితలే తానని భావించుకొనియుండెను. ఆమెగహ్యమనోభావము లన్నియు నామెస్నేహితలతోఁ జెప్పుకొనుచుండెను. ఆమెవిశ్వాసమామెస్నేహితలందె నెలకొనియుండెను. సరళహృదయయగు గౌతమియు నామెయం దత్యంతవిశ్వాసము నుంచెను. కణ్వమహర్షి శకుంతల పితృసేవాతత్పరురాలని గ్రహించి యామెయందు సంపూర్ణానురాగయుక్తుఁడై యుండెను. శకుంతల రాజు ప్రథమదర్శనముఁమొదలుకొని దుఃఖము ననుభవించుచుండెను. ఆమె తపోవనవాసిని యగుటయు, ప్రణయ మట్టి తపోవనవాసులకు విరుద్ధభావమనియు, ననుచితమైనదనియు నామెయెఱుఁగును. అందువలనఁ దనప్రణయమును దాచిపుచ్చుటకుఁ జాలఁ బ్రయత్నించెను. కాని యామె తనమనోభావమును గోపనముజేయఁగలిగినవిద్య నామెగ్రహించియుండని కారణమున నాప్రయత్నములన్నియు దానిని వ్యక్తపఱుచుటకే హేతువులయ్యెను. తుదకామె యపారచింతాసాగరమున మగ్నురాలయ్యెను. రాజు గాంధర్వవిధిచే నామెను వివాహ

ముఁజేసికొనిసపిమ్మట శీఘ్రముగనే రాజధానికి వెడలిపోయెను. శకుంతలయందలి యాతనిప్రణయ మత్యంతగాఢ మైనదైనను లౌకికదైవదుర్విపాకబలముచే నామెరూపచిహ్నములనే యాతఁడు మఱచిపోయెను. కణ్వుఁడు శకుంతల గాంధర్వమున రాజును బరిణయ మాడెనని తెలిసికొని ప్రీతుఁడై యామెను తనయిరువురిశిష్యులను, గౌతమిని జతయిచ్చి యత్తవారింటి కనిపెను. శకుంతల భర్తృగృహమునకు బయలువెడలినకాలమందుఁ దన హరిణపోతమును మఱచి యుండలేదు. అందఱిచెంత సెలవుఁ గైకొని యశుభకాలమున నాశ్రమమును విడిచి ప్రయాణము చేసెను.

వేదవ్యాసులు, సాధ్వీశిరోమణు లగురమణులకు సాహసముండునని వర్ణించినరీతిగ కాళిదాసు, స్త్రీలు సాహసయుక్తలై యుండిరని వర్ణించుటకు సాధ్యముకాకపోయెను. కాళిదాసునికాలమునందు సాహసయుక్తలగుస్త్రీ లంతమాననీయలుగఁ బరిగణింపఁబడుటలేదు. ఎందువలన ననఁగా—మహాభారతమందలి శకుంతల రాజమందిరమునకుఁ బోయి రాజునకు స్వయముగఁ దనవృత్తాంతము నంతయుఁ దెలిపెనని చెప్పఁబడియుండెను. కాళిదాసునిగ్రంథమునందు శకుంతల పలికెడుపలుకు లన్నియు రాజునకుఁ దెలుపుటకై యిరువురుశిష్యులు పంపఁబడినట్లు వర్ణింపఁబడియుండెను. అప్పటిసాంఘికావస్థయావిధముగ నుండెను. కాళిదాసునికాలమున మర్యాదగలస్త్రీ

లు బహిరంగముగ రాజునెదుటకు ధైర్యముతో నేకాంగయై పోయి సంభాషించుట వారికుచితవ్యాపారముగ భావింపఁబడుట లేదని వ్యక్తమగుచున్నది. రాజు దుర్వాసునిశాపమున కధీనుఁడై యున్నందున శకుంతలాగమనవృత్తాంతమును విని యాతని మనస్సు గందరగోళము పడియెను. ఆమె తనయెదుటికి వచ్చినప్పుడుగూడ నామెగుఱుతులను లేశమైన నానవాలుపట్టుటకసమర్థుఁడై యతినిష్ఠురవాక్యముల నాడెను. కాని శకుంతల మహోదారహృదయసంపన్నురాలగుటవలన నామె యాడిన మాటలన్నియు మిగుల సమంచితములై యుండెను. దైవదుర్విపాక మతిబలవత్తరముగ నున్నపు డీమెమాటలవలన నేమిఫలముండును? ఆమె రాజునకు హరిణపోతమును స్మరణకుఁ దెచ్చెను. ఆతఁడాడినమిథస్సల్లాపములన్నియు నాతనికి వివరించి చెప్పెను. రాజునకు వీనివలన నేమియు జ్ఞప్తికి రాలేదు. స్మరణసూచకములైన శకుంతల వినయవచనములను, రాజాడిన యనాదరపుఁ బ్రత్యాఖ్యానమునువిని శార్ఙ్గరవుఁడు కుపితుఁడయ్యెను. దీనినిజూచి శకుంతల భయకంపిత యయ్యెను. గౌతమియు నామెదుఃఖమును జూచి విచారము నొందెను. పిమ్మట సభాస్తారులెల్లరు నేకగ్రీవముగ నామె ప్రసవకాలపర్యంతముఁ బురోహితునిగృహమున నుండవలసినట్లు చెప్పిరి. శకుంతల దుఃఖార్ణవమున మునిఁగి తనయదృష్టమును నిందించుకొనుచుఁబురోహితునివెంటఁ బోవుచుండ తేజోమయమగు స్త్రీరూ

పధారిణియగు నొకవ్యక్తివిశేష మావిర్భవించి యామెను దోడ్కొనిపోయెను. తరువాత నామె చిరకాలము హిమగిరియందు కశ్యపమహర్షి యాశ్రమమున వసియించెను. అచ్చటఁగూడఁ బతివిరహయాతన ననుభవించుచుఁ బతివ్రతాధర్మముల వినుచుఁ దనశిశువును బోషించుకొనుచుఁ గాలక్షేపమును జేయుచుండెను. దైవానుగ్రహమువలన రాజచ్చటికి విచ్చేసినపుడు శకుంతలావృత్తాంత మంతయు నామూలాగ్రముగ నాతనికి స్మరణకు వచ్చి శాపవిమోచన మయ్యెను. రాజు శకుంతలను జూచినంతమాత్రముననే గుఱుతుపట్టి తనయపరాధమును మన్నింప వలెనని యామెను వేడికొనియెను. శకుంతల యట్టిసమయమునఁగూడ తనయదృష్టమే తనకు శత్రుమిధ్య మయ్యెననియు, కానియెడల నార్యపుత్త్రుఁడు సదయుఁడై యుండియు నంతలో వికలచిత్తుఁ డగుటకుఁ గారణము లేదనియు, ముందుముందు తాను సుఖపడుదు ననియుఁ జెప్పెను. రాజు మరల నంగుళీయకము నామెవ్రేలున నుంచుటకుఁ బ్రయత్నింప భీరుస్వభావయగు శకుంతల తనకందువలనఁ బ్రయోజనము లేదని నుడివెను. శాపప్రయుక్తుఁ డగుటచే రాజునకుఁ దన వృత్తాంతము స్మరణకు రాలేదని వ్యక్తమైనపిమ్మట శకుంతల సంతోషమునకు మేరలేకుండెను. ఆమెయానందసాగరమున నుప్పొంగి పోవుచుండెను. ఆర్యపుత్త్రుఁడు తన్నుఁ బరిత్యాగము చేయుటకుఁ గారణములేకపోలేదని గ్రహించెను. ఆతఁడు నిర్దో

షియని తెలిసినపిమ్మట నత్యంత సంతోషము కలిగెను. పిద
ప కశ్యపమహర్షికిఁ బ్రణమిల్లి పతితోడ రాజనగరికిఁ బ్రత్యా
గమనముఁ జేసెను.

కాళిదాసవర్ణితలగు శకుంతల, పార్వతి, భవభూతి
వర్ణితయగు సీత, వేదవ్యాసవర్ణితయగు సావిత్రిమున్నగు రమ
ణీమణులచరిత్రమును జదివినచోఁ బ్రాచీనరమణులచరిత్రవి
షయమున భారతవర్షపుగ్రంథకారు లెంతవఱ కున్నతికల్పనను
జేసియుండిరో సంపూర్ణముగా గోచరించును. ఈరమణులంద
ఱు నారీకులమునకు రత్నస్వరూపలై యుండిరి. చిరకాలము
నుండి భారతనివాసినులకు దృష్టాంతస్వరూపలై యుండిరి.
ఈశ్వరచంద్రవిద్యాసాగరులు పతిపరాయణతాగుణమునందు
సీత పరాకాష్ఠతను చూపెనని చెప్పియున్నాఁడు. సావిత్రి, పా
ర్వతి, శకుంతల, మున్నగునారీమణులుకూడ నదేరీతిగఁ బతిప
రాయణతాపరాకాష్ఠను జూపించి యున్నారు. మానసికవృ
త్తియుఁ బ్రాయికముగ వీరందఱికి సమానమైనదియే. అయిన
ను భిన్నరూపముగాఁ బరిణమించినది. సర్వకాలసర్వావస్థలం
దు నీరమణులం దితరరమణుల కలంకారభూయిష్ఠములగు ద
యాదాక్షిణ్యసౌజన్యాదిసకలసద్గుణములు నధికపరిణామము
ను బొందియుండెను. మానవహృదయమునకు మహారత్నస్వ
రూపమైన ప్రణయమున కీనారీమణు లాధారభూతలై యుం
డిరి. మహాకవులు వర్ణించుసమయమున స్మృతిశాస్త్రములనే

యవలంబించి నారులగుణములను వర్ణింపవలసినయావశ్యక
ము లేదు. వారియిచ్ఛానుసారముగ వర్ణించుటలోనె స్మృతి
శాస్త్రోక్తనారీగుణము లన్నియు, నిరర్గళముగ నావర్ణనాప్రవా
హమునఁ దేలియాడుచుండు. పూర్వోక్తరమణులందు ప్రమా
దము— ఉన్మాదము—కోపము— ఈర్ష్య— వంచన —
అభిమానము— హింస— విద్వేషము—అహంకారము —
ధూర్తత— మున్నగుదుర్గుణములు లేశముఁగానరావు. ధా
రిణి— కౌసల్య— చారుదత్త— వనిత— వీరియందు నీ
ర్ష్య గానరాదు. పతిపరిత్యాగముఁజేసెనని సీత—శకుంతల-
వీ రెవరును గోపమునుగాని, యసూయనుగాని పొందియుండ
లేదు. తమతమయదృష్టమునే నిందించుకొనిరి. మరల పతిని
జూడఁగనే శకుంతల యొకక్షణములో నాతఁడు తనవాఁడని
యంగీకరించెను. సీత పతి కోపించుకొనెనని వ్యాకులత్వము
నొందెను. దక్షప్రజాపతియు, సాధ్వీరమణిని భార్యగఁబడయు
నాతని కీభూమండలమే స్వర్గమనియు, దీనికి సందేహములేదని
యుఁ జెప్పియున్నాఁడు. మిగుల సౌభాగ్యశాలు లయినగాని
యితరులకు సావిత్రిశకుంతలాసదృశరమణులు భార్యలుగ ల
భించుట యసాధ్యము.

ఏడవ అధ్యాయము.

ప్రథమాధ్యాయమునందు స్త్రీల కత్యంతము స్నేహప్రవృత్తియుండి దానికిఁదోడు తగినంతబుద్ధివృత్తియుఁ గర్మక్షమతయు నున్నయెడల వారిచరిత్రోత్కర్షతకు సర్వాంతపరిమితినై యుండుననియు సామాజికావస్థ, జాతిస్వభావము, కవిస్వభావము, ఈ త్రివిధప్రతిబంధకములచేత నిట్టియున్నతచారిత్రముగల నారీమణులను వర్ణించుటకు కవు లసమర్థులై యుండిరనియుఁ జెప్పఁబడినది. మఱియు ఋషులు, పౌరాణికులు, కవులు, వీరివీరికాలములయందు భారతవర్షపుస్త్రీల సాంఘికావస్థయేరీతిగనున్నదియు విశదముగ నుదాహరింపఁబడియున్నది. వీనినెల్లఁ జక్కఁగా నాలోచించినయెడలఁ బూర్వసాంఘికావస్థయందు వాల్మీకిమొదలగుమహాకవు లందఱు వారి వారి యద్భుతకవిత్వపాటవముచే వివరించియున్నరమణులచరిత్రములకంటె నుత్కృష్టరమణీచరిత్రము యోచించుటకుఁ గూడ నసాధ్యమై యుండెను. ప్రాచీనులచే వర్ణింపఁబడిన రమణులందు సీత, సావిత్రి, శకుంతల, సర్వప్రధానలై యుండిరి. శకుంతల మూర్తీభవించినస్నేహప్రవృత్తియే. ఈమెస్నేహప్రవృత్తి సర్వతోముఖసమున్నతిని బొందియున్నది. శకుంతలకును, పార్వతికిని సర్వభూతసమానస్నేహప్రవృత్తి యున్నట్లు మఱియెవ్వరికిని లేదు. పశు పక్షి మానవ సఖీ స్వాములయెడల

వీరిరువురకుఁగలస్నేహ మత్యుత్కృష్టమైనది. కాని, వీరిరువురిలో శకుంతలస్నేహప్రవృత్తి యధికబలవత్తరమైనది. కాళిదాసు శకుంతలబుద్ధివృత్తియుఁ గర్మక్షమతయు నుత్తేజముగునట్లు వర్ణించుటకు యత్నింపలేదు. ఆతఁడు తనయావచ్ఛక్తిని నామెయంగశోభావర్ణనమునకై వినియోగించెను. భవభూతిప్రణీతంబగు సీతాచరిత్రము శకుంతలాచరిత్రమునకు ఛాయామాత్రముగ నున్నది. కాళిదాసకృతశకుంతలానాటకమునందామెబుద్ధివృత్తి,కర్మక్షమత యంతగఁబ్రకాశించునట్లు వర్ణింపఁబడియుండలేదు. అయినను గోమలములగు నామెసకలవృత్తు లతిసుందరములై యంకితములై యున్నందున బుద్ధివృత్తి, కర్మక్షమత వర్ణింపఁబడకపోయిన నాయభావము గోచరించుటలేదు. ఆమె సరళతాసమ్మిళితసహిష్ణుతయే మనమానసంబుల కత్యంతానందమును గూర్చుచుండెను.

సీత బుద్ధివృత్తియు, స్నేహవృత్తియు, నత్యంతబలవత్తరములై యున్నవి. ఆమె కర్మక్షమత యంతగఁ బ్రకాశింపలేదు. ఈమె సహిష్ణుతయే మనకు మనోరంజనమును గలిగించుచున్నది. ఆమె పతిపరాయణత సర్వవిధములచేత నధికమైయున్నది. ఆమె మనదేశములోనియాబాలవృద్ధులకుఁ బ్రియపాత్రమై యున్నది. ఇందుల కామె సరళతయు, స్వభావగుణములే కారణములై యున్నవి. ఆమె నిర్దోషిణియు, సర్వగుణసంపన్నయు నై యనేకవిధములగు కష్టముల ననుభ

వించుటవలన నామెచరిత్రమును జదువునపుడు చిత్తము సహా నుభూతిని పొందుచుండును.

సావిత్రిచరిత్రియందుఁ బ్రవృత్తియు నుచితరీతి సము న్నతిని జెందియున్నటులు గనఁబడుచున్నది. ఆమెకు బుద్ధివృ త్తియున్నంత స్నేహప్రవృత్తి కర్మకుశలతయుఁగూడ నున్నవి. అయినను స్నేహప్రవృత్తి యేవిధముగఁ బ్రాధాన్యమును బొం దియుండవలసియున్నదో యామెచరిత్రియం దావిధముగ ను త్కృష్టత యున్నట్లు వర్ణింపఁబడియున్నది. ఇందు మరల చె ప్పవలసిన యగత్యములేదు.

పార్వతీచరిత్రియందును స్నేహప్రవృత్తియే యత్యంత ప్రధానమై యున్నది. ఆమెయచలితప్రణయమునకు మహాదే వుఁడే యధికారి. ఆమెదయ కాశ్రితులు మృగములు చ క్రవాకదంపతులు స్థావరజంగమను లన్నియు నధికారులు.తన సంకల్పమున కణుమాత్రమైన లోపమువచ్చినట్టు కనఁబడినను దానిని సాధించుప్రయత్నము చేయునుగాని శకుంతల, ప్రియం వద, అనసూయలవలె మౌనమువహించి యూరకుండదు. పర మేశ్వరుఁడు స్త్రీల సంపర్కమును విడువవలయు నని వే ఖాకతాపునకుఁ బోవఁగా నంతమాత్రమునకామెయాశాభగ్న గాక స్థిరసంకల్పముతో ఘోరతపస్సునుజేసెను. పార్వతిబుద్ధి వృత్తి, కర్మకుశలత విశేషముగఁ బ్రకాశించినవి. ప్రాయికముగ నార్యగ్రంథములలోని ప్రబంధముల ననుసరించి కావ్యరచన

ముఁజేసిన స్త్రీలచరిత్రవర్ణనము రసవత్తరముగ నుండకపోయిన ను కాళిదాసు పార్వతీచరిత్ర నవలంబించి వ్రాసి యధికతర సౌందర్యము నందు దోఁపఁజేయుట యత్యాశ్చర్యముగ నున్నది. పార్వతీచరిత్రముఁ జదువునపుడు మనస్సునందుఁ గలి గెడు విస్మయమిశ్రితాద్భుతరసోదయ మితరసంస్కృతకవుల యే నారీచరిత్రియందును గలుగఁబోదు.

ఈనలుగురురమణులచరిత్ర మార్యకవికల్పనాతరువు న కమృతమయమగు ఫలస్వరూపమై యున్నది. వీరినడవడు లయం దన్యోన్యస్వల్పతారతమ్యమున్నను బాధకమేమియు లే దు. ఆర్యకవికల్పితనారీచరిత్రములందు వీరిచరిత్రయే యు త్కర్షసీమావధియై యున్నది. వీరిచరిత్రమును జదువునపు డు కావ్యపాఠమువలనఁ గలిగెడునానందభావము మాత్రమే గాక చిత్తశుద్ధియు, ధర్మబుద్ధియు, దుఃఖసహిష్ణుతయు ననే కాంశములం దనేకసమయముల శిక్షాలాభమును గలుగును.

మనదేశపుప్రాచీనరమణుల చరిత్రవర్ణనము సంపూ ర్ణమయ్యెను. స్మృతికర్తలు చిత్రించిన స్త్రీచరిత్రముకంటె న ధికమైన సుందరచరిత్ర మీజగత్తునం దెచ్చటను జూడఁజా లము. ఏదేశపుస్మృతికర్తలైనను సరే దీనికంటె నుత్కృష్ట

ను వీనికంటె నుత్కృష్టతరములగునియమములను,

కు సమర్థులుగ నున్నట్లు చెప్ప సాధ్యము కా

దు. ఐరోపాదేశపువారి సాహిత్యభాండారమున శకుంతలాదమయంతులకు స్వల్పన్యూనాధిక్యములలో సరిపోవు నారీచరిత్రమును కనుఁగొనవచ్చును. కాని సీత, పార్వతి, సావిత్రి వీరిని జూడనెంచుట యసాధ్యము. వాల్మీకివేదవ్యాసులు దక్క నేకాలమున నేదేశపుకవులును నీరీతివర్ణనమును జేసి కృతకృత్యులు కాఁజాలరు.

ఇంతవఱకుఁ బ్రాచీనకవులకల్పనలందుఁ జెప్పఁబడినరమణులగుణములను గనుఁగొంటిమి. వీనిని విడిచి యాధునికులచే లిఖితములై యున్నచరిత్రములను జూచిన వానియందు నసాధారణక్షమతాయుక్తలైన రమణులను విశేషముగఁ గనుఁగొనవచ్చును. ఒకరిద్దఱుస్త్రీలు పండితమండలియందు రత్నస్వరూపలై యుండిరి. ఒకరిద్దఱు యుద్ధకార్యదక్షతను జూపించి,యుండిరి. నలుగు రార్గురు రాజనీతియందు పారదర్శనలై యుండిరి. కర్ణాటకరాజమహిషి— విశ్వదేవి— లక్ష్మీదేవి—ఖన్య— లీలావతి—వీరందఱు ప్రథమతరగతియందుఁ జేరఁదగినవారు. దుర్గావతి— లక్ష్మీబాయి— యశవంతరాయనిభార్య వీరందఱు స్వయముగ యుద్ధప్రవర్తకలై యుండిరి. తారాబాయి- అహల్యాబాయి— సావిత్రీబాయి— తులసీబాయి— వీరనేకదినములు మహారాష్ట్రరాజ్యభారమును వహించి…రి. వీరియం దహల్యాబాయి సర్వగుణవిభూషిత.

య, దానశీలము—రాజనీతిచాతుర్యము—మున్నగునవి భరతఖండేతిహాసమున బహువిధములఁ గొనియాడఁబడుచున్నవి. రాణీభవాని వంగదేశవిఖ్యాతనారీమణులలో నొక్కరిత. ఇప్పటికిని సంపాదపత్రికలందు బహుగుణవిభూషిత యగు మహారాజ్ఞి స్వర్ణమయిని గొనియాడుచుండుట మనము ప్రత్యహము వినుచునేయుంటిమి.

భరతఖండమునకు మధ్యకాలమునందు సంప్రాప్తించిన రాజపీడాదురవస్థవలన స్త్రీల సాంఘికావస్థ మిగుల హేయస్థితిని బొందినది. ఆబాధానివారణార్థమై బహువిధప్రయత్నములు జరుపఁబడినవి. ఇఁక నొకశతాబ్దములోపల మనదేశమందు మిగుల నుత్కృష్టచరిత్రగల యనేకరమణుల నామకీర్తనమును మనమును వినవచ్చును. స్త్రీలు పురుషులతోఁ జేరి దేశోన్నతికిఁగావలసినకార్యములయందుఁ బ్రవర్తకురాండ్రైనచో విశేషలాభముండును.

విఖ్యాతుఁడగు మిల్ (mill) అనునాతఁడు తా నర్థశాస్త్రమును వ్రాయుకాలమునందు దనసతీమణి తనకు మిగుల సహాయకారిణిగ నుండెనని వ్రాసియున్నాఁడు. మనమును స్వల్పకాలములోపలనే యట్టిగుణవతులగు రమణులను మనదేశమునందుఁగూడ జూడఁగలమనిదృఢముగ నమ్మియున్నారము. సంఘశరీరమునకర్థైకభాగముస్త్రీ. పురుషుఁడర్థైకభాగము.

అర్ధాంగులైన స్త్రీలు కర్మరహితలైనచో, మిగిలినయర్ధాంగులగు పురుషులవలననే సంఘమునకు సకలహితములును కొనసాగుననుట విశ్వార్హమైనమాట గాదు.

సంపూర్ణము.

END OF TITLE